మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్ నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006




| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 14.08.2026 | సంపుటి : 01 | సంచిక : 223 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 14.08.2026 | Volume : 01 | Issue :223 | Pages : 12 | Cost : 2/- |



## పదేళ్ల బిఆర్ఎస్..రెండేళ్ల కాంగ్రెస్ పాలనను
# బేరీజు వేయండి

గత పథకాలకు తోడు సంక్షేమాన్ని రెట్టింపు చేసాం

రాష్ట్రం ఎండిపోవాలని కుట్రలు చేశారు

వారు చేసిన చేతబడి తిరగబడింది

నగరంలో పేదలకు లక్ష ఇళ్లు నిర్మిస్తున్నాం

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపనలో సిఎం రేవంత్






**హైదరాబాద్,ఆగస్టు 13 :** పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో ఉన్న పథకాలకు అదనంగా సంక్షేమాన్ని అందిస్తున్నా మని చెప్పారు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై సీఎం విమర్శలు చేశారు. రాష్ట్రం ఎండిపోవాలని కుట్ర చేశారని ఆరోపించారు. చేతబడుల కోసం కొందరు కర్ణాటక వెళ్లారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు కేసీఆర్ పరిస్థితి ఉంది. అందుకే అల్లుడు క్షుద్రపూజలు మిగతా2లో...



## పిల్లల ఆరోగ్యంపై
# ఆటలొద్దు

● ఆహార పదార్థాల ప్యాకెట్లపై లేబుల్ వేయాల్సిందే ● మీతో కాకపోతే మేమే ఆ పని చేస్తాం ● కేంద్రానికి సుప్రీం కోర్టు చురకలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 13 :** అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఈ÷ూంఎ) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని మిగతా2లో...

## త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు

- దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి


2లో

## ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- వందేమాతరం గీతాలాపనతో లోక్‌సభ వాయిదా


2లో

## వచ్చే ఏడాది ఇందిరమ్మ టవర్స్ నుంచే బోనాలు ఎత్తిస్తాం

● ఎటువంటి లాలూచీ లేకుండా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు. ● గత ప్రభుత్వం పేదలను దోచుకుంటే ...మేం ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 13 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడు శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం సాయంత్రం కూకట్‌పల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం కమిషన్లు రావన్న కారణంగా పేదలకు ఇళ్ళు కట్టలేదని, కమిషన్లు మిగతా2లో...


2లో

## అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఖేలో ఇండియా క్రీడల నిర్వహణ

కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో వాకిటి శ్రీహరి

## బిసి మహిళలకు స్వయం ఉపాధి

ఉచిత కుట్టుమిషన్లు ప్రారంభించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్,ఆగస్టు 13 :** బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని పొన్నం చెప్పారు. బీసీ మహిళలకు మిగతా2లో...

## మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన
# ఘనత కాంగ్రెస్‌దే

కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు

ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,ఆగస్టు 13 :** ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మిగతా2లో...

# పదేళ్ల బిఆర్ఎస్..రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. మీరు చేసిన చేతబడి మీపైనే తిరగబడి అష్టదిగ్బంధనం చేస్తుంది. ఫాంహౌస్ నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి వస్తుంది. నా సంకల్పం రాష్ట్రం బాగుకోసం.. అందుకే వర్షాలు పడుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్నవారు చేతబడులు చేయిస్తారా? అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు అండగా ఉంటానన్నారు. కూకట్‌పల్లి ప్రజలకు కావాల్సిన పనులు చేయించాలని మంత్రులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.మహిళలకు ఉచిత బస్సు పథకం కింద రూ.12వేల కోట్లు చెల్లించాం. మహిళా సంఘాలకు రూ.65వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం. మహిళలకు ఉచిత బస్సు పథకం బంద్ చేయించాలని విపక్ష నేతలు ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టారు. 55 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు అందించాం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసి ఇచ్చాం అని రేవంత్ అన్నారు. ఆనాడు నేను పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తే కూకట్ పల్లి ప్రజలు నన్ను ఆశీర్వదించి గల్లీ నుంచి ఢిల్లీకి పంపారని గుర్తు చేసుకున్నారు. ప్రతిపక్షంలో ఉండగా గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో మీరు ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానన్నారు. కానీ ఇప్పుడు కూకట్ పల్లిని అభివృద్ధి చేసుకునేందుకు అన్ని రకాల అధికారం ఉందన్నారు. మీకు ఎలాంటి అభివృద్ధి కావాలన్నా అడిగి చేయించుకోండి. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రతీక దృష్టితో అభివృద్ధి చేయాలని శ్రీధర్ బాబు గారిని ఆదేశిస్తున్నానని అన్నారు. పదేళ్ల వారి పరిపాలన రెండేళ్ల మా పాలనను బేరీజు వేసుకోండి. తెలంగాణలో 3 కోట్ల 28 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచేలా ఇందిరమ్మ చీరలను సారెగా అందించాం. పెట్రోల్ బంకులు, సోలార్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాం స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు శిల్పారామంలో స్టాళ్లను ఇచ్చాం ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లించుకుంటూనే.. మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని సిఎం వివరించారు.డబ్బా ఇండ్లు వద్దు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామన్న వాళ్లు మీలో ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. పట్టణంలో పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు శ్రీకారం చుట్టింది. మొదటి విడతలో లక్ష ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మీ సొంతింటి కలను నిజం చేసేందుకు మీ సోదరుడిగా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళుతున్నాం అని వివరించారు. 22-ఎ భూముల అంశంపై ఆయన మాట్లాడారు. మీరు కొనుగోలు చేసిన భూమి పొరపాటున 22-ఎలో పడితే ఆ భూమిని మీకే ఇప్పిస్తాను. ఈ విషయంలో నాదీ పూచీ. సమస్య ఉన్న ఒక సర్వే నంబర్‌లో 500 ఎకరాలు ఉంటే అన్నీ నిషేధిత జాబితాలో పెట్టారు. సబ్ నంబర్లు ఇచ్చి సమస్యను పరిష్కరిస్తానని సీఎం తెలిపారు.

# వచ్చే ఏడాది ఇందిరమ్మ టవర్స్ నుంచే బోనాలు ఎత్తిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే కాలేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. దీనికి భిన్నంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఎకరా 200 కోట్ల రూపాయల వరకు ఉన్నప్పటికీ హైదరాబాద్ మహానగరంలో పెద్ద పెద్ద టవర్స్ పక్కనే పేదలకు కూడా ఇళ్లు నిర్మించాలని నిర్ణయించి ఆచరణలోకి తెచ్చిందన్నారు. హస్తం పార్టీ రాష్ట్ర ప్రజలకు నేస్తమని మంత్రి గుర్తుచేస్తూ ఈ ప్రభుత్వం తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇళ్ల నిర్మాణం నిరంతర పక్రియగా చేపడుతుందన్నారు. తొలివిడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి సంకల్పించామని దీనికి సంబంధించి ఇప్పటి వరకు 51 వేల దరఖాస్తులు వచ్చాయని, మరో రెండు రోజుల్లో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందని అన్నారు. ఆ కార్యక్రమం తర్వాత అందరి సమక్షంలో ఎటువంటి లాలూచీలు లేకుండా పారదర్శకంగా మంత్రులతో సైతం ఎవరి సిఫార్సులు లేకుండా అందరి ముందు లక్కి డిప్ తీసి ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. లబ్దిదారులకు ముందే ఇళ్ల వివరాలను అందిస్తాం కాబట్టి వారు దగ్గరుండి కాంట్రాక్టర్ తో నాణ్యంగా తమ ఇళ్ళను కట్టించుకోవచ్చునని సూచించారు .ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని గత ప్రభుత్వ పాలకులు జీర్ణించుకోలేక కక్షపూరితంగా గుడ్డ కాల్చి నెత్తిన వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ గత ప్రభుత్వం పదేళ్లలో నిర్మించిన ఇళ్ల కంటే మరో రెండున్నర ఇళ్లలో మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తామని ,అది చేయకపోతే తాను శాసనసభకు పోటీ చేయనని మరోసారి మంత్రి పొంగులేటి ప్రకటించారు. గతంలోనే ఈ ఛాలెంజ్ విసిరినప్పటికీ కిందర్ కింగ్ దీన్ని స్వీకరించలేదని, ఆయన నుంచి ఎటువంటి స్పందన లేదని అన్నారు. అంతేగాక సొల్లు పురాణం సొల్లు కథలు చెబుతూ పేదలను పేదల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని అవి ప్రభుత్వ భూములు కాకపోతే రెండు రోజుల్లోనే ఆ భూములపై నిషేధం తొలగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# పంద్రాగస్టు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి**

**విద్యుత్, త్రాగునీరు, ఇతర సదుపాయాలు సమకూర్చాలి**

**అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**



**హైదరాబాద్,ఆగస్టు 13 :** రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగే ప్రాంతాన్ని గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. వర్షాకాలం నేపథ్యంలో కార్యక్రమంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు, వాటర్‌ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, బారికేడింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు, ప్రజల సీటింగ్ సామర్థ్యం, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లను ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కలగకుండా అధికారు లు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేజీ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందున ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనంలో వచ్చే పిల్లలకు ఒక లైజనింగ్ అధికారి తప్పనిసరిగా ఉండేలా చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పంద్రాగస్టు రోజున గౌరవ ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పక్కాగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రికి సమర్పించే పోలీసుల గౌరవ వందనం, పోలీస్ కవాతును ఆయన ఉన్నతాధికారులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, సమాచార శాఖ కమిషనర్ జి. ముకుంద రెడ్డి, అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, సీపీ సజ్జనార్, అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఇంటెలిజెన్స్ ఓఎస్డీ కమలాసన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డి, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, చీఫ్ ఇంజనీర్ రాధా కిషన్, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జయ రామ మూర్తి, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, డి్‌స్టిక్ట్ ఆఫీసర్ వెంకన్న, ఆర్డీవో రామకృష్ణ, డీఈఓ యాద య్య, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనార్టీ రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్షలను నిర్వహించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్-1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్-1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని ధీమా వ్యక్తం చేశారు. రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ కోసం నిబంధనలు పక్కనపెట్టి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని, అలాగే క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై ఆటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు. హార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది. అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 13:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. గురువారం ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన తర్వాత సభ్యులంతా కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌తోపాటు సభ్యులంతా హాజరయ్యారు. జాతీయ గేయంలోని ఆరు చరణాలను పూర్తిగా ఆలపించిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో వర్షాకాల సమావేశాలు ముగిసినట్లు అయింది. వందేమాతరం గేయాన్ని చట్టపరంగా రక్షణ కల్పించే శాసనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేసిన కొన్ని రోజులకే లోక్‌సభలో ఈ పరిణామం చోటు చేసుకుంది. జాతీయ గేయాన్ని ఆలపించడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా నిరోధించడం శిక్షార్హమైన నేరమని ఈ చట్టం స్పష్టం చేస్తోంది. తద్వారా దీనికి జాతీయ గీతం 'జనగణమన'తో సమానమైన చట్టపరమైన హోదా లభించినట్లైంది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాకావిష్కరణ, గవర్నర్ల ప్రసంగం వంటి సందర్భాల్లో వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలని జనవరి 28వ తేదీన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీన ప్రారంభమై.. ఆగస్టు 13వ తేదీతో ముగిశాయి. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్రం విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు విద్యావ్యవస్థలో సంస్కరణలను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళన చేపట్టింది. జులై 20వ తేదీన వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆ రోజు చలో పార్లమెంట్ యాత్రకు సీజేపీ పిలుపునిచ్చింది. ఈ ఘటనతో చోటు చేసుకున్న తీవ్ర పరిణామాలతో మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అదే విధంగా పార్లమెంట్ సమావేశాల్లో యాంటీ పేపర్ లీక్ బిల్లుతోపాటు పలు బిల్లులు ఆమోదం పొందాయి. అయితే.. ఢిల్లీలో యువతపై జరిగిన లాఠీఛార్జ్‌కు ఎవరు ఆదేశాలు ఇచ్చారో సభలో ప్రకటన చేయాలంటూ కేంద్రాన్ని ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో సభలో దాదాపుగా వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఈ రోజు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

# త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,ఆగస్టు 13 :** దేశవ్యాప్తంగా బొగ్గుకు ఒకే ధర ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. త్వరలో కోల్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి వినియోగదారులకు తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి బొగ్గు ధరలను పెంచలేదని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా సిమెంట్, స్టీల్ వంటి రంగాలకు సంబంధించిన ధరల విషయంలోనూ పెరుగుదలను నియంత్రించే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మినరల్స్ అంశంలో రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చేయబోదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పన్నులు, సెస్‌ల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకోదని తెలిపారు. రాష్ట్రాలకు ఉన్న హక్కులు, అధికారాలను గౌరవిస్తూనే ఖనిజ రంగ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. దేశంలో మినరల్స్ ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఖేలో ఇండియా క్రీడల నిర్వహణ

**న్యూఢిల్లీ,ఆగస్టు 13 :** కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి శ్రీ మన్‌సుఖ్ మాండవీయను తెలంగాణ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గురువారం న్యూఢిల్లీలో కలిశారు. ఆయనతోపాటు తెలంగాణ ప్రభుత్వ క్రీడా వ్యవహారాల సలహాదారు శ్రీ ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ కె. శివసేన రెడ్డి ఉన్నారు. తెలంగాణకు ఖేలో ఇండియా క్రీడలను కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసిన ఆహ్వాన లేఖను కేంద్ర మంత్రి మాండవీయకు అందజేశారు. డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు 12 రోజులపాటు తెలంగాణలో ఖేలో ఇండియా క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖేలో ఇండియా క్రీడలను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసిందని మంత్రి పేర్కొన్నారు. నిర్వహణలో ఎలాంటి లోపాలు, విమర్శలకు తావులేకుండా అత్యున్నత ప్రమాణాలతో పోటీలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమయం తీసుకుని, ఖేలో ఇండియా క్రీడల ప్రారంభోత్సవానికి హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన క్రీడా విధానాన్ని తీసుకొచ్చి, విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో క్రీడారంగాన్ని ముందుకు తీసుకెళ్తోందని మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని తెలిపారు. అందరి సహకారంతో ఖేలో ఇండియా క్రీడలను విజయవంతంగా నిర్వహించి తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచుతామని పేర్కొన్నారు.ం

# బిసి మహిళలకు స్వయం ఉపాధి

(మొదటి పేజీ తరువాయి)

100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టుమిషన్లు అందిస్తామని.. వారిని కేవలం లబ్దిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో దాని విలువ రూ.12,000 కాగా, లబ్దిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బీసీ మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# మాజీ మంత్రి రెడ్యా నాయక్‌కు తృటిలో తప్పిన పెనుప్రమాదం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 13(ప్రజా వాణి )**మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం శివారులో రైస్‌మిల్లుకు వెళ్లే రహదారిపై గురువారం మాజీమంత్రి రెడ్యానాయక్ ప్రయాణిస్తున్న కారుకు తృటిలో ప్రమాదం తప్పింది .ముందుగా వెళ్తున్న ద్విచక్రవాహనం అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడంతో, ఎదురుగా వస్తున్న కూలీలను తప్పించేందుకు కారు డ్రైవర్ వాహనాన్ని నెమ్మదించారు,అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో కారు ఢీకొనడంతో రెడ్యా నాయక్ కారు వెనుక భాగం దెబ్బతింది.ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.సమాచారం తెలుసుకున్న అబ్బాయిపాలెం,ధారావత్ తండా గ్రామస్థులు, అభిమానులు సంఘటనా స్థలానికి చేరుకుని రెడ్యా నాయక్‌ను పరామర్శించారు.

# గాగిల్లాపూర్ పాఠశాలలో ఉచిత స్కూల్ యూనిఫాంల పంపిణీ చేసిన

- సర్పంచ్ ఎర్రల జానకి-రాజు



**బెజ్జంకి, ఆగస్టు 13 (ప్రజావాణి):**పేద విద్యార్థుల చదువులకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత స్కూల్ యూనిఫాం పథకంలో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఎర్రల జానకి రాజు హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ఇంటి బిడ్డలు సైతం గౌరవంగా, సమానంగా పాఠశాలకు వెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత యూనిఫాంలను అందిస్తోందన్నారు. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువే భవిష్యత్తుకు బలమైన పునాది అని, విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ, గ్రామ వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వివో అధ్యక్షురాలు ముత్యం శోభ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ డిమాండ్
- గార్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట హమాలీల ఆధ్వర్యంలో ఆందోళన



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 13(ప్రజా వాణి )** ఆల్ హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి,పాలక ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆల్ హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం గార్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని,సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాడ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శారదకు అందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి వీరస్వామి,హమాలి సంఘం నాయకులు యు. మల్లయ్య,డి.ప్రవీణ్,సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగాతో కదిలిన పరిగి...

- దేశభక్తి నినాదాలతో మార్మోగిన పట్టణం.





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఆగస్టు13:**బీజేపీ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి,పరిగి మండల అధ్యక్షురాలు అనసూయ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో పరిగి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించిన “హర్ ఘర్ తిరంగా యాత్రలో ” బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి,బీజేపీ నాయకులు వెన్న ఈశ్వరప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతూ.“తిరంగా మన దేశ గౌరవానికి ప్రతీక. ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి నిండాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ,దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి. ‘హర్ ఘర్ తిరంగా’స్ఫూర్తితో ప్రతి ఇంటా తిరంగా... ప్రతి గుండెలో దేశభక్తి ఉండాలి”అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య,రాము యాదవ్,కేశవులు,డి. ఆంజనేయులు,పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ,పరిగి మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,రంగంపల్లి గ్రామ సర్పంచ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముని అశోక్,రంగంపల్లి గ్రామ ఉపసర్పంచ్,మండల ప్రధాన కార్యదర్శి రమేష్,మహిళా మోర్చా పరిగి పట్టణ అధ్యక్షురాలు అనూష, జిల్లా మహిళా మార్చనాయకురాలు వాణిశ్రీ గుప్తా,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్పీ శీను,బీజేపీ నాయకులు కంకల్ రవీందర్,కన్నయ్యల రాజు,పోల్కంపల్లి భీమయ్య,జిల్లా కార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ జోక సురేష్ బాబు, ప్రభాకర్, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ మనోహర్ గౌడ్, మరియు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువలకు నీటి విడుదల...

- నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**ఆగస్టు 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
భువనగిరి నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ బునాదిగాని కాలువ పై చేపట్టిన కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తికావడంతో , బీబీనగర్ మండలం మక్త అనంతారం వద్ద బునాది గాని కాలువ నీటిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గురువారం రోజున నీటిని విడుదల చేశారు.బునాదిగాని కాలువాల పై బాక్స్ కల్వర్టుల నిర్మాణం పూర్తికావడంతో కాలువ లో నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులు తొలగి , నీటిని సాఫీగా తరలించేందుకు మార్గం సుగమమైంది. దీంతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి విషయంలో మరింత ప్రయోజనం చేకూరనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు సాగు నీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువల అభి వృద్ధి , ఆధునీకరణ , అవసరమైన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. బునాది గాని కాలువ పరిధిలో నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలిగించే ప్రాంతాలను గుర్తించి , వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసు కుంటున్నామని ఎమ్మెల్యే కుంభం తెలిపారు. ఇందులో భాగంగానే కొత్త బాక్స్ కల్వర్టుల నిర్మాణ పనులను పూర్తి చేసి , కాలువ నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. కాలువ ద్వారా విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. నీటి ప్రవాహంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెర వేర్చుతూ నియోజకవర్గ అభివృద్ధికి ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ , కాలువల ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసు కుంటున్నామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల శ్యామ్ గౌడ్ , సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు , గోలి పింగల్ రెడ్డి , గోలి నరేందర్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ , డైరెక్టర్లు , మండల నాయకులు , సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , రైతులు , ఈఈ శైలేందర్ , డీఈ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్యటనలు ఎక్కడ...?

- బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్లుగా ఉన్న ఊర్లకు రారా...?
- మా గ్రామాలకు నిధులు కేటాయించరా...?
- మా గ్రామాలపై మీకెందుకు ఇంత వివక్షత...?





**ఆగస్టు 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలలో రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించలేదని బిఆర్ఏస్ గ్రామ సర్పంచ్లు ఆరోపిస్తున్నారు. మా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించరా..? మా గ్రామం మీ నియోజక వర్గంలో లేదా..? అని ప్రశ్నిస్తున్నారు. మా గ్రామానికి నిధులు లేక రాక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మా గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇంతవరకు బిల్లులు రావడం లేదంటూ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి.. కానీ ఎందుకు చేయడం లేదు.. అంటే మేము ప్రతిపక్షంలో ఉన్న సర్పంచ్ల కాబట్టి మా గ్రామాలకు నిధులు కేటాయించడం లేదంటూ బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్లు స్థానిక శాసన సభ్యులపై మండి పడుతున్నారు. ఇటీవల కాలంలో భువనగిరి పట్టణంలో మహిళా సంఘాల పేరుతో అక్రమ రుణాలు ఆరు నుంచి ఏడు కోట్లు మింగిన వారిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. అయినా అలాంటి వారికే మీరు మద్దతు ఇస్తున్నట్లు మాపై వివక్షత చూపుతున్నట్లు అనిపిస్తుంది..?కనిపిస్తుంది. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మా గ్రామాలలో పర్యటించాలని మా గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరు తున్నారు. జాబ్ మేళా పేరుతో నిరుద్యోగులను చెప్పులు అరిగాయిలా తిప్పుతున్నారని వారికి తగిన విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్లు ఆరోపిస్తున్నారు. మా గ్రామ సమస్యలు మీకు కనబడవా..? మా గ్రామ ప్రజలు మీకు ఓటు వేయలేదా..? అని ప్రశ్నిస్తున్నారు. అసలే వర్షాకాలం నిధులు రాక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోవడంతో మురికి నీటి కాలువలు తీయక పోవడంతో దోమల బెడద మరీ ఎక్కువ అయ్యే పరిస్థితిలో నెలకొన్నాయి. దానితో గ్రామ ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అలాగే కొన్ని గ్రామాలలో కరెంటు సరిగా లేకపోవడంతో చీకట్లో ప్రజలు గడుపుతున్నారు. కరెంటు లేకపోవడంతో ఇంట్లోకి పురుగులు పాములు తేళ్లు వస్తున్నాయి. ఎలాగైనా కరెంటు సమస్యను తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస గ్రామ సర్పంచులు కోరుతున్నారు. ప్రజా పాలన పేరుతో అమలు కాని గ్యారెంటీ లతో నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారు. సర్ పేరుతో గ్రామాలలో ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారు.

# నంగునూరులో ఘనంగా భారీ తిరంగా ర్యాలీ

- జాతీయ జెండాలతో కదం తొక్కిన విద్యార్థులు, యువత, రైతులు



**ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు13 :** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నంగునూరు మండల అధ్యక్షుడు చౌడుచర్ల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నంగునూరు మండల కేంద్రంలో భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ నంగునూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమై పుర వీధుల గుండా బస్టాండు వరకు సాగింది. అక్కడి నుంచి తిరిగి ఉన్నత పాఠశాలకు చేరుకుంది. ర్యాలీలో విద్యార్థులు, బీజేపీ కార్యకర్తలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి “భారత్ మాతాకీ జై”, “వందేమాతరం” వంటి నినాదాలతో నంగునూరు పుర వీధులను మార్మోగించారు. జాతీయ జెండాలతో అలంకరించిన ట్రాక్టర్లతో రైతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో రైతులు తమ ట్రాక్టర్లను తీసుకొచ్చి వాటికి జాతీయ జెండాలను కట్టి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల ప్రతి ఒక్కరిలో బాధ్యతా భావం పెంపొందాలని చెప్పారు. యువత దేశ అభివృద్ధిలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. వందేమాతరం గీతానికి ప్రాధాన్యత కల్పిస్తూ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం గొప్ప విషయమని రజనీకర్ రెడ్డి పేర్కొన్నారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, జాతీయ భావాలను మరింత పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక పండుగగా కాకుండా, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకునే సందర్భంగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆయన సూచించారు. జాతీయ సమైక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తిరంగా ర్యాలీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, జీడిపల్లి రజనీకర్ రెడ్డి, తుపాకుల నరేశ్, సింహ కిశోర్, నారాయణ, రత్నాకర్ రెడ్డి, కత్తుల పరమేశ్వర్ రెడ్డి, పంగ నరసింహారెడ్డి, చిలకల తిరుపతిరెడ్డి, వస్తాదుల యాదగిరి, కట్కూరు భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరి వారితో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కిసాన్ మోర్చా ప్రతినిధులు, యువత, విద్యార్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. జాతీయ జెండాలతో నంగునూరు ప్రధాన వీధుల్లో సాగిన ఈ తిరంగా ర్యాలీ దేశభక్తి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.

# జై హింద్ నినాదాలతో దద్దరిల్లిన పట్టణం... బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ...!

- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బిజెపి నేతల పిలుపు.





**/వేములవాడ// ఆగస్టు - 13 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బిజెపి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీని తిప్పాపురం హనుమాన్ ఆలయం నుండి ప్రారంభించి, బస్ స్టేషన్ మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రతి భారతీయుని నరనరాన దేశభక్తిని నింపాలన్న గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరం ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా రాపల్లి శ్రీధర్, ప్రతాప్ రామకృష్ణ తో కలిసి పలు పాఠశాలల విద్యార్థులకు జాతీయ జెండాలను అందజేశారు. ప్రతాప్ రామకృష్ణ మాట్లాడుతూ, ఎందరో త్యాగధనుల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యానికి 80వ వసంతం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి జాతీయ భావాన్ని చాటాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లింగంపల్లి శంకర్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్, కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్, ముత్యం వంగల శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్, మామిండ్ల లక్ష్మీరాజ్యం, పిన్నింటి హనుమాన్లు, గుడిసె మనోజ్, వాసం మల్లేశం, బిల్లా కృష్ణ, హరి, వివేక్ రెడ్డి, కటకం శ్రీనివాస్, జవ్వాజి శేఖర్, నేరెళ్ళ సాయి, కిరణ్, జగన్నాథం శ్రీనివాస్, పొలస రాజేందర్, హరీష్, సాయి కిరణ్, లాలా శేఖర్, పల్లెప లక్ష్మణ్, న్యాత మహేష్, శివ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రాజ్యాంగ హక్కులను రక్షించుకుందాం

● సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**చిలుకూరు ఆగస్టు13 (ప్రజావాణి):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి 14 వరకు జరుగు పాదయాత్రలు,ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా చిలుకూరు మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎస్ కె సాహెబ్ అలీ నాయకత్వాన పాత చిలుకూరు సిపిఐ పార్టీ కార్యాలయం నుండి మోటార్ సైకిళ్ళతో ప్రజా చైతన్య యాత్రను పార్టీజెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతు దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేస్తూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వ్యవసాయ రంగాన్ని రైతులను హరించి వేసే విదేశీ విధాన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం తక్షణం రద్దు చేయాలని కార్మిక హక్కులను హరించి వేసే నాలుగు లేబర్ కోడులు రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో కొనసాగించి 200 రోజులకు పని





దినాలు పొడిగించి 700 రూపాయల కూలి పెంచాలని, ఈ పథకానికి బడ్జెట్లో కావాల్సిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.విద్య, వైద్యం ఉచితంగా అందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని ప్రజలు ఎంతో నమ్మకంతో సంక్షేమ పథకాలు తమకు వస్తాయని ఎదురుచూస్తున్నారని ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయవద్దని లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ ప్రజా చైతన్య యాత్ర చిలుకూరు దూదియా తండా శీతల తండా, నారాయణపురం, సీతారామపురం,సుబ్బారి గూడెం,బేతవోలు గ్రామాలు తిరిగి జెర్రిపోతుల గూడెం గ్రామంలో ముగించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నంద్యాల రామిరెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండలు, వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజు ,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య,పార్టీ శాఖ కార్యదర్శులు చిలువేరు ఆంజనేయులు,తాళ్లూరు వెంకటయ్య,బెజవాడ వినోద్, కందుకూరి శ్రీను,మండల నాయకులు దొడ్డ నాగేశ్వరరావు, కస్తూరి సైదులు,తాళ్లూరి రామారావు,నేలపట్ల జనార్ధన్, కీసర కొండలు,కొడారు శీను, బాలే బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట ఎచ్ బి కాలనీ అనారోగ్య బాధితుడికి 4 లక్షల ఎల్ ఓ సి లెటర్

● ఇప్పించిన ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీకి చెందిన పి.నాగరాజు అనే నిరుపేద అనారోగ్య బాధితునికి 4లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అందించారు.గురువారం నాడు మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ కృష్ణానగర్ కాలనీకి చెందిన పి.నాగరాజు అనే నిరుపేద అనారోగ్య బాధితునికి 4లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్థానిక నాయకులు ఉమా వెంకటేశ్వర రావు, చారి, శ్రీపతి, వీరభద్ర రావు, శేఖర్ గౌడ్, నరేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లోని 22 A సమస్యల పై పరిష్కారం

● మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కోరిన ఎమ్ ఎల్ ఏ

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని 22-A సమస్యలపై కలెక్టర్ మనూ చౌదరితో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భేటీ ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన 22-A భూముల సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ మనూ చౌదరి ని కలిసి చర్చించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో 22-A కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను పరిశీలించి తగిన పరిష్కారం చూపించాలని కోరారు.ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.



# గుడి,పార్కు స్థలానికే శఠగోపం....

■ మైసమ్మ గుడి...పార్కు స్థలానికే ఎసరు పెట్టిన ఇంటి దొంగలు !

■ తిరుమల మేడోస్,సాయికృష్ణ లేఅవుట్ స్థలంపై పక్కా పథకం?

■ బయటకు తెలిసింది 300 గజాలు...ఎసరు పెట్టింది1000 గజాలు.....

■ పూజలు అందుకుంటున్న గుడి స్థలానికీ విక్రయ యత్నాలు...

■ కాలనీవాసుల ఫిర్యాదుతో బట్టబయలైన వ్యవహారం..

■ అమ్మిన వారిపై కేసు.. కొనుగోలుదారులపై చర్యలెక్కడని నిలదీత..

■ పత్రాల్లో కొనుగోలుదారులు కాలనీవాసులే.. రాజకీయ ఒత్తిళ్లతో తప్పించారంటూ ఆరోపణలు..

■ గుడి,పార్కు స్థలాన్ని కాపాడుకునే వరకు వెనక్కి తగ్గం : కాలనీవాసులు

**మేడిపల్లి ఆగస్ట్ 13(మన ప్రజావాణి)**బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని తిరుమల మేడోస్ కాలనీ లేఅవుట్లో గుడి,పార్కు కోసం కేటాయించిన స్థలానికే కొందరి కన్ను పడిందన్న ఆరోపణలు కాలనీలో తీవ్ర కలకలం రేపుతున్నాయి.ఏళ్లుగా స్థానికులు పూజలు నిర్వహిస్తున్న మైసమ్మ గుడి ఉన్న స్థలంతో పాటు పార్కు కోసం కేటాయించిన భూమిపై విక్రయ లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థలం విక్రయ వ్యవహారంపై కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి విక్రయించిన వారిపై కేసు నమోదు చేసినట్లు వారు చెబుతు న్నారు.అయితే అదే సమయంలో కొనుగోలు చేసిన వ్యక్తులు కూడా తిరుమల మేడోస్ కాలనీకి చెందినవారే కావడం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.లేఅవుట్ స్వరూపం,గుడి ఉనికి, పార్కు స్థలం వంటి విషయాలు తెలిసినప్పటికీ కొనుగోలు చేశారా?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఏళ్లుగా పూజలు.. మైసమ్మ గుడిగా గుర్తింపు

తిరుమల మేడోస్ పరిధిలోని ఈ గుడిలో కొన్ని సంవత్సరాలుగా గ్రామస్థులు,స్థానికులు పూజలు నిర్వహిస్తు న్నారని కాలనీవాసులు చెబుతున్నారు.స్థానికుల ఆచారాలు,పూజా కార్యక్రమాలతో కొనసాగుతున్న ఈ స్థలాన్ని మైసమ్మ గుడిగా గుర్తించి పూజలు నిర్వహి స్తున్నామని వారు పేర్కొంటున్నారు.అలాంటి స్థలాన్ని వ్యక్తిగత క్రయవి క్రయాలకు గురిచేయడం ఎలా సాధ్యమైందని వారు ప్రశ్నిస్తున్నారు.గుడి ఉన్న విషయం తెలిసినప్పటికీ స్థలాన్ని కొనుగోలు చేయడానికి ఎవరైనా ముందుకు వచ్చారా?వారి వెనుక ఎవరున్నారు?అనే అంశాలపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

లేఅవుట్లో గుడి.. పార్కు అని స్పష్టంగా ఉన్నా!

కాలనీ లేఅవుట్ పత్రాల్లో గుడి,పార్కు కోసం స్థల కేటాయింపులు ఉన్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు. దీనికి సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని,అవసరమైన సమయంలో అధికారులకు సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని








పేర్కొంటున్నారు.ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని వ్యక్తిగత వ్యక్తుల క్రయవిక్రయాలకు ఎలా అనుమతించారు? రిజిస్ట్రేషన్ జరిగితే ఏ పత్రాల ఆధారంగా జరిగింది?అనే ప్రశ్నలు ఇప్పుడు అధికారుల ముందున్నాయి.

పక్కా పథకమా.......?

గుడి,పార్కు స్థలం కావడంతో భవిష్యత్లో విలువ పెరుగుతుందని భావించి ముందస్తు ప్రణాళికతోనే స్థలాన్ని దక్కించుకునే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలు కాలనీలో వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించిన పూర్తి వాస్తవాలు అధికారిక దర్యాప్తులోనే తేలాల్సి ఉంది.కాలనీవాసులు మాత్రం ఇది సాధారణ స్థల లావాదేవీ కాదని,ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు మార్చే ప్రయత్నంగా భావిస్తున్నారు.కొనుగోలుదారులు కూడా కాలనీ వాసులే!ఈ వ్యవహారంలో మరో కీలక అంశం కొనుగో లుదారులుగా ఉన్న వ్యక్తులు అదే కాలనీకి చెందినవారేనని స్థానికులు చెబుతుండటం.కాలనీలో ఏళ్లుగా ఉన్న గుడి,దాని వద్ద జరిగే పూజలు, లేఅవుట్లోని పార్కు స్థలం గురించి వారికి తెలియకుండా ఉండే అవకాశమేంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.తెలిసి కొనుగోలు చేశారా? తెలియక కొనుగోలు చేశారా?అనే విషయాన్ని అధికారులు పత్రాలు, సాక్ష్యాలు,లావాదేవీల ఆధారంగా నిర్ధారించాలని కోరుతున్నారు.

బయటపడింది 300 గజాలు.. అసలు 1,000 గజాలా?300 గజాల వ్యవహారం బయటప డడంతో పెద్దల సమక్షంలో వాటిని రద్దు చేసుకుం టామని చెప్పినట్లు సమాచారం.అయితే మిగిలిన సుమారు 700 గజాలను బంధువుల పేర్లపైకి మార్చుకుని, తాము లక్షల్లో నష్టపోయా మని చెబుతూ వ్యవహా రాన్ని వదిలే యాలని పెద్దలను ఆశ్రయి స్తున్నట్లు విశ్వస నీయ సమాచారం.

అమ్మిన వారిపై కేసు.. కొనుగోలుదారుల సంగతేంటి?

కాలనీవాసుల ఫిర్యాదుతో విక్రయించిన వారిపై కేసు నమోదు చేసినప్పటికీ, కొనుగోలుదారులపై సమాన స్థాయిలో విచారణ జరగకపోవడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ఒక లావాదేవీలో విక్రేత, కొనుగోలుదారు ఇద్దరి పాత్రను పరిశీలించాల్సి ఉంటుందని,కేవలం ఒక వర్గంపై చర్యలు తీసుకుని మరొక వర్గాన్ని వదిలే యడం వల్ల అనుమానాలు మరింత పెరుగుతు న్నాయని అంటున్నారు.

రాజకీయ ఒత్తిళ్ల ఆరోపణలు....!!

కొనుగోలుదారులపై చర్యలు తీసుకోకుండా వదిలేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వ్యవహారం బయటపడిన తర్వాత కొందరు రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి తమకు అనుకూలంగా చర్యలు తీసుకునేలా ప్రయత్నించారన్న విమర్శలు ఉన్నాయి.

అయితే రాజకీయ నాయకుల ప్రమేయంపై వస్తున్న ఆరోపణలు నిజమా కాదా అన్నది కూడా దర్యాప్తులో తేలాల్సి ఉంది. అధికారులపై ఎవరైనా ఒత్తిడి తెచ్చారా? చర్యలు ఎందుకు ఒక దశలో ఆగిపోయాయి?అనే అంశాలపై ఉన్నతా ధికారులు విచారణ చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

గుడి,పార్కు స్థలం కాపాడేదెవరు?

లేఅవుట్లో గుడి,పార్కు కోసం కేటాయించిన స్థలం వ్యక్తిగత వ్యక్తుల చేతుల్లోకి వెళ్లితే కాలనీ ప్రజల సామూహిక ప్రయోజనం దెబ్బతిం టుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా ఏళ్లుగా స్థానికులు పూజలు నిర్వహిస్తున్న మైసమ్మ గుడి స్థలానికి సంబంధించి ఎలాంటి వివాదాస్పద లావాదేవీలు జరగకుండా అధికారులు తక్షణమే రికార్డులను పరిశీలించి స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

పత్రాలన్నీ బయటపెట్టాలి

ఈ వ్యవహారానికి సంబంధించి తమ వద్ద ఉన్న లేఅవుట్ పత్రాలు, స్థల కేటాయింపు వివరాలు,విక్రయ--కొనుగోలు పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు తదితర ఆధారాలను అధికారుల ముందు ఉంచేందుకు సిద్ధంగా ఉన్నామని కాలనీవాసులు చెబుతున్నారు.స్థలం ఎవరి పేరుపై ఉంది? లేఅవుట్లో దాని కేటాయింపు ఏమిటి? విక్రయానికి ఎవరు ప్రయత్నించారు? కొనుగోలుదారులు ఎవరు? మధ్యవర్తులెవరు?డబ్బు లావాదేవీలు ఎలా జరిగాయి?రిజిస్ట్రేషన్ జరిగిందా?వంటి ప్రతి అంశాన్ని దర్యాప్తులో పరిశీలించాలని కోరుతున్నారు.

"ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు"

మైసమ్మ గుడి,పార్కు స్థలాన్ని కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గేది లేదని కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు.ఏళ్లుగా పూజలు జరుగుతున్న గుడి స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయో గించుకునే ప్రయత్నాలను సహించబోమని అంటున్నారు.

"ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు,కాలనీ సామూహిక అవసరాలకు సంబంధించిన స్థలాన్ని కాపాడుకోవడం మా బాధ్యత.ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఉన్నా.. ఆధారాలతో బయట పెడతాం.తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు"అని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

ఉన్నతస్థాయి దర్యాప్తే పరిష్కారం

ఈ వివాదాన్ని స్థానిక స్థాయిలోనే ముగించ కుండా ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.లేఅవుట్ రికార్డుల నుంచి మొదలుకొని రిజిస్ట్రేషన్ పత్రాలు,కొనుగోలు--విక్రయ లావాదేవీలు,కొనుగోలుదారుల పాత్ర,మధ్యవర్తుల వ్యవహారం,రాజకీయ జోక్యం,అధికారుల చర్యలు..ఇలా ప్రతి కోణాన్ని పరిశీలించాలని కోరుతున్నారు.మైసమ్మ గుడి,పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని పరిరక్షించడంతో పాటు..ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు వ్యక్తులు,లావాదేవీల పూర్తి వివరాలు వెలుగులోకి రావాలంటే సమగ్ర దర్యాప్తు తప్పనిసరి అని కాలనీవాసులు స్పష్టం చేస్తున్నారు ఎంతటి వారినైన వదిలిపెట్టొద్దు మీసాల క్రిష్ణ బీఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి : గుడి స్థలాన్ని కబ్జాచేయడం సిగ్గుచేటు,దేవుడి భూమినే కబ్జా చేస్తున్నారంటె ప్రజల స్థలాలకు రక్షణ లేకుండా పోతుంది.గుడి,పార్కు స్థలాన్ని అమ్మిన వారిపై కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

# శ్రావణ మాస బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి-BLR





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 13:**మిర్యాలగూడ మండలం తకెళ్లపాడు గ్రామంలో నిర్వహించిన శ్రావణ మాస బోనాల మహోత్సవంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి BLR పాల్గొన్నారు...ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.శ్రావణ మాస బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, నిర్వాహకులకు ఎమ్మెల్యే BLR శుభాకాంక్షలు తెలిపారు... గ్రామంలో ఆధ్యాత్మికత, ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తూ ఇలాంటి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు...ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు,కాంగ్రెస్పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు..

# కోదాడ నియోజకవర్గ వార్డు సభ్యులు ఫోరం ఇంచార్జీగా బట్టు చంద్రకళ ఠాకూర్ నాయక్ నియామకం.



**చిలుకూరు ఆగస్టు13(ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా వార్డు మెంబర్ల ఫోరం ఇన్చార్జి షేక్ నజీర్ పాషా ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ వార్డు మెంబర్ల ఫోరం ఇన్చార్జిగా చిలుకూరు మండలం జానకి నగర్ గ్రామ 5వ వార్డు మెంబర్ గా ఎన్నికైన చిలుకూరు మండలానికి చెందిన బట్టు చంద్రకళ ఠాగూర్ ని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా బట్టు చంద్రకళ ఠాగూర్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం వార్డు మెంబర్ల ఫోరం ఇన్చార్జిగా నా శ్రమను గుర్తించి నన్ను నియమించినందుకు, ధన్యవాదాలు తెలిపారు, తనపై ఉంచిన ఈ బాధ్యతతో వార్డు మెంబర్ల హక్కుల సాధనకై నిరంతరం శ్రమిస్తానని, పోరాడతానని, తెలుపడం జరిగింది.

# 16,చిన్ననాగారంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**ప్రజావాణి,ఇనుగుర్తి** శ్రావణమాసంలో ఏటా నిర్వహించే బోనాల జాతరను మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లికి ఈనెల 16న (ఆదివారం) నిర్వహించనున్నారు. ఈ మేరకు వేద బ్రాహ్మణుల చే ముహూర్తం ఫిక్స్ చేశారు. బోనాల పండుగ కోసం జగజ్జనని ఊర ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని సంబంధిత జిపి పాలకమండలి ముస్తాబు చేస్తున్నారు. వర్షాకాలం శ్రావణమాసంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు అనాదిగా లోకపావనికి బోనాల పండుగ నిర్వహిస్తున్నారు. సీజనల్ వ్యాధులతో అమ్మవారు కాపాడుతుందనే బలమైన విశ్వాసంతో గ్రామస్తులంతా ఆడబిడ్డలను బంధుమిత్రులను శ్రేయోభిలాషులను ఆహ్వానించి బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తారు. బోనాల జాతర వైభవోపేతంగా నిర్వహించడానికి గ్రామపంచాయతీ పాలకమండలి సన్నాహాలు చేస్తోంది. గ్రామస్తులు సైతం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, ఆగష్టు 13:**అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా విద్యా యాత్ర మన ఎమ్మెల్యే -మన బడి అనే నూతన కార్యక్రమాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా యంపిపియస్ కొమ్ముగూడెం పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు,తరగతి గదుల నిర్వహణను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీటి సదుపాయం, వంటశాల నిర్వహణ మరియు పరిసరాల పరిశుభ్రతను నిశితంగా తనిఖీ చేశారు.అనంతరం కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి స్థానిక పాలన మరియు గ్రామాభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు.దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్-పేషెంట్లతో మాట్లాడి వైద్య సేవల అందుబాటుపై ఆరా తీశారు.ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వానికి ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులలో నాణ్యమైన సేవలు అందించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# యజమాని జాడ లేక.. కోడెకు వేలం





సిర్పూర్ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 13సిర్పూర్(టి): మండలంలోని పారిగాం గ్రామపంచాయతీ పరిధిలోని బంజరు దొడ్డిలో జూలై 28న ఓ కోడె లభించింది. అయితే కోడెను గుర్తించేందుకు యజమాని వివరాలు తెలియరావడంతో గ్రామపంచాయతీ అధికారులు ఈ విషయాన్ని పరిసర గ్రామపంచాయతీలకు, వాట్సాప్ గ్రూపులు, ఇతర సమాచార మాధ్యమాల ద్వారా తెలియజేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు కోడెకు సంబంధించిన యజమాని ఎవరూ పంచాయతీని సంప్రదించలేదు. దీంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కోడెను బహిరంగ వేలం వేయాలని నిర్ణయించారు. ఈ నెల 17న ఉదయం 10:30 గంటలకు పారిగాం గ్రామపంచాయతీ పరిధిలోని బంజరు దొడ్డిలో వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత సమయానికి హాజరై వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. వేలం ప్రక్రియను గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విశ్వబ్రాహ్మణులను ఆసరా పింఛన్లలో చేర్చాలని ఎమ్మెల్యేకు వినతి



రాయికల్, ఆగస్టు 13 (ప్రజావాణి): తెలంగాణ ప్రభుత్వం గీత, చేనేత కార్మిక వర్గాలకు ఆసరా పింఛన్లు మంజూరు చేసిన విధంగానే విశ్వబ్రాహ్మణ కులాలను కూడా ఆసరా పింఛన్ల జాబితాలో చేర్చాలని విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పిప్పోజి మహేందర్ బాబు కోరారు. గురువారం రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి కాపు సంఘంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు.కమ్మరి, వడ్రంగి, అవుసుల, కంసాలి, శిల్పి వంటి విశ్వబ్రాహ్మణ ఉపకులాల వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారికి కూడా ఆసరా పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రితో చర్చించి, విశ్వబ్రాహ్మణులను ఆసరా పింఛన్ పథకంలో చేర్చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన



రాయికల్, ఆగస్టు 13 (ప్రజావాణి): రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలోని 3వ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ చేతుల మీదుగా 7 నెలల చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడు తూ, అంగన్వాడీ సేవలు అమోఘమని, అంగన్వాడీ టీచర్లు తల్లి తర్వాత తల్లి వంటివారని కొనియాడారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను 2.5 సంవత్సరాలు నిండిన వెంటనే అంగన్వాడీ కేంద్రానికి పంపాలని సూచించారు. అంగన్వాడీలో అందించే ప్రీ-స్కూల్ విద్య ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ఉంటుందని తెలిపారు.గర్భిణీ అని తెలిసిన వెంటనే అంగన్వాడీలో నమోదు చేసుకోవాలని,ప్రభుత్వం అందించే అన్ని సేవలను ప్రతి కుటుంబం అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొంగ ప్రవీణ్, కార్యదర్శి మహేష్,కారోబార్ బొమ్మెన నరేష్, అంగన్వాడీ టీచర్ పద్మలత, గర్భిణులు, బాలింతలు, 7 నెలల నుండి 3 సంవత్సరాల వయసు గల పిల్లల తల్లులు, ఆయా మోతె వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలి

- ఉద్యమ నిరుద్యోగ కళాకారుల డిమాండ్



ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 13: తెలంగాణ ఉద్యమంలో గోసి, గొంగడి ధరించి పాటలు, ఆటలతో ఉద్యమానికి ఊపిరిపోసిన కళాకారుల జీవితాలు నేడు దయనీయం గా మారాయని ఉద్యమ నిరుద్యోగ కళాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కమిటీ పిలుపు మేరకు గురువారం నంగునూరు మండల కేంద్రంలో కళాకారులు ప్రెస్‌మీట్ నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ కళాకారులకు నెలనెలా కార్యక్రమాలు కల్పించి వారి జీవనోపాధికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో మండల గౌరవ సలహాదారు ఉగ్గి సంపత్ ఖాతా, జిల్లా ఉపాధ్యక్షుడు పాకాల భూపతి (మగ్దంపూర్), కోశాధికారి కందకట్ల రాజు (సిద్దన్నపేట), కమిటీ సభ్యులు బీనబోయిన రమేష్ (నంగునూరు), చిట్యాల రమేష్ (ఆరెపల్లి), దేవులపల్లి రంజిత్ (అంక్షాపూర్), ప్రశాంత్ (బద్దిపడగ)తో పాటు పలువురు ఉద్యమ నిరుద్యోగ కళాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్, ఆగస్టు 13 (ప్రజావాణి):రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమానికి వచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఇంట్లో తల్లిదండ్రుల తర్వాత పిల్లల గురించి ఆలోచించేది ఉపాధ్యాయులేనని తెలిపారు.వివిధ క్రీడల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా ఎదిగానని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు.పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల భద్రతకు సర్పంచ్ భరోసా

- నలుగురు పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా
- సొంత ఖర్చులతో కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించిన హరిపూర్ గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్
- సొంత నిధులతో ప్రమాద బీమా చేయించిన సర్పంచ్‌కు అభినందనలు



ఆర్మూర్ టౌన్, ఆగస్టు 13 (మన సమగ్ర ప్రజావాణి):ఆర్మూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి సలహా మేరకు ఆర్మూర్ మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న నలుగురు పంచాయతీ కార్మికులకు గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ తన స్వంత ఖర్చులతో రూ.10 లక్షల ప్రమాద బీమా చేయించారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ) ద్వారా ఈ బీమా పాలసీలను తీసుకున్నారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సూరకంటి చిన్నారెడ్డి, పల్లె కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్క రంజిత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ చేతుల మీదుగా బీమా బాండ్లను పంచాయతీ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా సూరకంటి చిన్నారెడ్డి మాట్లాడుతూ.సర్పంచ్ తన స్వంత నిధులతో పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా చేయించడం అభినందనీయమన్నారు. అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు బీమా కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు ధైర్యాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజల్లో ఉంటూ వారి అవసరాలను తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తూ మరింత సేవ చేయాలని సర్పంచ్‌ను ఆకాంక్షించారు. మాజీ ఎంపీటీసీ జన్నేపల్లి గంగాధర్ మాట్లాడుతూ.. ప్రస్తుత బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా పాలసీని కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. అనుకోని ప్రమాదం జరిగినప్పుడు బీమా ఆర్థిక భద్రతను కల్పించి, బాధితులతో పాటు వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలుస్తుందని తెలిపారు. "ప్రీమియం చిన్నదైనా.. ఆలోచన పెద్దది" అంటూ సర్పంచ్ మనీషా సంజీవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సరదా గంగాధర్, కార్యదర్శి ఆది శ్రీను, మాజీ అధ్యక్షుడు రాంసన్, సీనియర్ నాయకులు భైరగోని సాయగౌడ్, కొంపెల్లి సుధాకర్,బోజేందర్, సాయిలు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మంత్రి



రాయికల్, ఆగస్టు 13 (ప్రజావాణి):రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు దుమాల రవి (35) అనారోగ్యంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం మండల, గ్రామ నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి నివాస గృహం లేకపోవడంతో గ్రామ శ్మశాన వాటికలోనే కర్మకాండలు నిర్వహిస్తున్న దృశ్యాన్ని చూసి జీవన్ రెడ్డి చలించిపోయారు. వెంటనే కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. మృతుడి మరణ ధృవీకరణ పత్రాన్ని తీసుకుని వెంటనే చేయూత పథకం కింద వితంతు పింఛన్ మంజూరు చేయాలని గ్రామ నాయకులను ఆదేశించారు.మృతుడి భార్య,పిల్లలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, పిల్లల చదువుకు సంబంధించి ఎలాంటి అవసరం ఉన్నా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు గోపి మాధవి రాజారెడ్డి,రాయికల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బర్కం మల్లేశం, రాయికల్ పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్,మైతాపూర్ మాజీ ఎంపీటీసీ గోపి రాజారెడ్డి, ఉప సర్పంచులు దొంగ ప్రణయ్ రెడ్డి, ఇద్దం సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు బూస గంగమల్లయ్య, అనుమల్ల రమ-సత్యనారాయణ,నెమిల్ల లత, నాయకులు కొయ్యడి మహిపాల్,మండ రమేష్,జకిలేటి హరీష్ రావు,కడుతల లక్ష్మీనారాయణ,ఎనగంటి రవి,కొల్ల బుచ్చిరెడ్డి, వేణుగోపాల్, లంక దాసరి తిరుపతి, గంగుల శ్రీనివాస్, శ్రీనివాస్, సంబ గంగాధర్, మిట్టపల్లి రామన్న,తురగ నారాయణరెడ్డి,మ్యాకల రాజేశం, లింగారెడ్డి, నందన్, బొమ్మన సూరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీల లో భాగంగా హమాలీల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



ప్రజావాణి,నంగునూరు,ఆగస్టు 13: హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నంగునూరు మండలం యూనియన్ అధ్యక్షుడు అనరాజు ఎల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ లింగం కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరింది. హమాలీలకు హెల్త్ కార్డులు జారీ చేసి, ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు సామాజిక భద్రత కల్పించాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను ఉద్యోగులుగా గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 55 ఏళ్లు పైబడిన హమాలీలకు నెలకు రూ.6 వేల పింఛన్ అందించాలని, ఇళ్లు లేని హమాలీ కార్మికులకు 120 గజాల స్థలం కేటాయించి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాల్లో హమాలీలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. హమాలీ కార్మికులు పని సమయంలో ప్రమాదాలకు గురై మృతి చెందితే వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.25 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఏళ్ల తరబడి శ్రమిస్తూ సరుకుల లోడింగ్, అన్‌లోడింగ్ పనులు చేస్తున్న హమాలీ కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని యూనియన్ నాయకులు అన్నారు. హమాలీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి, తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి బాలరాజ్, అనరాజు తిరుపతి, పాలబోయిన చంద్రయ్య,దేవులపల్లి కనకరాజు,గొడుగు హనుమంతు, గౌరబోయిన శీను, గొడుగు మల్లయ్య, అనరాజు కిషన్,గాడిచర్ల సంపత్,పెరుమణి యాదగిరి, దేవులపల్లి దేవేందర్, చేకుటి రాము, తదితర సిఐటియు సభ్యులు పాల్గొన్నారు.

# సామాన్యులపై ధరల భారం తగ్గించాలి

- రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ




భిక్కనూరు,ఆగస్ట్ 13 ( ప్రజావాణి )కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత, పాదయాత్ర మూడో రోజు భిక్కనూరు మండలంలోని కంచర్ల, పెద్ద మల్లారెడ్డి గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పశ్య పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, బ్యాంకింగ్, రవాణా తదితర రంగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు జీవనం సాగించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు లేక హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లినా నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారని పశ్య పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తామని చెప్పిన హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు.మరోవైపు బడా పారిశ్రామికవేత్తల ఆస్తులు పెరుగుతుంటే, పేదలు, కార్మికుల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని అన్నారు. కార్మికుల పని గంటలకు సంబంధించిన నిర్ణయాలను పునఃపరిశీలించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ వంటి చట్టాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు మహిళా రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కామారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతులు, కార్మికులు, సీపీఐ కార్యకర్తలు, ప్రజలకు పశ్య పద్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్, జిల్లా నాయకులు దేవయ్య, ప్రవీణ్, సిద్ధిరాములు, ఎల్లయ్య, రాజమణి, జంపయ్య, రేణుక, శారద, రాజమల్లు, నరసయ్య, రాజ్యం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వరికోల్‌లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



నడికూడ: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నడికూడ మండల అధ్యక్షుడు మేకల రంజిత్, మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతి సాగర్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్‌ను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు మేకల రంజిత్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఉద్యమాన్ని గ్రామస్థాయిలో మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ అధ్యక్షుడు: రామంచ గణేష్ మాదిగ అధికార ప్రతినిధి: రామంచ రాజు మాదిగ ప్రధాన కార్యదర్శులు: దొగ్గిలా అశోక్ మాదిగ, రామంచ మహేందర్ మాదిగ ఉపాధ్యక్షులు: రామంచ మహిపాల్ మాదిగ, దొగ్గిలా రాజు మాదిగ, గడ్డం కిరణ్ మాదిగ కోశాధికారి: దొగ్గిలా పరమేష్ మాదిగ కార్యదర్శులు: దొగ్గిలా కుమారస్వామి మాదిగ, రామంచ విష్ణు మాదిగ, ఓనాకాల రాకేష్ మాదిగ, దొగ్గిలా లెలిన్ సహాయ కార్యదర్శులు: రామంచ రాజేందర్ మాదిగ, దుగ్గిళ్ళ కుమారస్వామి మాదిగ, రామంచ కోర్నిల్ మాదిగ, దుగ్గిలా వీరన్న, దుగ్గిళ్ళ కుమార్ కార్యవర్గ సభ్యుడు: దుగ్గిళ్ళ అనిల్ మాదిగ. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిల్కానగర్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హర్ ఘర్ తిరంగా అభియాన్కన్వీనర్ పేరు మాల్ శివకుమార్, రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన హర్ ఘర్ తిరంగా జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడూరి శ్రీనివాస్ మేకల శిల్పారెడ్డి గజ్జెల సత్యరాజ్ గౌడ్ గోనే శ్రీకాంత్ ముదిరాజ్ డప్పు దత్త సాయి విచ్చేసి చిల్కానగర్ శివాలయం దగ్గర నుండి మర్రిచెట్టు న్యూరామ్ నగర్ ఆదర్శనగర్ మీదుగా, అంబేద్కర్ విగ్రహం ముందు నుంచి చిల్కానగర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గోనె అంజయ్య, ఎనుముల మహేష్, కొంపల్లి రవీందర్, ఆకుల రిషికేష్, నామ శ్రావణ్, ఏనుగు సీతారాం రెడ్డి, కావలి నరసింహ, ఆడెపు అంజయ్య, సుధాకర్, వైద్యుల వీరారెడ్డి, పరిపాటి రామ్ రెడ్డి,గుర్రాల మల్లేష్, కృష్ణ,నక్కబోయిన కేశవులు, సునీల్ నాయక్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు, సర్ మౌంట్ స్కూల్ విద్యార్థులు, సెంట్ వినస్ స్కూల్ విద్యార్థులు, టీచర్లు యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గజ్జెల



సత్యరాజ్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 వసంతాలు పూర్తిశ్రీ చేసుకుని 80 వసంతంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా భారతదేశంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి పైన



జాతీయ జెండా ఎగరవేయాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపుమేరకు 140 కోట్ల భారతదేశ ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, భావితరాలకు జాతీయ జెండా విశిష్టతను యువతలో ఐక్యతను, సోదర భావాన్ని, దేశభక్తిని పెంపొందించాలని, నేటి బాలలే భావిభారత పౌరులని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, భారతదేశ విచ్చిన శక్తులకు మేమంతా ఒక్కటే అని చాటి చెప్పాలని, భారతదేశ ప్రజల ఐక్యతే ఈ దేశానికి బలమని చెప్పడం జరిగింది.

# ఇనుగుర్తి ఎంపవోగా 'యాస్మిన్'బాధ్యతలు స్వీకరణ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి (ఎంఏవో)గా షేక్ యాస్మిన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎంఏవో గా ఇంతకాలం విధులు నిర్వర్తించిన భూక్య మహేందర్ నాయక్ నెల్లికుదురు మండల వ్యవసాయాధికారిగా డిప్టేషన్పై వెళ్లారు. దీంతో నెల్లికుదురు మండలంలో పనిచేసిన యాస్మిన్ ఇనుగుర్తి మండలానికి డిప్టేషన్ పై వచ్చారు. మండలంలోని ఎరువులు పురుగుమందుల షాపుల నిర్వాహకులు, స్థానిక సర్పంచి, వివిధ పార్టీల నాయకులు రైతులు మర్యాదపూర్వకంగా ఎంఏవో ను కలిసి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఏవో యాస్మిన్ మాట్లాడుతూ రైతుల తో పాటు అన్ని వర్గాల వారు యధావిధిగా తమకు సహకారం అందించి, వ్యవసాయ సాగులో తగిన సలహాలు సూచనలు పొందాలని సూచించారు

# పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్ ఎల్ ఏ

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం



అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ద

# అంగడి బజార్‌లో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రారంభం

**రాయికల్, ఆగస్టు 13 (ప్రజావాణి):**భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కన్నడ చిన్న ధర్మపురి ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశం కోసం కృషి చేయాలని, ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించాలని కోరారు.దేశం అభివృద్ధి చెందుతుండటం చూసి కొన్ని విదేశీ శక్తులు భారత యువతపై విషం చిమ్ముతున్నాయని, దేశంలో ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. వారి కుటిల ప్రయత్నాలను భారత యువత అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతో నిర్మితమైన భారతదేశాన్ని



ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపడానికి అందరూ పాటుపడాలని అన్నారు. నేడు విదేశాల్లో భారత పతాకం రెపరెపలాడుతుంటే, భారతీయ యువకులకు గౌరవం దక్కుతుంటే అది ప్రధాని నరేంద్ర మోడీ ఘనతేనని కొనియాడారు.ప్రతి వ్యక్తి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకొని తమ ఇళ్లపై త్రివర్ణ జెండాను ఎగరవేసి జాతీయతను చాటుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, వేముల మౌనిక, రాము, తోపారపు ప్రశాంతి, సురేష్, కునారపు మానస, పట్టణ ప్రధాన కార్యదర్శి కునారపు భూమేష్, ఉపాధ్యక్షులు అల్లె నర్సయ్య, కడార్ల శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి సురతాని భాగ్యలక్ష్మి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు వాసం రమ, నాయకులు సామల సతీష్,సింగని సతీష్, చందా రమేష్, రాజీవ్ నేత, కైరం సుదర్శన్, షెట్కర్ విటల్, అందె శంకర్, సుమన్, పల్లికొండ నరేష్, శేఖర్, గోపి, రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి హరీశ్ రావు ఆర్థిక సహాయం



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 13:**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామానికి చెందిన ఏర్పుల యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది. నిరుపేద కుటుంబానికి చెందిన యాదయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు స్పందించి కుటుంబానికి అండగా నిలిచారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు ఆయన తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో పేద కుటుంబానికి అండగా నిలిచిన హరీశ్ రావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంగే నరేశ్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు రేణుక వేణుగోపాల చారి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రబాబు, వార్డు సభ్యులు నోముల రవీందర్, కర్రె సంపతి కుమార్, సీనియర్ నాయకులు జయరాములు, వీర్యా నాయక్, మాధవరెడ్డి, సత్తయ్య, చింటూ గౌడ్ తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అవగాహన పుస్తకం ఆవిష్కరణ

- **పేద ప్రజలకు ఆర్టీఐ చట్టం వజ్రాయుధం: అందేలా భవాని రెడ్డి**

**భిక్కనూరు, ఆగస్ట్ 13 ( ప్రజావాణి )**సమాచార హక్కు చట్టం--2005పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన అవగాహన పుస్తకం, కరపత్రాన్ని భిక్కనూరు ఎస్సై ఎస్. అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్సై అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం--2005పై భిక్కనూరు మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ. సలీంను



అభినందించారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అందేలా భవాని రెడ్డి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం పేద, సామాన్య ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. ప్రతి భారతీయ పౌరుడు ప్రభుత్వ శాఖల నుంచి తనకు అవసరమైన సమాచారాన్ని పొందేందుకు ఆర్టీఐ చట్టాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం సంబంధిత అధికారికి దరఖాస్తు చేసుకుంటే కోరిన సమాచారాన్ని సాధారణంగా 30 రోజులలోపు పొందవచ్చని వివరించారు. నిర్ణీత గడువులో సమాచారం అందకపోతే చట్టపరమైన అప్పీల్ ప్రక్రియ ద్వారా న్యాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి టౌన్ సెక్రటరీ ఏ. రవికుమార్, కామారెడ్డి జిల్లా సలహాదారు కె. శ్రీనివాసరావు,ఏ. సాయికుమార్, పోలీస్ సిబ్బంది, కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నార్లపూర్‌లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక, అధ్యక్షునిగా శనిగరపు రమేష్ మాదిగ

**నడికూడ:**నడికూడ మండల అధ్యక్షుడు మేకల రంజిత్ ఆధ్వర్యంలో, మండల ఇన్‌చార్జి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పర్యవేక్షణలో నార్లపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. పద్మశ్రీ మందకృష్ణ



మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల నాయకులు శనిగరపు పోచయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా బొడ్డు శాంతి సాగర్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్‌ను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, సామాజిక న్యాయం కోసం సంఘం చేస్తున్న ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. మండల అధ్యక్షుడు మేకల రంజిత్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు.నూతన కమిటీ అధ్యక్షుడు: శనిగరపు రమేష్ మాదిగ అధికార ప్రతినిధి: శనిగరపు ప్రవీణ్ మాదిగ ప్రధాన కార్యదర్శులు: ఈర్ల రమేష్ మాదిగ, బోల్లె రజినీకాంత్ మాదిగ ఉపాధ్యక్షులు: శనిగరపు రమేష్ మాదిగ, ఈర్ల రాజు మాదిగ, దోర్నాల రాజు మాదిగదకోశాధికారి: శనిగరపు అశోక్ మాదిగ కార్యదర్శులు: ఈర్ల సందీప్ మాదిగ, శనిగరపు నరేష్ మాదిగ, శనిగరపు సతీష్ మాదిగ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10,814 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

- **జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్**
- **కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా.. విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్**

**ప్రజావాణి ఆగస్టు 13హనుమకొండ, ఆగస్టు 13:** రాష్ట్రంలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ?10,814 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన సుమారు 14 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని



ఆరోపించారు. విద్యార్థులు అదనపు ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. సర్టిఫికెట్లు నిలిపివేసే విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలలు, హాస్టళ్లలో విద్యార్థులపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ.. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం





ఆడుతున్న ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు ఈశ్వర్, బొజ్జ హేమంత్, చెన్నూరి సాయి కుమార్, పవన్ కుమార్, సాల్మన్ రాజు, రాహుల్, రేగుల భాను ప్రసాద్, మంద మణిదీప్, రాజ్, కుమార్ ప్రశాంత్, సందీప్ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

- **ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి: సర్పంచ్ ఇంగే నరేష్**



**నంగునూరు, ఆగస్టు 13 (ప్రజావాణి):** ఆయిల్‌ఫామ్ పంటల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడులు పొందడంతో పాటు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం పొందే అవకాశం ఉందని నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామ సర్పంచ్ ఇంగే నరేష్ అన్నారు. గురువారం గ్రామంలోని ఓ రైతు వ్యవసాయ భూమిలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఇంగే నరేష్ మాట్లాడుతూ సంప్రదాయ పంటల సాగుతో పాటు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్న రైతులు ఈ పంటను సాగు చేసుకోవడం ద్వారా భవిష్యత్‌లో స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. పంట సాగు విధానం, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం తదితర అంశాలపై వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు.ఆయిల్‌ఫామ్ మొక్కలను నాటిన అనంతరం వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో నీరు, ఎరువులు అందిస్తూ మొక్కల పెరుగుదలకు అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన పెంచుకుని ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో మరింత మంది రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహిస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **సీఐ మహేందర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 13 (ప్రజావాణి న్యూస్)** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్తపద్ధతుల్లో ప్రజలనుమోసం చేస్తున్నారని ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులు నకిలీ లింకులు ఓటీపీ మోసాలు బ్యాంకుఖాతా ల వివరాల సేకరణ వంటి వాటిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ప్రస్తుతం సైబర్ నేరగాళు పోలీసు అధికారులు ప్రభుత్వ అధికారులు బ్యాంకు సిబ్బంది పేర్లను ఉపయోగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్‌లో మాట్లాడిస్తూ తమపై కేసు నమోదైందని లేదా అక్రమ కార్యకలాపాల్లో తమపేరు ఉందని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని



సూచించారు ఏ ప్రభుత్వ సంస్థ కూడా ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా వ్యక్తులను డిజిటల్ అరెస్ట్ చేసి డబ్బులు చెల్లించాలని ఆదేశించదని స్పష్టంచేశారు అలాగే బ్యాంకు ఖాతా నంబర్ ఏటీఎం కార్డు వివ రాలు ఓటీపీ పిన్ పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితుల తో పంచుకోవద్దన్నారు గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం సోషల్ మీడియాద్వారా వచ్చేనకిలీ ఆఫర్లను నమ్మడం వంటివి చేయకూడదని హెచ్చరించారు ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెడితే భారీలాభాలు వస్తాయని చెప్పే ప్రకటనలు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే నకిలీ ఆఫర్లు కస్టమర్ కేర్ పేరుతో వచ్చేఫోన్ కాల్స్ పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్ లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అవసరమైన చోట టూఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించాలని తెలిపారు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే భయపడకుండా సంబంధిత బ్యాంకుకు సమాచారం అందించి లావాదేవీలను నిలిపివేసే చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రజల అప్రమత్తత ఎంతో కీలకమని ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## సానుకూలంగా పరిష్కారం అయ్యే సమస్యలు పెండింగ్ లో ఉంచొద్దు: ఎమ్మెల్యే జారె



**గండుగులపల్లి, ప్రజావాణి న్యూస్ , ఆగష్టు 13:**దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నిర్వహించే లిప్రతి రోజు ప్రజాపాలన లికార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదుమండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**నడికూడా ఆగస్టు 13ప్రజావాణి ముస్త్యాలపల్లి:** ముస్త్యాలపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల ఆత్మీయతను పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావని, సత్యపాల్, రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ పదవుల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

- అఖిలభారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 13 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరపతి (సింగిల్ విండో) చైర్మన్ పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనున్న క్రమంలో జనాభా దామాషా ప్రకారంగా యాదవులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఎండపల్లి మండలం రాజారాంపల్లి లో గురువారం రోజున పాత్రికేయ సమావేశంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.... గత సార్వత్రిక ఎన్నికల్లో యాదవులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తీవ్రంగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలు యాదవుల్లో ఉన్నారని వారిని గుర్తించి యాదవ సామాజిక వర్గానికి చెందిన అలాంటి కార్యకర్తలకు చైర్మన్ పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎలుక భగవాన్ యాదవ్ మాట్లాడుతూ.... ధర్మపురి నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపు కోసం ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని మెజార్టీ యాదవులంతా మద్దతు తెలిపారని, ఆయన గెలుపు కోసం కృషి చేసిన యాదవ సామాజిక వర్గానికి చెందిన కార్యకర్తను గుర్తించి ఎండపల్లి సింగిల్ విండో చైర్మన్ పదవి కేటాయించాలని కోరారు. అలాగే ధర్మపురి నియోజకవర్గంలోని నంది మేడారం, జైనా, చందోలి, నంచర్ల సింగిల్ విండో చైర్మన్ పదవులు సైతం యాదవులకే కేటాయించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు అల్లె వెంకటేష్ యాదవ్, వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షుడు మాచర్ల రాజేందర్ యాదవ్, నాయకులు బైకని రవీందర్ యాదవ్, జల్లెల్ల కనుకయ్య యాదవ్,జక్కుల రవి కుమార్, సమ్మెట బాపు రాజు,మాచర్ల రమేష్,బూస మహేందర్,ఏదుల మణిదీప్,నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో గురువారం వనదుర్గ భవాని ప్రెస్ క్లబ్ నూతన కమిటీని అధికారికంగా ఏర్పాటు చేయడం జరిగింది.





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి 13 ఆగస్టు.** ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నాచారం చంద్రశేఖర్ ను వన దుర్గ భవాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా.నూతన అధ్యక్షులు నాచారం చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ కమిటీ తనను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.పత్రికా మిత్రులు, మీడియా మిత్రుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ తెలిపారు. సమాజంలో జర్నలిజం పట్ల ఉన్న గౌరవాన్ని మరింత పెంపొందించే విధంగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న నూతన కమిటీ సభ్యులతో పాటు పత్రికా, మీడియా మిత్రులందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు నాచారం చంద్రశేఖర్ గౌరవాధ్యక్షులు రాజ్ కుమార్ ఉపాధ్యక్షులు అబ్రహం, తిగిట సాయిరాం, చింతల సిద్దు ప్రధాన కార్యదర్శి రాము సహాయ కార్యదర్శులు నరేష్ యాదవ్, సైఫదిన్ కోశాధికారి మహేష్ ముఖ్య సలహాదారులు: ఆకుల పెంటయ్య, ఆంజనేయులు, జయరాజ్కార్యవర్గ సభ్యులు సాయి గౌడ్, సందీప్ గౌడ్, దుర్గయ్య, మధు, బిక్షపతి, సత్యానంద్ విలేకరులు పాల్గొన్నారు

## నూతన ఎస్సై నరేష్ తో కాంగ్రెస్ నాయకుల భేటీ



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల నూతన ఎస్సైతో ఇనుగుర్తి సర్పంచి తమ్మడపల్లి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సైకి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి అభినందించారు.శాంతి భద్రత ల పరిరక్షణలో విధి నిర్వహణలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని నేర రహిత మండలం గా రూపొందించుకుందామన్నారు.ఇందుకోసం ప్రజాప్రతినిధులతో పాటు,వివిధ పార్టీల నాయకులతోపాటు,ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి, దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ నాయకులు చిన్నాల కటయ్య యాదవ్,వల్లంల మురళి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకం

- పరకాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల లోహెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని పరిశీలించినబి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య





**ప్రజావాణి ఆగస్టు 13**పరకాల: బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం నిర్వహిస్తున్న హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య గురువారం పరకాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహంలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా 14, 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు అందిస్తున్న హెచ్‌పీవీ టీకాల కార్యక్రమం తీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి టీకా ప్రాముఖ్యతను వివరించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని, టీకాపై ఉన్న అపోహలు, భయాలను విడనాడాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.అలాగే వర్షాకాలంలో వచ్చే కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. సురక్షితమైన తాగునీటిని వినియోగించాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ టీకా ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వైద్య ఆరోగ్య శాఖ అందిస్తున్న శాస్త్రీయ అవగాహనను పరిగణనలోకి తీసుకుని అర్హత కలిగిన తమ కుమార్తెలకు హెచ్‌పీవీ టీకా అందించేందుకు సహకరించాలని కోరారు.పాఠశాల, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది అందిస్తున్న సహకారాన్ని డీఎంహెచ్ఓ అభినందించారు. అర్హత కలిగిన అన్ని పాఠశాలల్లో హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తామని, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది, ఆరోగ్య పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిశోధనలో రాణిస్తున్న డాక్టర్ సుమతి పోలెబోయిన

- ఐకానిక్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డు సాధించిన ప్రతిభావంతురాలు.



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రజావాణి**బిలాస్‌పూర్ ఫార్మసీ, ఫార్మకాలజీ అండ్ టాక్సికాలజీ రంగాల్లో విశేష పరిశోధనలు చేస్తూ డాక్టర్ సుమతి పోలెబోయిన శాస్త్రీయ రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ గురు ఘాసీదాస్ విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ఎనిమిదేళ్లకు పైగా పరిశోధనా అనుభవం, ఐదేళ్ల బోధనా అనుభవంతో ఆమె నానోఫార్మా స్యూటికల్స్, నానోమెడిసిన్, మధుమేహం, ఆస్టియోపోరోసిస్, న్యూరోఫార్మకాలజీ, గట్-బ్రెయిన్ సంబంధాలు, ప్రీక్లినికల్ డ్రగ్ మూల్యాంకనం వంటి అంశాలపై విస్తృతంగా పరిశోధనలు చేస్తున్నారు.నైపర్-గువాహటి నుంచి ఎం.ఎస్, నైపర్-ఎస్.ఏ.ఎస్ నగర్ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేసిన ఆమె సెలీనియం, గోల్డ్ నానోపార్టికల్స్ ద్వారా చేసిన పరిశోధనలు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మూడు భారతీయ పేటెంట్లకు సహకారం ల్యాబొరేటరీ అపరాటస్, గట్ మైక్రోబయోమ్ అంచనా, బ్లడ్-బ్రెయిన్ బ్యారియర్ స్క్రీనింగ్ వంటి అంశాలకు సంబంధించి మూడు భారతీయ పేటెంట్లలో ఆమె భాగస్వామ్యం ఉంది. ప్రతిష్ఠాత్మక అవార్డులు 2023లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లో బెస్ట్ ఓరల్ ప్రెజెంటేషన్ అవార్డు, సీఎస్ఐఆర్-ఎస్ఆర్ఎఫ్ ఫెలోషిప్ తో పాటు నెట్, గేట్, జీప్యాట్ పరీక్షల్లో అర్హత సాధించారు. రెండు శాస్త్రీయ పుస్తకాలు కూడా రచించారు.

ఈ అసాధారణ విజయాలకు గాను సైంటిఫిక్ లారెన్స్ కమిటీ ఆమెకు ఐకానిక్ ఉమెన్ సైంటిస్ట్ అవార్డు అనే అత్యున్నత అంతర్జాతీయ పురస్కారాన్ని అందజేసింది.అవార్డు అందుకున్న డాక్టర్ సుమతి మాట్లాడుతూ "నా ఈ విజయానికి మూల స్తంభం నా భర్త కొమరం మోహన్ రావు గారు. ఈ అవార్డును ఆయనకు అంకితం ఇస్తున్నాను" అని భావోద్వేగానికి లోనయ్యారు. మారుమూల ములుగు జిల్లా ఆదివాసి గిరిజన ప్రాంతం నుండి వచ్చిన మహిళా ప్రొఫెసర్ కు అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల రన్నతపేట గ్రామస్తులు, ములుగు జిల్లా ప్రజలు, సెంట్రల్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## అవయవ దాన అవగాహన సదస్సు

- అవయవ దానంపై అపోహలు వీడండి...
- ఆశను పంచండి.
- లయన్.గంట వెంకటరమణ రెడ్డి.




**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 13**ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయం ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మన్‌పూర్ సంయుక్త ఆధ్వర్యంలో జెఎన్టియు మంథని కళాశాలలో అవయవ దాన అవగాహన మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు అవయవ దానం యొక్క ప్రాధాన్యత, దాని ద్వారా కలిగే సామాజిక ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో అవయవ దాన ప్రతిజ్ఞ చేయించారు. మరణానంతరం అవయవాలను దానం చేయడం ద్వారా ఇతరుల జీవితాలకు కొత్త ఆశను, వెలుగును అందించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆర్గన్ డొనేషన్ ప్రోగ్రామ్ చైర్మన్ లయన్. గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ...క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 25 మంది నేత్రదాతల నుంచి నేత్రాలను సేకరించి, 50 మందికి చూపు అందించేందుకు సహాయం చేయడం జరిగిందని తెలిపారు.అవయవ దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచడంతో పాటు, ముఖ్యంగా యువతను ఈ మహత్తర సేవలో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందన్నారు.మన మరణానంతరం కూడా మన అవయవాలు మరొకరి జీవితానికి వెలుగు నివ్వగలవు.అవయవ దానం ద్వారా మానవత్వాన్ని చాటుతూ, మరొక కుటుంబంలో ఆశను నింపవచ్చు,ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన పెంచుకుని, దాతగా ముందుకు రావాలని లయన్.గంట వెంకటరమణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షుడు లయన్. బుద్ధార్తి బుచ్చన్న పటేల్, సదాశయం ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి,లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మన్‌పూర్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్,జెఎన్టియు మంథని కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మంత్రి పదవి నుంచి తొలగించాలి

- (ఎల్ హెచ్ పి ఎస్ )
- లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది రమేష్.నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం, (ప్రజావాణి,)న్యూస్ ఆగస్టు 13,..**మంత్రి సీతక్కను మంత్రి పదవి నుంచి తొలగించి కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో రమేష్ నాయక్ మాట్లాడుతూ, మంత్రి సీతక్కపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలతో సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.భాషా రాని కోయలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ, ములుగు సమ్మక్క--సారలమ్మ జాతర నిధుల అక్రమాలపై విచారణ జరిపి నిధుల వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లంబాడిల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. సుప్రీంకోర్టులో లంబాడీలపై కేసు వేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే లంబాడీలు ఉద్యమానికి సిద్ధమవుతారని రమేష్ నాయక్ హెచ్చరించారు. లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్, జిల్లా కార్యదర్శి నరేష్ నాయక్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ సక్రు నాయక్, సపవత్. సీతారాం నాయక్,గుగులోత్ రమేష్ నాయక్, గుగులోత్ శ్రీను నాయక్, నగేష్ నాయక్, తిరుపతి నాయక్, బాబులాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాణి దినపత్రిక ఎఫెక్ట్ తుమ్మ చెరువు చుట్టుపక్కల చెరువు చెత్త తొలగింపు







**మేడ్చల్ ఆగస్టు 13(ప్రజా వాణి):-** మేడ్చల్ ఎర్ర లిలిచెరువుకు చెత్త గతి అంటూ బుధవారం ప్రజా వాణి లిలిదినపత్రికలో ప్రచురితమైన కథనంపై మున్సిపల్ అధికారులు స్పందించారు. పీపుల్స్ డైరీ దినపత్రికలో కథనం ప్రచురితమైన వెంటనే డిప్యూటీ కమిషనర్ స్పందించి, ఎర్ర చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే చర్యలు చేపట్టారు.చెరువు చుట్టుపక్కల పేరుకుపోయిన వ్యర్థాలను సిబ్బంది ద్వారా తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. చెరువు పరిసరాలను చెత్తకుప్పగా మార్చేలా వ్యర్థాలను పడేస్తున్న వారిపై ఇకపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు.ప్రజలు కూడా చెరువు పరిసరాల్లో చెత్తను వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజావాణి కథనంతో సమస్యపై తక్షణ స్పందన రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువులో సైతం వ్యర్థ జలాలను కలవనీయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా సమస్యపై స్పందించి చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుల గళం వినిపించేనా.. హామీలకు కార్యరూపం ఎప్పుడో?

- పీఆర్సీ, డీఏలపై స్పష్టత ఏదీ..?
- పాత పెన్షన్‌పై నిర్ణయం ఎప్పుడో..?
- ఆరోగ్య పథకంలో చందా కడుతున్నా.. అవసరమైన వేళ వైద్యం అందేనా?
- యుఎస్‌పీసీ కన్వీనర్ గుండు సురేందర్, కీర్తి నాగయ్య, భూక్య శ్రీను.
- కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్.
- యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో కేసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా.

**కేసముద్రం ఆగష్టు 13,ప్రజావాణి.:**విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయులే తమ న్యాయమైన హక్కుల కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. వేతన సవరణ, డీఏలు, పెన్షన్, వైద్య సదుపాయాలు, పెండింగ్ బిల్లులు.. ఇలా ఒక్కో సమస్య ఏళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తోంది. ఉపాధ్యాయుల ఆందోళనలను కేవలం ఉద్యోగుల సమస్యలుగా కాకుండా విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలుగా పరిగణించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నినదించారు.





పీఆర్సీపై తేల్చాలి.

పీఆర్సీ నివేదికను వెల్లడించి 2023 జూలై 1 నుంచి అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని కోరారు. వేతన సవరణపై స్పష్టత లేకపోవడం ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమవుతోందని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులకు మోక్షమెప్పుడో?

ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ రకాల పెండింగ్ బిల్లులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని యుఎస్‌పీసీ నాయకులు కోరారు. బిల్లుల చెల్లింపులు నిరంతర ప్రక్రియగా కొనసాగితేనే ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడగలరని తెలిపారు.

పెన్షన్‌పై స్పష్టమైన నిర్ణయం అవసరం.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలకూ పరిష్కారం కావాలి.

కేజీబీవీ, సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస బేసిక్ పే అమలు చేయాలని, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు సెలవు సౌకర్యాలు, హెల్త్ కార్డులు కల్పించాలని, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం అందించాలని కోరారు.

సమస్య పరిష్కారమే లక్ష్యం.

ఉపాధ్యాయులు అడుగుతున్నవి విలాసాలు కావు.. తమకు న్యాయంగా దక్కాల్సిన హక్కులు. ప్రభుత్వం చర్చలకు ముందుకు వచ్చి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తే ఉద్యోగుల్లో విశ్వాసం పెరుగుతుంది. అదే సమయంలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించే వాతావరణం ఏర్పడుతుంది అని యుఎస్‌పీసీ కన్వీనర్ గుండు సురేందర్, నాయకులు కీర్తి నాగయ్య, భూక్య శ్రీను పేర్కొన్నారు.ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, చర్చల ద్వారా పరిష్కార మార్గం చూపాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి. తమ సమస్యలపై ప్రభుత్వ నిర్ణయం కోసం ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు.ఈ కార్యక్రమంలో నర్సింహరాజు, కొమ్ము రాజేందర్, ప్రణయ్ కుమార్, అరుణ్ కుమార్, వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ముదిగిరి సదయ్య, భాస్కర్, కడారి శ్రీనివాస్, సతీష్, శ్రీను టీ.రమేష్ మోహనకృష్ణ, బద్రు, గంగుల శ్రీనివాస్,గంధసిరి శ్రీనివాస్, రమేష్, చందర్, సురేష్, భీముడు, మదన్మోహన్, సైదులు హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 13.**ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ ముస్త్యాల వాసంతికి వినతి పత్రం అందజేశారు. పిఆర్.సిని ప్రకటించాలని,పెండింగ్లో ఉన్న ఆరు డిఏలను వెంటనే విడుదల చేయాలని,సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని,జీవో 25 ను సవరించాలని మొదలగు ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ,ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూపీఎస్సీ చేపడుతున్న దశల వారి ఉద్యమ కార్యక్రమాల్లో భాగంగా కమాన్ పూర్ మండల యూఎస్పిసి నాయకులు గురువారం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గత మూడేళ్లుగా పిఆర్సి ప్రకటించకుండా,ఆరు డీఏలను పెండింగ్లో ఉంచి, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ బాధ్యతలు నిర్వహిస్తూ,ప్రభుత్వ కార్యక్రమాలలో నిరంతరం ప్రజా సేవలు,విద్యా సేవలు అందిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి నాయకులు షేక్ శంషోద్దీన్,వి.మల్లేశ్వర్ రావు,జి.రమేష్, కె.సదయ్య,కే.రాజు, రాజనర్సు,మునిష్, రజినీవందన,బి.రేణుక,జి స్రవంతి,జి.విజయ,భరత్ కుమార్ శంకర్,ఈశ్వరయ్య, ఎం.రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి





**మన ప్రజావాణి. మంతని ప్రతినిధి .** మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన కొట్టే కిష్టయ్య ఇటీవల యాక్సిడెంట్లో గాయపడగా అతనిని పెద్దపెల్లి ప్రభుత్వ దవాఖాలలో చికిత్స పొందుతున్న అతనిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు అలాగే నిన్నటి రోజున కూతురును కాపాడపో యి నీటి ప్రమాదంలో మరణించిన పరుషవే న రాజు కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అన్న లాగా భరోసా ఉంటానని ధైర్యం కల్పించాడు అలాగే కల్వచర్ల గ్రామంలో ఇటీవల మరణించిన మంథని యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించారు ఈ కుటుంబాలకు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా ఆదుకుంటానని చెప్పారు సునీల్ రెడ్డి తో పాటు మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# వేములవాడలో రూ. 4.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభం...!

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ రూపురేఖలు మార్చుతాం.
- పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.
- వేములవాడ అభివృద్ధికి రూ. 4.20 కోట్లు: నాణ్యతతో పనులు పూర్తి చేయాలని చైర్మన్ ఆదేశం.
- మోడల్ వార్డులుగా తీర్చిదిద్దుతాం: చైర్మన్ పుల్కం రాజు.





**//వేములవాడ// ఆగస్టు - 13 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** వేములవాడ పట్టణంలో రూ. 4.20 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు అత్యంత పారదర్శకంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరగాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు.

గురువారం పట్టణంలోని 12, 13, 15, 25వ వార్డులలో జరుగుతున్న పనులను స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నిర్మాణ నాణ్యతపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలకు శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.వర్షాకాలం నేపథ్యంలో పట్టణ ప్రజలకు డ్రైనేజీ, రోడ్ల పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పలు వార్డుల్లో చాలాకాలంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు లేక వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు, వాహనదారులు పడుతున్న అవస్థలను గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రూ. 4.20 కోట్ల నిధులను మంజూరు చేయించారని వివరించారు."కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షపాతిగా నిలుస్తుంది. కేవలం పథకాలకే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ జీవన ప్రమాణాలను పెంచే మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రతి వార్డునూ మోడల్ వార్డుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నాం. ఎక్కడా నిధుల కొరత రాకుండా చూస్తున్నాం" అని పుల్కం రాజు పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు పనుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో కూడిన నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు భాగస్వాములై, పనుల పర్యవేక్షణలో సహకరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, మూడపల్లి నీలమ్మ, ఏఈ అనన్య, టివో అన్వేష్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో మురుగు కాలువలపై అధికారుల పరిశీలన





**మేడ్చల్:** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మురుగు కాలువల సమస్యలపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించారు. డిప్యూటీ కమిషనర్ ఎన్. సుధాంష్ కాలనీలో పర్యటించి అంతర్గత మురుగు కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కాలువల్లో మురుగునీటి ప్రవాహం, పారిశుధ్య పరిస్థితులు, పేరుకుపోయిన చెత్త, మట్టి తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. మురుగునీరు సాఫీగా ప్రవహించేందుకు కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన చోట మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు.కాలువల శుభ్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు మురుగు నీటి సమస్యలు, పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో SWM డీఈ విజయలక్ష్మితో పాటు సంబంధిత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగంలోకి లెక్చరర్లు.. సర్కార్ నిర్ణయంపై యుద్ధప్రకటన!

**కేసముద్రం, ఆగస్టు13,ప్రజావాణి.**తెలంగాణ విద్యాశాఖలో ఒక్కసారిగా పెను భూకంపం సంభవించింది! లక్షలాది మంది సాంకేతిక విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేలా ప్రభుత్వం తీసుకున్న ఒకే ఒక్క నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దావానలంలా మండుతోంది. పాలిటెక్నిక్ కళాశాలలను 'శక్తి' ముసుగులో విలీనం చేయాలనే ప్రతిపాదనపై కేసముద్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ (జీఆర్) కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ఒక్కసారిగా తిరగబడ్డారు. కళాశాల ప్రాంగణంలో అత్యవసరంగా సమావేశమైన అధ్యాపక లోకం.. ప్రభుత్వ మొండి వైఖరిపై నిప్పులు చెరిగింది. ఈ విలీన ప్రక్రియను తక్షణమే ఆపకపోతే ఊరుకునేది లేదని తేల్చిచెప్పింది.

ఇంజనీర్లు కాదు.. విద్యార్థులను 'నైపుణ్యం గల కూలీలు'గా మార్చే కుట్ర!

కార్మికులను తయారుచేసే విద్యా వ్యవస్థ మాకొద్దు! అంటూ అధ్యాపక సంఘాల నాయకులు గర్జించారు. పాలిటెక్నిక్ పూర్తి చేసి, ఉన్నత ఆశయాలతో బీటెక్ వైపు అడుగులు వేయాల్సిన విద్యార్థులను.. కేవలం ఫ్యాక్టరీల్లో పనిచేసే 'స్కిల్డ్ లేబర్' (నైపుణ్యం కలిగిన కార్మికులు) గా మార్చేందుకే ఈ కుట్ర జరుగుతోందని వారు సంచలన ఆరోపణలు చేశారు. ఈ 'శక్తి' విలీనం వల్ల విద్యార్థుల ఉన్నత చదువుల కలలు పూర్తిగా సమాధి అవుతాయని, సాంకేతిక విద్యా ప్రమాణాలు వంద ఏళ్లు వెనక్కి వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.






ఏపీ అనుభవాల నుండి పాఠాలు నేర్వరా?.. తెలిసి తెలిసి గోతిలో పడుతున్నారా?

గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇలాంటి తొందరపాటు, అవగాహన లేని నిర్ణయం తీసుకుని ఎలా చేతులు కాల్చుకుందో ఈ సందర్భంగా సిబ్బంది ఎండగట్టారు. ఏపీలో ఈ విధానం అట్టర్ ఫ్లాప్ అవ్వడం వల్ల, విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని.. చివరకు తప్పు తెలుసుకుని తిరిగి పాత పద్ధతిలోనే 'టెక్నికల్ ఎడ్యుకేషన్'ను 'హయ్యర్ ఎడ్యుకేషన్'లో విలీనం చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. పొరుగు రాష్ట్రం అంతలా విఫలమైనా, తెలంగాణ ప్రభుత్వం తెలిసి తెలిసి మన విద్యార్థుల జీవితాలతో ఎందుకు జూదం ఆడుతోందని ప్రశ్నించారు.

తల్లిదండ్రులతో కలిసి మహా సంగ్రామం.. ప్రభుత్వానికి ఆఖరి హెచ్చరిక!

తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ఉన్న స్వయంప్రతిపత్తిని కాపాడే వరకు విశ్రమించేది లేదని సిబ్బంది స్పష్టం చేశారు. ప్రభుత్వం కనుక ఈ వినాశకర నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే.. రాబోయే రోజుల్లో విద్యార్థులు, తల్లిదండ్రులను రోడ్లపైకి తెచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఒక మహా సంగ్రామానికి శ్రీకారం చుడతామని అల్టిమేటం జారీ చేశారు. ఈ అత్యవసర సమావేశంలో కళాశాల సిబ్బంది అంతా ఏకగ్రీవంగా తీర్మానించి, ప్రభుత్వానికి తమ నిరసన సెగను పంపారు.

# విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై షీ టీం అవగాహన





**మేడ్చల్, ఆగస్టు 13 (ప్రజా వాణి):** మేడ్చల్ పట్టణంలోని అక్షర డిగ్రీ కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల భద్రత, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ నేరాలకు గురికాకుండా అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. విద్యార్థినులు బయటకు వెళ్లే సమయంలో ఎవరైనా వేధింపులకు పాల్పడినా, ఇబ్బందులు కలిగించినా వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా ధైర్యంగా స్పందించాలని, ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని, వాటి ప్రభావంతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై వీరస్వామి, కానిస్టేబుల్ వెంకటేష్, కళాశాల డైరెక్టర్ రాజేష్, ప్రిన్సిపల్ శిల్ప, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సహాయం మరువలేనిది.



**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రానికి చెందిన బాసాని సాంబయ్య అనే చేనేత కార్మికుడు కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందజేసే చేనేత బీమా పథకంలో భాగంగా సాంబయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయలు తన భార్య బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతుడి భార్య బాసాని సునీత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులకు తెలంగాణ మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్ చేనేత సహకార సంఘం పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# ఎల్నినో ప్రభావం ఆరుతడి పంటలనే సాగు చేయండి

● ఏ డి ఏ శ్రీనివాసరావు



**ప్రజావాణి,ఇనుగుర్తి:** ఎల్ ని నో మూలంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని చిన్న ముప్పారం లో గురువారం సర్పంచి రాయలి భవాని శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాతలకు పలు సూచనలు చేశారు. చెదురు ముదురు వర్షాలతో వరి తదితర నీటి ఆధారిత పంటలు సాగు చేసి కర్షకులు నష్టపోవద్దన్నారు. ఆరుతడి పంటలైన పెసర,మినుములు, జొన్నలు,ఆయిల్ ఫాం పంటలు సాగు చేయాలని సూచించారు.వాతావరణ పరిస్థితుల కు అనుకూలమైన పంటలు సాగు చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూక్య భూక్య మహేందర్,ఉప సర్పంచ్ ఐలయ్య పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఏఈవోలు భాస్కర్,చందులాలు రైతు సోదరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతనకల్--కానుకుంట రహదారికి తాత్కాలిక మరమ్మతులు

● వర్షాకాల ఇబ్బందులకు తాత్కాలిక పరిష్కారం.. గ్రామస్తుల కృతజ్ఞతలు



**మేడ్చల్ ఆగస్టు 13(ప్రజా వాణి):-** నూతనకల్ నుంచి కానుకుంట వరకు ఉన్న రహదారి వర్షాకాలంలో అధ్వానంగా మారడంతో వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంతలు ఏర్పడి, వర్షపు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతున్న పరిస్థితిని స్థానికులు సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో నూతనకల్ కౌన్సిలర్ సద్దిసురేష్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్ తదితరులు VLN కోల్డ్ స్టోరేజ్ యజమాని కుతాడి శ్రీనివాస్‌తో మాట్లాడి రహదారి సమస్యను వివరించారు. స్పందించిన కుతాడి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి, ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించేలా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టించారు.వర్షాకాలంలో రహదారి దుస్థితి కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులకు తాత్కాలికంగా పరిష్కారం లభించడంతో నూతనకల్, కానుకుంట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యను గుర్తించి రహదారి మరమ్మతులకు సహకరించిన కుతాడి శ్రీనివాస్‌కు గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అయితే వర్షాకాలం పూర్తయ్యేలోగా రహదారికి శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, నాణ్యమైన రహదారిని నిర్మించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# జయమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న హరీశ్‌రావు, పద్మా దేవేందర్‌రెడ్డి





**ప్రజావాణి,సిద్దిపేట,ఆగస్టు13 :** బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి మాతృమూర్తి జయమ్మ మృతిచెందడంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం సిద్దిపేట లోని వేణుగోపాల్‌రెడ్డి నివాసానికి చేరుకున్న వారు జయమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియ ల్లో పాల్గొని, మాతృవియోగంతో విషాదంలో ఉన్న వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.జయమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సైతం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాసీం భాయ్ తండలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

● సంప్రదాయాల పరిరక్షణతోనే సమాజ అభివృద్ధి: ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ ఆగస్టు 13 (ప్రజా వాణి) :-** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఖాసీం భాయ్ తండలో లంబాడీ సోదరుల పవిత్ర సంప్రదాయ పండుగ తీజ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ శారద రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట గౌరారం జగన్ గౌడ్, కౌన్సిలర్ మహేశ్వరి రాజేష్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీజ్ వేడుకల్లో పాల్గొని లంబాడీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ తీజ్ పండుగ లంబాడీ సమాజం గొప్ప సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ కుటుంబ శ్రేయస్సు, పంటల సమృద్ధి, సమాజ శాంతి కోసం మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకోవడం విశిష్టమైన సంప్రదాయమని పేర్కొన్నారు.మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. లంబాడీ సమాజం తమ ఆచారాలు, సంస్కృతిని కాపాడుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. గిరిజనుల అభ్యున్నతి, వారి సంప్రదాయాల పరిరక్షణకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ వారి అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, జీఎస్ మహేశ్, రాఘవ రెడ్డి, సీహెచ్ శ్రీనివాస్ గౌడ్, వంశీ రెడ్డి, గోపు నాగరాజు, శ్రీపాల్ రెడ్డి, లడ్డు రెడ్డి, మున్సిపల్ అధికారులు రవీందర్ రెడ్డి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు కొమ్మ విరిగిపడి విద్యార్థి మృతి...

■ ఆటలు ఆడుతున్న విద్యార్థుల పై కొమ్మ విరిగిపడి పలువురికి గాయాలు.
■ పాలకులు ప్రభుత్వ అధి కారుల నిర్లక్ష్యానికి పేద విద్యార్థి బలి.
■ విద్యార్థి కుటుంబాని కి 50 లక్షల పరిహారం ఇవ్వాలి.








**ఆగస్టు 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న బగాయత్ పాఠశాలలో గురువారం రోజు మధ్యాహ్నం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆటలు ఆడుతున్న సమయంలో వేప చెట్టు కొమ్మ విరిగిపడి పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఒక్కసారిగా చెట్టు కొమ్మ విరిగిపడటంతో విద్యార్థులు భయకంపితు లై పరుగులు పెట్టారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు , గాయ పడిన విద్యార్థులను హుటాహుటిన భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం , వైద్యుల సలహా మేరకు నలుగురు విద్యార్థులను బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. భువనగిరి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన దావుద్ అలీ , అమీనా లో కూతురు "అలీమ" మృతి చెందింది. హర్షిత్ , మరో విద్యార్థికి కాళ్ళు విరిగాయని ఎయిమ్స్ వైద్యులు తెలిపారు.
విషాద సంఘటన జరగడానికి కారణాలు...
భువనగిరి బగాయత్ పాఠశాల ఆవరణ తాగు బోతులకు అడ్డాగా మారింది. ఒక ప్రాథమిక పాఠశాల , హైస్కూల్ , జిల్లా గ్రంథాలయ సంస్థ ఒకే ఆవరణలో ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం,పోలీసుల పెట్రోలింగ్ సక్రమంగా జరగక పోవడంతో తాగు బోతులు వికృత చేష్టలకు అడ్డాగా మారింది. గత వారం క్రితం తాగుబోతు లు ఒక వేపచెట్టును తగుల బెట్టినట్లు సమాచారం. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పినట్లు స్థానికులు చెబుతున్నారు. వేప చెట్టు కాలిపోవడంతో తొర్ర ఏర్పడి , చెట్టు పటుత్వం తప్పి కూలి పోయినట్టు తెలుస్తోంది.
విద్యార్థి కుటుంబానికి 50 లక్షల పరిహారం ఇవ్వాలి...
భువనగిరి బగాయత్ పాఠశాల ఆవరణలో ఆటలు ఆడుతున్న మూడవ తరగతి విద్యార్థి అలీమ మృతి చెందడం బాధాకరమని , అలీమ కుటుంబానికి , ప్రభుత్వం 50 లక్షల రూపాయల పరిహారం అందించి ఆదుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

# త్యాగాల 'తెలంగాణ'..ఉద్యమకారుల ఆవేదన!

■ చదువు వదిలారు.. సంపాదన కోల్పోయారు.. ఉపాధి లేక నేడు చిన్న పనులే దిక్కు!
■ కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం కన్నీటి గాథ.
■ నామినేటెడ్ పోస్టుల భర్తీలో సముచిత స్థానం ఇవ్వాలని డిమాండ్.
■ రాజ్యసభ ఎంపీ పీఆర్వో జగదీశ్ రెడ్డికి సమర్పణ.



**కేసముద్రం ఆగష్టు 13,ప్రజావాణి.** మలిదశ తెలంగాణ ఉద్యమంలో జెండా పట్టి ముందడుగు వేసిన ఆ చేతులు.. నేడు ఉపాధి కోసం అలమటిస్తున్నాయి. నాడు స్వరాష్ట్ర సాధన కోసం లాఠీ దెబ్బలు తిని, జైలు గోడల మధ్య నలిగిన ఆ గొంతుకలు.. నేడు తమకు న్యాయం చేయాలంటూ ఆవేదనగా పిలుపునిస్తున్నాయి. చదువుకునే వయసులో పుస్తకాలు పక్కనపెట్టి, సంపాదించే కాలంలో భవిష్యత్తును త్యాగం చేసి కేవలం 'తెలంగాణ' కల కోసం 15 ఏళ్లు శ్రమించిన కేసముద్రం మండల ఉద్యమకారుల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారింది.తమకు రాబోయే నామినేటెడ్ పోస్టుల భర్తీలోనైనా సముచిత స్థానం కల్పించి ఆదుకోవాలని కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి గారి ప్రజా సంబంధాల అధికారి పీ ఆర్ ఓ తలకంటి జగదీశ్ రెడ్డిని కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక సమగ్ర వినతి పత్రాన్ని అందజేశారు.
తెలంగాణ కోసం సర్వస్వం త్యాగం చేశాం!
ఈ సందర్భంగా కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ నాడు ఉద్యమ సమయంలో పడిన కష్టాలను గుర్తుచేసుకున్నారు. మేము ఏ స్వార్థం లేకుండా, కేవలం మన రాష్ట్రం మనకు రావాలని 15 సంవత్సరాల పాటు రాత్రింబగళ్లు కష్టపడ్డాం. కేసముద్రం మండలంలో ప్రతి గ్రామంలోనూ అనేక ఉద్యమాలు చేసి, ప్రజల్లో చైతన్యం నింపాం. చదువుకునే వయసులో చదువుకోలేదు.. ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయలేదు.. రూపాయి సంపాదించుకోలేదు. మా శక్తిని, శ్రమను, యవ్వనాన్ని అంతా తెలంగాణ కోసమే ధారపోశాం అని కన్నీటి పర్యంతమయ్యారు.
తీరని ఆర్థిక నష్టాలు.. చిన్న పనులే ఉపాధి.
దీర్ఘకాలం పాటు ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల వయోపరిమితి దాటిపోయి, తాము ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించలేకపోయామని ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎలాంటి స్థిరమైన ఉపాధి లేక, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి, కుటుంబాలను పోషించుకోవడానికి చిన్నచిన్న పనులు చేసుకుంటూ బతుకుతున్నామని వివరించారు. అధికారంలోకి రాగానే ఉద్యమకారులను ఆదుకుంటామని ఇచ్చిన హామీని నమ్మి, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తామంతా ఎంతో శ్రమించామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.
నామినేటెడ్ పోస్టుల్లో 'ఉద్యమ' కోటా ఇవ్వాలి.
ప్రస్తుతం కేసముద్రంలో ఖాళీగా ఉన్న కీలక నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారుకోరారు.కేసముద్రం మున్సిపాలిటీ ఖాళీలుకేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులువీటి లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసేటప్పుడు, ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని వారు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూనాయక్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధానకార్యదర్శి షేక్ ఖాదర్,తెలంగాణ విద్యార్థి, యువజన జేఏసీ పూర్వఅధ్యక్షులు దండు శ్రీను తదితరులు పాల్గొని ఉద్యమకారుల డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు మేడారం ముస్తాబు

■ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి.
■ మేడారం ఆలయ తుది దశ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.
■ సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ఒంటరి, వితంతు మహిళల పింఛన్లకు శ్రీకారం.
■ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మేడారం ప్రాంతాన్ని ముస్తాబు చేయాలని, ఘన స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ఒంటరి, వితంతు మహిళల పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇప్పటికే రెండుసార్లు మేడారం ప్రాంగణానికి వచ్చి శ్రీ సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపారని తెలిపారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చి పనులకు శ్రీకారం చుట్టడంతో పాటు మహాజాతరకు ముందు కుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలో బస చేసి, ములుగు జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించారని తెలిపారు.
ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి మరోసారి మేడారానికి వస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి,భవిష్యత్తులో చేపట్టాల్సిన విస్తరణ, అభివృద్ధి పనులపై సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇవ్వనున్నారని చెప్పారు.ముఖ్యమంత్రి ఆలోచనలు, మార్గదర్శకత్వానికి అనుగుణంగా మేడారాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.మేడారానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులకు ములుగు జిల్లా, నియోజకవర్గ ప్రజల తరఫున పేరుపేరునా స్వాగతం పలుకుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి మేడారం ఆలయ ప్రాంగణంలో పర్యటించనున్న నేపథ్యంలో భక్తులు, స్థానిక ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు.వనదేవతలను దర్శించుకున్న అనంతరం శ్రీ సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించాలనే లక్ష్యంతో సంతృప్తి స్థాయిలో పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించి, అర్హులను గుర్తించి పింఛన్లు అందించాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన అని తెలిపారు. సమ్మక్క--సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రతి మహిళ సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని వారి సన్నిధి నుంచే ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఏ.ఎస్.పి మనన్ భట్, జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, గుత్తేదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరీక్షలతో పాటు ఉచిత మందుల పంపిణీ

● అమీనాబాద్,మోడల్ స్కూల్‌తో పాటు ఉప్పరపల్లి, అక్కల్ చెడ గ్రామాలలో మెడికల్ క్యాంపులు



**చెన్నారావుపేట ఆగస్టు 13 ప్రజావాణి** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అమీనాబాద్ లోని మోడల్ స్కూల్‌తో పాటు ఉప్పరపల్లి, అక్కల్ చెడ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ... విద్యార్థులకు, గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమను పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పాఠశాల, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండాలంటే ఇళ్ల చుట్టూ మురికి నీరు, చెత్త చెదారం నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమల వేధింపుల నుంచి రక్షణ పొందేందుకు ప్రతీ ఒక్కరూ రాత్రివేళల్లో దోమతెరలను తప్పనిసరిగా వాడాలని తెలిపారు.?ఈ వైద్య శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న పలువురు బాధితులకు రక్త పరీక్షలు చేసి తగిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిట్టి జ్యోతి, సిహెచ్ఓ భద్రయ్య, ఎంఎల్ హెచ్‌పీలు డాక్టర్ వినోద్ కుమార్, యమున, హెల్త్ సూపర్ వైజర్లు కీర్యా, సువార్త, హెల్త్ అసిస్టెంట్లు లింగమూర్తి, వెంకటరెడ్డి, సురేందర్, ఏఎన్ఎంలు రమ, పుష్పలీలా, మంజుల మరియు ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం, ఆగస్టు 14, 2026

మన ప్రజావాణి తెలుగు డైలీ



# వరంగల్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొండా కరుణాకర్

- హోరాహోరీగా సాగిన TGPOA ఎన్నికలు.. 2026.. ఘన విజయం సాధించిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్
- ఎన్నికల నోడల్ అధి కారిగా అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్‌రావు.. పర్యవేక్షణలో ముగిసిన ఎన్నికల ప్రక్రియ





**వరంగల్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ అసోసియేషన్ (TGPOA) ఎన్నికలు గురువారం ఉత్కంఠభరితం గా, హోరాహోరీగా జరిగాయి. కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు. ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కొండా కరుణాకర్ (గ్రాజ-1233) పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. 2009 బ్యాచ్‌కు చెందిన కరుణాకర్ అధ్యక్ష పదవికి పోటీ చేసి సహచర పోలీసుల మద్దతుతో విజయం సాధించారు.

నోడల్ అధికారిగా ఆర్. ప్రభాకర్‌రావు

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన టి జి పి ఓ ఏ ఎలక్షన్--2026కు అదనపు డీసీపీ (అడ్మిన్) ఆర్. ప్రభాకర్‌రావు నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏడీసీపీ, సీఏఆర్ (వరంగల్) వి. శ్రీనివాస్, ఏసీపీ క్రైమ్స్ పి. సదయ్య, ఏసీపీ హెచ్‌జీస్ కె. నాగయ్యలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఎన్నికల అనంతరం నూతన

ఉపాధ్యక్షులు: బి.సతీష్ (ఆర్ ఐవెల్ఫేర్)

బి .శరత్ కుమార్ (ఆర్ ఎస్ ఐ)

సెక్రటరీగా :ఈ వీరభద్రరావు (ఎస్సై దామెర), ట్రెజరర్‌గా :బోజ్జ నరేశ్ (పాలకుర్తి), జాయింట్ సెక్రటరీగా: టీ. నరేశ్ (కాజీపేట) ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా పి. సర్వేశ్ (రాయపర్తి), ఎం.డి. తజుద్దీన్ (హనుమకొండ ట్రాఫిక్), నంపల్లి ప్రవీణ్ (సుబేదారి) ఎన్నికయ్యారు. విమెన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా ఎం. తులసి (కాజీపేట) ఎన్నిక కాగా, కో-ఆప్షన్ సభ్యులుగా ఆర్. సతీష్ (శాయంపేట), శోభారాణి (కాజీపేట ట్రాఫిక్) ఎంపికయ్యారు.

సహచరుల అభినందనలు

అధ్యక్షుడిగా ఎన్నికైన కొండా కరుణాకర్‌కు సహచర పోలీసు సిబ్బంది, అధికారులు అభినందనలు తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, సమస్యల పరిష్కారం, అసోసియేషన్ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన నోడల్ అధికారి ఆర్. ప్రభాకర్‌రావు, ఎన్నికల పర్యవేక్షణలో భాగస్వాములైన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# హైవే రోడ్డు పక్కన ఉన్న మురికి కాల్వకు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:**-ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హైవే రోడ్డుపై గురువారం మధ్యాహ్నం ప్రమాదం తప్పింది. ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌కు సుమారు 200 గజాల దూరంలో వాసు మీ సేవా కేంద్రం సమీపంలోని మురికి కాల్వలోకి ఓ బైక్ అదుపుతప్పి పడిపోయింది. బైక్ అదుపుతప్పి మురికి కాల్వలో పడటంతో వాహనదారులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో పెద్ద ప్రమాదం జరగకుండా తప్పింది. ఇదే ప్రాంతంలో గతంలో కూడా ఓ బైక్ అదుపుతప్పి కాల్వలో పడిన ఘటన జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. హైవే రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ మురికి కాల్వకు ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం కాల్వపై బండలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట కప్పు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, సంబంధిత అధికారులు ఈ సమస్యను వెంటనే పరిశీలించి, కాల్వకు రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని ఎల్కతుర్తి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి



**చిన్నశంకరంపేట, ఆగస్టు13, మన ప్రజావాణి:** శంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గిరికల సత్యనారాయణ మాతృమూర్తి నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి స్థానిక నాయకుల ద్వారా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ. 5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, సంద్ర పోచయ్య, బందెల ప్రకాశం, బాలయ్య, రవి నల్ల, శ్రీనివాస్, కర్రి రాజు, సంద్రు శ్రీనివాస్, కిషన్ తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం

- మహిళా శక్తిని వ్యాపార శక్తిగా మార్చడమే లక్ష్యం.
- స్వయం సహా యక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి.
- మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.
- ములుగు పర్యాటక సంపద మహిళల ఆర్థికాభివృద్ధికి అవకాశాల గని.
- మహిళా వ్యాపారాలకు కొత్త దిశగా 'ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్.
- రాష్ట్ర పంచాయతీరాజ్, శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):**-మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం సహాయక సంఘాల సభ్యులను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని,మహిళలు ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉపాధి కల్పించే ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మహిళా వ్యాపారాలకు కొత్త దిశగా ఇంక్యుబేటర్ కార్యక్రమం నూతన వేదికగా మారుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ తెలంగాణ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ హైదరాబాద్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ అవగాహన, ప్రణాళిక కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను గుర్తించి, వాటిని మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, ఆర్థిక సహకారం అందించాలని ప్రధాన ఉద్దేశంతో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 మహిళా ఆధారిత వ్యాపారాలను గుర్తించి, వాటి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా మహిళలను విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలకు వ్యాపార విస్తరణ, మార్కెటింగ్, యంత్రాలు, పరికరాలు, ముడిసరుకు తదితర అవసరాల కోసం రూ.లక్ష నుంచి రూ.15 లక్షల వరకు గ్రాంట్ పొందే అవకాశంతో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ తెలంగాణ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ హైదరాబాద్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సహకారంతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబాలు బాగుంటే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల సామర్థ్యంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అపారమైన నమ్మకం ఉందని, అందుకే మహిళా సంఘాలకు వివిధ వ్యాపార, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారిని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. వడ్డీలేని రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలపై వడ్డీని ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తోందని, ములుగు జిల్లాలో ఇప్పటివరకు సుమారు రూ.13 కోట్ల వడ్డీ మొత్తాన్ని మహిళలకు తిరిగి చెల్లించినట్లు వెల్లడించారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు మండల సమాఖ్యలకు బస్సులను అందించి ఆదాయ మార్గాలను సృష్టిస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ఒంటరి, వితంతు మహిళలకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ఆగస్టు 16వ తేదీన శ్రీ సమ్మక్క--సారలమ్మ సన్నిధి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారిని గుర్తించి ఆగస్టు 31వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల కోసం పోరాడి వనదేవతలుగా కొలువుదీరిన సమ్మక్క--సారలమ్మ మహిళలందరికీ గొప్ప స్ఫూర్తి అని పేర్కొన్నారు. మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సొంత వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని, తద్వారా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. బిట్స్ పిలానీ సహకారంతో అందించే శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మండలం నుంచి వ్యాపారం పట్ల ఆసక్తి, వినూత్న ఆలోచనలు కలిగిన మహిళలను గుర్తించి శిక్షణకు ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న వ్యాపారంతో ప్రారంభించి సరైన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలను అందిపుచ్చుకుంటే మహిళలు విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగవచ్చని అన్నారు. ములుగు జిల్లాలోని అపారమైన ప్రకృతి, పర్యాటక సంపదను మహిళల ఆర్థికాభివృద్ధికి అనుసంధానం చేయాలని మంత్రి సూచించారు. మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ, రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు, బొగత జలపాతం, గోదావరి తీరం, దట్టమైన అడవులతో జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్లు, మొబైల్ టిఫిన్ కేంద్రాలు, స్థానిక ఆహార ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానికంగా లభించే ఇప్పపువ్వు, అరటి, మిరప తదితర ఉత్పత్తులకు విలువ జోడించి ప్యాకేజింగ్, మార్కెటింగ్ చేయడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందని తెలిపారు. మహిళా సంఘాల విజయగాథలు ఇతర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ప్రత్యేక మాసపత్రికను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. చిన్న స్థాయి నుంచి వ్యాపారవేత్తలుగా ఎదిగిన మహిళలు చేపట్టిన వ్యాపారాలు, సాధించిన విజయాలను అందులో ప్రచురిస్తామని చెప్పారు. గ్రామ,మండల స్థాయిలో విజయవంతమైన మహిళా వ్యాపారవేత్తల ను గుర్తించి వారి విజయగాథలను సెర్ప్‌కు పంపించాలని, ఫొటోలు, కథనాలు, వీడియోల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు చేరవేయాలని అధికారులకు సూచించారు. ములుగు జిల్లా భవిష్యత్తులో ప్రధాన పర్యాటక, విద్యా, వైద్య కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, సమ్మక్క--సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయం వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలతో జిల్లాలో వ్యాపార అవకాశాలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. ఈ అవకాశాలను మహిళా సంఘాలు అందిపుచ్చుకునేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సుమారు రూ.1 కోటి 50 లక్షల తో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా వ్యాపారవేత్తలుగా, మరికొందరికి ఉపాధి కల్పించే శక్తిగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఆర్డీఓ రవీందర్, బిట్స్ పిలానీ ఇంక్యుబేటర్ ప్రోగ్రామ్ ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కృష్ణ,జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. అనూష, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...!

- పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు చే త్రివర్ణపతాకావిష్కరణ.




**//వేములవాడ// ఆగస్టు - 13 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. తేదీ: 15-08-2026, శనివారం ఉదయం 9:50 గంటలకు ఉప్పు గడ్డ వీధిలోని సంఘం భవనం. పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్ కోరారు. కార్యక్రమం అనంతరం స్వీట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు.

# నెరవేరిన సొంతింటి కల

- ఇందిరమ్మ గృహప్రవేశంలో మాజీ ఎంపీపీ వీరారెడ్డి



**చెన్నారావుపేట ఆగస్టు 13 ప్రజావాణి** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో జరుపుల అఖిల-సురేష్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాగా గురువారం నిర్వహించిన గృహ ప్రవేశంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల సహకారంతో తమ సొంతింటి కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బాలు నాయక్, సొసైటీ డైరెక్టర్ రవి, కిషన్, ప్రవీణ్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**మెదక్, ఆగస్టు 13:** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు వికసిత భారత్ లక్ష్యంగా మెదక్ జిల్లా కేంద్రంలో గురువారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం పరిణిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించాలనే ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ప్రాంతాలు, మతాలు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని, దేశ ఐక్యతను పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాల ప్రదర్శనతో దేశభక్తి వాతావరణం నెలకొంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చిన్నమైన శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, నిజాంపేట మాజీ జెడ్పీటీసీ పంజాబీ చెయ్, హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ శంకర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయని ప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్ పాల్గొన్నారు. అలాగే మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు వెల్మకొండ రాజేందర్, జిల్లా కార్యదర్శి సాధు అశోక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, బట్ల జనార్ధన్, పట్లోళ్ల మల్లిక, జ్ఞానసింగ్, హర్ ఘర్ తిరంగా కో-కన్వీనర్లు రాజేశ్వరి, సాయి సన్నీ, మెదక్ కౌన్సిలర్లు అఖిల, భారత్, పప్పా, రాజమణి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు మెదక్ జిల్లాలోని వివిధ మండలా ఓల బీజేపీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రతి కుటుంబానికి చేరవేయాలని నాయకులు కోరారు. దేశ ప్రగతి, ఐక్యత, సమగ్రత కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఎస్సై కరుణాకర్ ను సన్మానించిన ఆర్ఎంపీల సంఘం



**ప్రజావాణి, నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై గంగారపు కరుణాకర్ ను ఆర్ఎంపీల మండల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై కి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్టానికి లోబడి తమ సేవలను ప్రజలకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షులు ఎస్కే జాఫ్రా పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదూరి కళాధర్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు యాకయ్య, మండల నాయకులు వెంకటేశ్వర్లు,నాగేష్,బొల్లు మురళి కృష్ణ యాదవ్, ఎల్లయ్య,రమణయ్య,సంపత్,పండరి పాల్గొన్నారు.

# ప్రభుత్వం కంప్యూటర్లకే రక్షణ కరువు..

- కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలి...
- 98 గజాలస్థలం 753 గజాలుగా మారిన రికార్డులు..
- సెలవు దినాన (సెకండ్ శనివారం) ఆన్లైన్లో మార్పులు ..






**చిలుకూరు ఆగస్టు13(ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం కొండాపురం గ్రామంలో ఉన్న ఒక వీధి కోసం స్థానికుల ఆందోళన చేపట్టారు. ఏకంగా 98 గజాలు ఉన్న స్థలాన్ని 753 గజాలుగా మార్చారు.. దీనిపై ఎంపీఓ ని వివరణ కోరగా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు.. గ్రామ కార్యదర్శి నాకు తెలియకుండా 600 గజాలు ఎక్కువ ఎలా ఎక్కింది అని ఆశ్చర్యపోయాడు.. సైట్ ఓటిపి నాకు మాత్రమే వస్తుందని దీనిని ఎవరు చేశారో ఎలా చేశారు నాకు తెలియదని తెలిపారు .దీనిపై పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.. 30 ఏళ్ల నుంచి నడుస్తున్న తమ వీధిని కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని స్థానికుల ఆరోపణ చేశారు. దీనిపై... 27 / 2 / 2023 సంవత్సరంలో కేసు నమోదు చేసి ఆ కేసు కోర్టు పరిధిలో ఉండగానే రికార్డులు మారచ్చటం ఎలా సాధ్యమని అన్నారు వారికి ఉన్న 98 గజాల ఇంటి స్థలాన్ని సైతం రికార్డ్ లలో 753 గజాలుగా మార్చుకొని రోడ్డుని కబ్జా చేయాలని చూస్తున్నారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కంఠం రోడ్డు కోసం ప్రశ్నించిన వారిపై కబ్జాదారులు బూతులు మాట్లాడుతూ.. ఘర్షణకు దిగుతున్నారని వాపోయారు.. వెంటనే కబ్జా దారులపై చర్యలు తీసుకొని తమకు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని. సంబంధిత అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి తమకు న్యాయం చేయాలని మీడియా ముందు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అంతర్గత పంటలను రైతులు అలవాటు చేసుకోవాలి

- డి ఎల్ పి ఓ పార్థసారథి



**గరిడేపల్లి ఆగస్టు 13 (ప్రజావాణి)** ఈరోజు రాయిని గూడెం రెవెన్యూ పరిధిలో మంగాపురం శివారులో విచ్చేసిన డి ఎల్ పి ఓ మండల స్పెషల్ ఆఫీసర్ పార్థసారధి గారు ఆరుతడి పంటల గురించి రైతులకి వివరణ ఇచ్చారు రైతులు అంతర్గత పంటలు వేసుకోవాలి ప్రభుత్వానికి రైతులు సపోర్ట్ చేయాలనే ఆలోచనతో డి ఎల్ పి ఓ గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండు రామంజి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు చంబయ్య మంగాపురం కార్యదర్శి సుమిత్ర మంగాపురం సర్పంచ్ బత్తి అంజయ్య వెంకటేశ్వర్లు సత్యం సమబావన సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు

# డ్యాగల శ్రీనివాస్ కు నాయకుల పరామర్శ



**చెన్నారావుపేట ఆగస్ట్ 13 ప్రజావాణి :** బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌ను పలువురు ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఇటీవల అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో ఆయన కాలు ఫ్రాక్చర్ అవడంతో, నర్సంపేటలోని ఆయన స్వగృహంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా బద్రు, రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సంఘం రమేష్‌లు నేరుగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.ద

# భువనగిరిలో హుషారు పిట్టల సినిమా ప్రీమియర్ షో....

- హాజరైన నూతన నటీనటులు.







**ఆగస్టు 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి.** హుషారు పుట్టల సినిమా ప్రీమియర్ షోకు హాజరైన తారాగణం సాంకేతిక వర్గం పట్టణంలోని స్థానిక వసుంధర థియేటర్లో గురువారం రోజు సందడి చేశారు. వాసవి గణేషన్ అన్ను తోలఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ యూత్ ఫుల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషన్ ఎంటర్ టైనర్ సినిమా ఈనెల 15 స్వాతంత్ర దినోత్సవం రోజు 20 థియేటర్లలో విడుదల కాబోతుందని ఆ చిత్ర నిర్మాత కే వెంకట్ యాదవ్ విలేకరులకు తెలిపారు. ఈ చిత్రానికి కథ స్క్రీన్ పై దర్శకత్వం భిక్షు దర్శకత్వం వహించగా సంగీతం చరణ్ అర్జున్ ఫణిరెడ్డి ఎడిటర్ మార్తాండ్ కె వెంకట్ వ్యవహరించినట్లు తెలిపారు. చిత్ర హీరో అన్ను తోరఫ మాట్లాడుతూ తనకు ఇది మొదటి సినిమా అయినప్పటికీ చిత్ర దర్శక నిర్మాతలు తనపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు ఎంతో కష్టపడి నటించానని తెలిపారు. ఈ సినిమాలో హీరో హీరోయిన్ తప్ప నటించిన తారాగణం , చిత్ర సాంకేతిక బృందం అంతా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వారే కావడం గమనార్హం. విచిత్రానికి మూడు కోట్ల బడ్జెట్తో 45 రోజులలో చిత్రీకరించమని చిత్ర నిర్మాత తెలిపారు.

# టీజీపీఓఏ ఎన్నికల్లో దామెర ఎస్సై వీరభద్రరావుకు కార్యదర్శి పదవి

- పోలీసు సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా.. వీరభద్రరావు





**వరంగల్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన టీజీపీఓఏ ( ఎన్నికలు--2026)లో దామెర పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వీరభద్రరావు కార్యదర్శి పదవికి ఎన్నిక కావడం అభినందనీయమని సహచర పోలీసు సిబ్బంది పేర్కొన్నారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకుని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**కార్యదర్శిగా వీరభద్రరావు ఎన్నిక**

దామెర ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వీరభద్రరావు పోలీస్ అసోసియేషన్ కార్యదర్శి పదవికి పోటీ చేసి విజయం సాధించారు. పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు కలిగి ఉండటం, వారి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండటం ఆయన విజయానికి దోహదపడిందని సహచరులు తెలిపారు. కార్యదర్శిగా ఎన్నికైన వీరభద్రరావుకు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

**ప్రశాంతంగా.. పారదర్శకంగా ఎన్నికలు**

వరంగల్ కమిషనరేట్ పరిధిలో జరిగిన టీజీపీఓఏ ఎలక్షన్స్--2026కు అదనపు డీసీపీ (అడ్మిన్) ఆర్. ప్రభాకర్‌రావు నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏడీసీపీ, సీఏఆర్ వి. శ్రీనివాస్, ఏసీపీ క్రైమ్స్ పి. సదయ్య, ఏసీపీ హెచ్‌జీస్ కె. నాగయ్యలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. నోడల్ అధికారి ఆర్. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

**నూతన కార్యవర్గానికి అభినందనలు**

ఎన్నికల్లో అధ్యక్షుడిగా కొండా కరుణాకర్ (రాజ-1233) విజయం సాధించగా, కార్యదర్శిగా దామెర ఎస్సై వీరభద్రరావు ఎన్నిక కావడంతో సహచరుల్లో హర్షం వ్యక్తమైంది. నూతన కార్యవర్గం పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. కార్యదర్శిగా ఎన్నికైన వీరభద్రరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ ద్వారా పోలీసు సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం...

- చెట్టు కొమ్మ కూలి విద్యార్థి మృతి..ముగ్గురు విద్యార్థులకు గాయాలు.
- మృతి చెందిన విద్యార్థిని హలిమా కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం.
- గాయపడిన విద్యార్థులకు 5000 చొప్పున ఆర్థిక సాయం.
- గాయపడిన విద్యార్థులను పరామర్శించిన విప్ ఐలయ్య.
- ఆర్థిక సహాయం అందజేసిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.







**ఆగస్టు 13 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బాగాయత్ పాఠశాల ఆవరణలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆడు కుంటుండగా ఆవరణలోని భారీ వేపచెట్టు కొమ్మ ఒక్కసారిగా విద్యార్థులపై కూలిపోయింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స నిమిత్తం వివిధ ఆసుపత్రు లకు తరలించారు. ఈ ఘటనలో హలిమా అనే మూడవ తరగతి విద్యార్థిని హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందింది. ఘటన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య బీబీనగర్ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. మృతి చెందిన విద్యార్థిని హలిమా కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.గాయపడిన పలువురు విద్యార్థులకు చికిత్స నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థు లపై చెట్టు కొమ్మ కూలి ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన హలిమా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్ కుమార్ , పోతంశెట్టి వెంకటేశ్వర్లు జాంగిర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ఆహార పదార్థాలను పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 13 (ప్రజావాణి న్యూస్)** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెట్టే ఫుడ్ కు సంబంధించిన ఆహార పదార్థాలను కిచెన్ లో వంటచేసే సామాగ్రిని డైనింగ్ హాల్ ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరిగంటి ఆనంద్, శారద భారతి లు కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ పాఠశాలలు 2500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు వారికి సంబంధించిన ఆహారం పెట్టే విషయంలో ఆహార భద్రత చట్టంలో ఉన్న మెనూ ప్రకారం విద్యార్థులకు టిఫిన్ కానీ భోజనం కానీ పెట్టడం లేదు అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ పెట్టాలి కానీ రైస్ తో చేసిన ఆహారం పెడుతున్నారని కమిటీ సభ్యులు ఆగ్రహంవ్యక్తం చేశారు. తెలంగాణ పబ్లిక్ పాఠశాల విద్యార్థులకు వండి పెట్టే ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నాయి కానీ మెనూ ప్రకారం పెట్టడం లేదు అన్నారు. ప్రతి నెలకోసారి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయడానికి వైద్య అధికారిని నియమించాలని లేకపోతే 2500 మంది విద్యార్థులకు అన్యాయం చేసిన వాళ్ళం అవుతామని విద్యార్థుల కు పెట్టే ఆహారం నాణ్యత లేకపోయినా మెను ప్రకారం ఆహారం పెట్టకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ఫుడ్ విషయంలో అన్నిరకాల చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తామని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన ఫుడ్ సెక్యూరిటీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు అంగన్వాడి కేంద్రాలలో సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆరుట్ల గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకంరాజుముదిరాజ్, తహసిల్దార్ వెంకట ప్రసాద్ రావు, ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్, జిపిఓ సువాసిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు పాపిరెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు లాలగారి మన్నెమ్మ, వైఎస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, ప్రజాగలం దామెర భూపాల్, లాలగారి జంగయ్య, పార్వతమ్మ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ధైర్యసాహసాలు..

- బాలిక ప్రాణాలు కాపాడిన యువకులకు సన్మానం




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 13, ప్రజావాణి:** బొక్కలవాగులో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతున్న బాలికను ప్రాణాలకు తెగించి రక్షించిన బోయినిపేటకు చెందిన అంకం శేఖర్, ఆకుల అరవింద్‌లను గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ అభినందించి సన్మానించారు.మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలవాగు వద్ద బోయినిపేటకు చెందిన పర్వవేన రాజు తన కుమార్తె అలేఖ్యతో కలిసి గొర్రెల మందను వాగు దాటిస్తుండగా ప్రమాదవశాత్తు నీటి ప్రవాహంలో జారిపడ్డాడు. తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించిన అలేఖ్య కూడా నీటిలో మునిగిపోతూ కేకలు వేయడంతో అటుగా వెళ్తున్న అంకం శేఖర్ వెంటనే నీటిలోకి దిగి బాలికను సురక్షితంగా బయటకు తీసుకొచ్చాడు.అప్పటికే స్పృహ కోల్పోయిన అలేఖ్యకు శేఖర్, అరవింద్ కలిసి ప్రథమ చికిత్స అందించి స్పృహలోకి తీసుకువచ్చారు. అనంతరం ఆమె తండ్రి కూడా నీటిలో మునిగిపోయినట్లు తెలియడంతో ఇద్దరూ వాగులోకి దిగి రాజును బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.బాలిక ప్రాణాలను కాపాడటంతో పాటు ఆమె తండ్రిని రక్షించేందుకు చేసిన ప్రయత్నాలను ఏసీపీ ఎం.రమేష్ అభినందించారు. మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్ఐ సాగర్ సమక్షంలో శేఖర్, అరవింద్‌లను శాలువాలతో సత్కరించారు. ఆపద సమయంలో సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాలను కాపాడిన వారి ధైర్యసాహసాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని ఏసీపీ పేర్కొన్నారు.

శుక్రవారం, ఆగస్టు 14, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# గోవింద్‌పేట్ బ్రిడ్జి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగి ఉన్న టూరిస్ట్ బస్సును ఢీకొన్న లారీ -- ఇద్దరు మహిళలు దుర్మరణం, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- సంఘటన స్థలానికి పర్యవేక్షణ చేసిన పోలీస్ కమీషనర్








**ఆర్మూర్ టౌన్ ఆగస్టు 13(మన సమగ్ర ప్రజావాణి):**తీర్థయాత్రకు బయలుదేరిన భక్తులకు ఆర్మూర్ మండల పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. జాతీయ రహదారిపై టైర్ పంచర్ కావడంతో ఆగి ఉన్న టూరిస్ట్ బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ ప్రాంతానికి చెందిన భక్తులు హైదరాబాద్‌లోని చిన్న జీయర్ స్వామి దర్శనం కోసం రెండు టూరిస్ట్ బస్సుల్లో తీర్థయాత్రకు బయలుదేరారు. ఆర్మూర్ మండల పరిధిలోని గోవింద్‌పేట్ బ్రిడ్జి సమీపానికి చేరుకున్న సమయంలో ముందుగా వెళ్తున్న టూరిస్ట్ బస్సు ౦+ 01 ౦ 1864 టైర్ పంచర్ కావడంతో రెండు+ 21 ౦ 2172 బస్సులను జాతీయ రహదారిపై నిలిపివేశారు. టైర్ పంచర్ కావడంతో బస్సులోని కొంతమంది ప్రయాణికులు కిందికి దిగి, రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌పై కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇదే సమయంలో వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న లారీ +౨ 27 ౦ఖీ 7482 డ్రైవర్ ఆగి ఉన్న టూరిస్ట్ బస్సును సకాలంలో గుర్తించకపోవడంతో బస్సును బలంగా ఢీకొట్టాడు. లారీ ఢీకొట్టడంతో ఆగి ఉన్న టూరిస్ట్ బస్సు ముందుకు కదిలి, డివైడర్ ప్రాంతంలో కూర్చున్న ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో సుజాత ( 54 ), మాధవి ( 47 ) అనే ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు ప్రయాణికులు సునీత, చిటక్క లకు తీవ్రంగా గాయపడటంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న ఇతర ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్**

ఘటన సమాచారం అందుకున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, వాహనాలు ఏ విధంగా నిలిపి ఉన్నాయనే అంశాలతో పాటు లారీ ఢీకొన్న తీరును అధికారులు కమిషనర్‌కు వివరించారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన విధానం తదితర అంశాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు అవసరం జాతీయ రహదారులపై వాహనాలు టైర్ పంచర్ కావడం, సాంకేతిక లోపాలు ఏర్పడటం వంటి సందర్భాల్లో వాహనాలను రహదారిపై నిలిపినప్పుడు అత్యంత జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా వాహనంలోని ప్రయాణికులు రహదారిపైకి వచ్చి డివైడర్లు లేదా రహదారి పక్కన కూర్చోవడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. వాహనం ఆగిపోయిన వెంటనే ప్రమాద హెచ్చరిక లైట్లు ఆన్ చేయడంతో పాటు, తగిన దూరంలో రిఫ్లెక్టివ్ వార్నింగ్ ట్రయాంగిల్స్ లేదా ఇతర హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులు కూడా రహదారిపై కాకుండా సురక్షితమైన ప్రదేశంలో ఉండాలని పోలీసులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించి లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం తదితర అంశాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్హెచ్ఓ శ్రీ సత్యనారాయణ ఆర్మూర్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాహుల్ కుమార్, ఆర్మూర్, జక్రాన్ పల్లి, బాల్కొండ ఎస్సైలు మరియు అసిస్టెంట్ ఎం.వి.ఐ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కర్ణవేద మహోత్సవంలో పాల్గొన్న జక్కా అశోక్



**చెన్నారావుపేట ఆగస్టు 13 ప్రజావాణి** మండలంలోని జల్లి తండాలో గురువారం నిర్వహించిన జరుపుల అఖిల-సురేష్ దంపతుల చిన్నారి పుత్రిక కర్ణవేద (చెవులు కుట్టుట) మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి చెన్నారావుపేట మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, జల్లి సర్పంచ్ యాట సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పాపకు ఆయురారోగ్యాలు, మంచి భవిష్యత్తు కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జరుపుల మంగమ్మ, బాలుతో పాటు బిఆర్ఎస్ యువ నాయకుడు కొర్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామ స్వామి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా మరింగంటి శరత్చంద్రకుమార్

**చిలుకూరు ఆగస్టు13 (ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి నూతన కార్యనిర్వహణ అధికారిగా మరింగంటి శరత్చంద్రకుమార్ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించినారు. ఇక్కడ పని చేసినటువంటి ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి ఇప్పటి వరకు ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మాజీ చైర్మన్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# చేనేత, జౌళిశాఖ ఏడీకి ఆర్మూర్ పట్టు చేనేత సంఘం వినతి





**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 13(మన సమగ్ర ప్రజావాణి):-**సిద్దిపేటలోని చేనేత మరియు జౌళిశాఖ కార్యాలయంలో గురువారం బిచ్చప్ప ఏడీ ని కలిసి ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘం పాలకవర్గం సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గంగా మోహన్ చక్రు మాట్లాడుతూ ఆర్మూర్ పట్టు చేనేత కార్మికులకు ఐడి కార్డులు లేనందున ఐడి కార్డులు ఇచ్చి చేయూత పథకం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే చేనేత కార్మికుల పెన్షన్ ఇప్పించేందుకు సహకరించాలని మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పట్టు చేనేత కార్మికులకు అందేలా చూడాలని చేనేత మరియు జౌళి శాఖ ఏడీ బిచ్చప్ప కీ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. అంతకుముందు ఆర్మూర్ పట్టు చేనేత సహకారం సంఘం పాలకవర్గం చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో ఏడి మరియు ఇతర అధికారులకు పట్టు శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టు చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు షికారి శ్రీనివాస్, డైరెక్టర్లు పడాల్ నరేందర్, పడాల్ గణేష్, పొహార్ శైలేష్, ఖాందేష్ సత్యనారాయణ, ఆఫీసు ఇంచార్జ్ కర్తన్ గణేశ్యాం పాల్గొన్నారు.

# యూరియా యాప్ రద్దు చేయాలని రోడ్డెక్కిన రైతన్నలు

- మెదక్-చేగుంట రహదారిపై రైతుల ధర్నా
- యాప్ రద్దు చేసి పాత పద్ధతిలో యూరియా అందించాలని రైతుల డిమాండ్
- రైతులను ఆందోళనను సముదాయించిన మెదక్ డిఎస్పి: నరేందర్ గౌడ్






**చిన్నశంకరంపేట,ఆగస్ట్13, మన ప్రజావాణి:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా బుకింగ్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి చౌరస్తాలోని మెదక్ చేగుంట ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులు రాస్తారోకోలో పాల్గొన్నారు.చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి చౌరస్తాలోని రామలింగేశ్వర ఫర్టిలైజర్ దుకాణానికి యూరియా వచ్చిందన్న విషయాన్ని తెలుసుకొని మండలంలోని వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకుంటేనే యూరియాను ఇస్తామని దుకాణం నిర్వాహకులు తెలపడంతో అగ్రహించిన రైతులు మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. యూరియా బుకింగ్ యాప్ ను రద్దుచేసి పాత పద్ధతి ద్వారానే యూరియాను అందించాలని రైతులు డిమాండ్ చేశారు. యూరియా కోసం పని బాటా విడిచి దుకాణాల చుట్టూ తిరగవలసిన దుస్థితి నెలకొందన్నారు. బుకింగ్ యాప్ తో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాయంలో యూరియాకు ఎలాంటి కొరత లేకుండా రైతులకు అందించారని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. యూరియా యాప్ ను రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. మెదక్ నుండి చేగుంట వైపు వెళుతున్న తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ రైతులను సముదాయించారు.రైతులకు సరిపడే యూరియా ను తెప్పించాలని రైతులు డిమాండ్ చేశారు డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ఏవో లక్ష్మీ ప్రవీణ్, తాసిల్దార్ మాలతీలకు ఫోన్ చేసి సంఘటన స్థలానికి రప్పించారు. వారు రైతులను సముదాయించి రైతులకు సరిపడా యూరియాను తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. రాస్తారోకోతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంషేట్పల్లి ప్రాథమిక పాఠశాలలో హర్ ఘర్ త్రివర్ణ పతాకం!కార్యక్రమం

- ఇంటింటా నువ్వుల పతాకం ఎగరవేదం.

**నసురుల్లాబాద్ ఆగస్టు 13 (ప్రజావాణి )** నస్రుల్లాబాద్ మండల పరిధిలో కంసెట్పల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఘర్ ఘర్ తిరం గా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. గురువారము భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి భారతీయ పౌరులు ముందస్తుగా జాతీయ పథకాన్ని ఇంటింటా మువ్వన్నెల పథకం ఎగరవేదం.. ప్రతి మనసులో త్రివర్ణ పథకం ప్రతిష్టించుకుందాం. భారత్ మాతాకీ జై వందేమాతరం అని మూడుసార్ల ఆయన అన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ సున్నం సాయిలు. బిజెపి సీనియర్ నాయకులు. ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు. విద్యార్థులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# అటవీ అమరుడికి కన్నీటి నివాళి

- విద్యుత్ ఉచ్చులో అటవీ అమరుడు - ఎఫ్.బి.ఓ నవీన్ మృతి.
- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ కు భారీ ర్యాలీతో నివాళి.
- కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి - అటవీ సిబ్బంది డిమాండ్.





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-**విధి నిర్వహణలో విద్యుత్ ఉచ్చులో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన ఎఫ్.బి.ఓ భానోత్ నవీన్ మృతికి ములుగు జిల్లా అటవీ శాఖ సిబ్బంది కన్నీటి నివాళి అర్పించారు.పసర అటవీ శాఖ కార్యాలయంలో గురువారం రెండు నిమిషాలు మౌనం పాటించిన సిబ్బంది, అక్కడి నుండి పసర చౌరస్తా వరకు 163వ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. “అమరవీరుడు నవీన్ అమర్ రహే” అంటూ నినాదాలతో చౌరస్తా మార్మోగింది.ఈ ర్యాలీలో ఎఫ్.డి.ఓ వజ్రారెడ్డి, ఎఫ్.డి.ఓ కోట సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ... “నవీన్ వృత్తిరీత్యా అడవిలోకి వెళ్లి విధులు చేస్తుండగా, వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు కనిపించక కాలికి తగిలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఇది చాలా దారుణం” అని ఆవేదన వ్యక్తం చేశారు.వేట కోసం విద్యుత్ తీగలు అమర్చిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్, ఎక్సైజ్ శాఖల్లో విధి నిర్వహణలో మరణించిన వారికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం, అదే తరహాలో అటవీ అమరుడు ఎఫ్.బి.ఓ నవీన్ కుటుంబానికి కూడా కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ ములుగు అధ్యక్షులు మాట్లాడుతూ “అటవీ సిబ్బంది విధులతో పాటు స్వీయ రక్షణ, కుటుంబ భద్రత కూడా ప్రభుత్వ బాధ్యతే. లేకుంటే అడవులను కాపాడేది ఎవరు?” అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పసర, డబ్ల్యూ.డబ్ల్యూ.ఎల్.ఎం, టి. తాడ్వాయి, ములుగు, లింగాల రేంజ్ ల ఎఫ్.ఆర్.ఓలు, సంఘ సభ్యులు, ఎఫ్.బి.ఓలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నా గుర్తింపు రాకపోవడంపై అటవీ సిబ్బందిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# తలకు గాయమైతే నిర్లక్ష్యం వద్దు.. ప్రాణం పోవచ్చు!

- తలకు దెబ్బ.. ప్రాణం మీదకు తెచ్చింది! 14 ఏళ్ల బాలుడికి అత్యవసర శస్త్రచికిత్స..
- మృత్యువు అంచుల నుంచి బాలుడిని కాపాడిన యశోదా వైద్యులు..




**కోదాడ, ఆగస్టు 13/ ప్రజావాణి** రోడ్డు ప్రమాదంలో తలకు గాయమైనప్పుడు బయటకు గాయం కనిపించకపోయినా నిర్లక్ష్యం చేయొద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పుర్రె లోపల రక్తస్రావం జరిగి మెదడుపై ఒత్తిడి పెరిగితే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని తెలిపారు.సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన 14 ఏళ్ల మల్లెబోయిన తేజ దురాజ్‌పల్లి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి స్పృహ కోల్పోయాడు.మూర్ఛ రావడంతో మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా.. పరీక్షల్లో పుర్రె లోపల భారీగా రక్తం పేరుకుపోయి మెదడుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినట్లు వైద్యులు గుర్తించారు. మెదడు సహజ స్థానంలో నుంచి పక్కకు జరిగినట్లు నిర్ధారించారు. పక్కటెముక విరగడంతో ఊపిరితిత్తి చుట్టూ గాలి చేరినట్లు గుర్తించారు.డా. శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్యబృందం అత్యవసరంగా క్రానియోటమీ చేసి మెదడుపై ఒత్తిడి కలిగిస్తున్న రక్తాన్ని తొలగించింది. దెబ్బతిన్న పుర్రె ఎముకను టైటానియం ప్లేట్లు, స్క్రూలతో పునర్నిర్మించారు. ఊపిరితిత్తి సమస్యకు చికిత్సతో పాటు శ్వాసమార్గ నిర్వహణ కోసం ట్రాకియోస్టమీ చేశారు. న్యూరోసర్జరీ, క్రిటికల్ కేర్, కార్డియోథొరాసిక్, పీడియాట్రిక్స్ విభాగాల వైద్యులు సమన్వయంతో చికిత్స అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు.ప్రతి నిమిషం కీలకం ప్రమాదం తర్వాత స్పృహ కోల్పోవడం, మూర్ఛ, అసాధారణ మగత, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని డా. శ్రీనివాస్ బొట్ల సూచించారు. సకాలంలో పరీక్షలు, అత్యవసర న్యూరోసర్జరీ అందితే శాశ్వత మెదడు నష్టాన్ని నివారించవచ్చని యశోదా మలక్‌పేట్ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ బొట్ల (న్యూరోసర్జన్), వాసుకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రకాష్ పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం రాయికల్‌లో మండల స్థాయి ప్రజావాణి

- ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజావాణి ప్రధాన లక్ష్యం
- ఎంపీడీవో బింగి చిరంజీవి

**రాయికల్, ఆగస్టు 13 (ప్రజావాణి):**ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకొని త్వరగా పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీడీవో బింగి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు సంఖ్య 4, ప్రణాళిక శాఖ, తేదీ: 04.08.2026 మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను సంబంధిత మండల స్థాయి అధికారులకు నేరుగా తెలియజేయవచ్చని, ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను స్వీకరిస్తారని, కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# పిడిఎస్ సన్న బియ్యం అక్రమ రవాణా

● 3.20 క్వింటాళ్లు స్వాధీనం

**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 13, ప్రజావాణి:** మంథని పోలీసుల వాహన తనిఖీల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) సన్న బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఆటో పట్టుబడింది. గురువారం ఉదయం పోతారం గ్రామం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎ పి 36 వై 4336 నంబర్ గల ఆటోను అనుమానంతో ఆపి తనిఖీ చేశారు. అందులో ప్లాస్టిక్ బ్యాగుల్లో సన్న బియ్యం గుర్తించారు.ఆటో డ్రైవర్ చింతల నారాయణ (36), సుల్తానాబాద్‌కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి కిలో రూ.18 చొప్పున బియ్యం కొనుగోలు చేసి, అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు.పంచుల సమక్షంలో బియ్యాన్ని పరిశీలించగా ఎఫ్ ఆర్ కె బ్లెండింగ్ ఉండటంతో పిడిఎస్ సన్న బియ్యంగా గుర్తించారు. మొత్తం 9 బ్యాగుల్లో 3.20 క్వింటాళ్ల బియ్యం, విలువ రూ.14,668.80గా నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని మంథని ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇన్‌చార్జికి అప్పగించగా, బియ్యం తరలిస్తున్న ఆటోను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలకు అధికారులు సిద్ధమయ్యారు.

# భర్తను కొట్టిన కేసులో భార్య అరెస్ట్: ఎస్సై



**ప్రజావాణి,నెల్లికుదురు:** భర్తను గాయపరిచిన కేసులో భార్యను అరెస్టు చేయగా కోర్టు ఆదేశానుసారం జైలుకు తరలించినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుర్గాభవాని తండా గ్రామపంచాయతీ శివారు రామోజీ తండాకు చెందిన గుగులోతు వెంకన్నను ఆయన భార్య గుగులోతు బుజ్జి కర్రతో తలపై కొట్టింది. ఎడమ చేతి వేళ్లపై సైతం కొట్టడంతో గాయపడ్డాడు. భర్త వెంకన్న ఫిర్యాదు మేరకు సంబంధిత విషయంలో బుజ్జి పై కేసు నమోదు చేసి నిందితురాలు గుగులోతు జ్యోతి(బుజ్జి)ని గురువారం అరెస్టు చేసి తొర్రూరు న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

# రోడ్డుపై కుక్కల హాల్ చల్ ప్రయాణికులకు ఇబ్బందులు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో రోడ్డుపై విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాహనదారులకు రాకపోకలు సాగించే సమయంలో కుక్కలు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ప్రమాదాల భయం నెలకొంది ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు రాత్రి వేళల్లో కుక్కల గుంపులు రోడ్డుపై తిరుగుతూ వాహనదారులను వేటాడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు కుక్కల బెడదను నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు

# మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్‌కు మరోసారి అవకాశం

● పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించిన అధిష్టానం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 13 ప్రజావాణి:** మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఐలి ప్రసాద్ రెండోసారి ఎన్నికయ్యారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు ఆయనకు మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కార్యక్రమాలను ముందుండి నిర్వహిస్తూ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి ఐలి ప్రసాద్ కృషి చేశారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచి పార్టీ కోసం ఆయన చేసిన కృషిని, ప్రస్తుతం పార్టీ బలోపేతానికి అందిస్తున్న సేవలను అధిష్టానం గుర్తించి మరోసారి అవకాశం కల్పించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఐలి ప్రసాద్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరోసారి నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు చెప్పారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మంథని మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఐలి ప్రసాద్‌కు రెండోసారి మండల అధ్యక్ష బాధ్యతలు దక్కడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీది కాదు జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు దేశిని కోటి

● తీవ్రంగా ఖండిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్



**జమ్మికుంట ఆగస్టు 13 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ జావీద్ స్ట్రాంగ్ వార్నింగ్ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలిహద్దులు దాటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదుఅంటూ జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ జావీద్ కోటిని తీవ్రంగా హెచ్చరించారు ప్రజలను తప్పుదోవ పట్టించేలా లేదా రాజకీయ లబ్ధి కోసం వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వారు సూచించారుఇకపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే తగిన రీతిలో సమాధానం చెబుతామనిహెచ్చరించారుదేశిని కోటి మా ఎమ్మెల్యే గురించి మాట్లాడే స్టాయి నీకు లేదు నీ నోరు అదుపులో పెట్టుకో నువ్వు ఒక బ్రోకర్ గతంలో నువ్వు మా ఎమ్మెల్యే కాళ్ళు మొక్కి లక్షల రూపాయలు సాయం చేసిన వాళ్లనే ఇప్పుడు విమర్శించడం సిగ్గుచేటు. మళ్లీ ఇలాగే మాట్లాడితే మేము ఊరుకోం ప్రజాస్వామ్య పద్ధతిలోనే నీ మాటలకు గట్టిగా సమాధానం చెప్పినం ఇది చివరి హెచ్చరిక

# భక్తుల మనోభావాలను గౌరవించి రాజన్న దర్శనం ఇవ్వాలి

● కలెక్టర్ గరీమ అగ్రవాల్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి వినతిపత్రం.



**//వేములవాడ// ఆగస్టు - 13 (ప్రజావాణి) ఆర్. సి. ఇంచార్జ్. తాటిపల్లి నరసింహస్వామి.** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి పనుల పేరుతో గత 9 నెలలుగా భక్తులకు స్వామివారి దర్శనాన్ని పరిమితం చేయడం లేదా నిలిపివేయడం వల్ల భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి అన్నారు.పవిత్ర శ్రావణమాసం సందర్భంగా భక్తులందరికీ రాజన్న దర్శన భాగ్యం కల్పించాలని కోరుతూ బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ కి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, “గత 9 నెలలుగా రాజన్న దర్శనం కోసం ఎదురుచూస్తున్న లక్షలాది భక్తులకు ఇకపై మరింత జాప్యం చేయవద్దు. ఈ శ్రావణమాసంలోనే శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనానికి అవకాశం కల్పించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం” అని అన్నారు.ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ భక్తుల ఆధ్యాత్మిక భావోద్వేగాలు, విశ్వాసాలను దృష్టిలో ఉంచుకుని దర్శనానికి తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.”అభివృద్ధి పనులకు భక్తులు పూర్తిగా సహకరిస్తారు. అదే సమయంలో భక్తుల విశ్వాసం, ఆధ్యాత్మిక మనోభావాలను గౌరవిస్తూ దర్శన ఏర్పాట్లపై ప్రభుత్వం, ఆలయ అధికారులు తక్షణ నిర్ణయం తీసుకోవాలి” అని ఆయన డిమాండ్ చేశారు.శ్రావణమాసం అత్యంత పవిత్రమైన మాసమని, ఈ సమయంలో రాజన్నను దర్శించుకోవాలని భక్తులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాన్ని గౌరవించి వెంటనే దర్శన ఏర్పాట్లు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతకు పటాన్‌చెరు ఆదర్శం

● త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశం: కే. విరాహత్ అలీ





**పటాన్‌చెరు, ఆగస్టు 13 (ప్రజావాణి):** టీయూడబ్ల్యూజే--ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కార్యవర్గం గురువారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కే. విరాహత్ అలీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో, పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు పత్తి నరసింహ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జర్నలిస్టుల సమావేశం కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతమై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ప్రశంసించారు. సంఘం పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేలా నూతన కార్యవర్గం పనిచేస్తోందని అభినందించారు.టీయూడబ్ల్యూజే--ఐజేయూకు 75 ఏళ్ల ఘన చరిత్ర ఉందని పేర్కొన్న ఆయన, క్రమశిక్షణకు మారుపేరైన సంఘంలో ప్రతి జర్నలిస్టు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పదవి అనేది అధికారం కాదని, అది బాధ్యత మాత్రమేనని అన్నారు. అహంకారానికి దూరంగా ఉండి సేవాభావంతో పనిచేసినప్పుడే పదవికి గౌరవం లభిస్తుందని తెలిపారు.త్వరలో పటాన్‌చెరులో రాష్ట్రస్థాయి సమావేశాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అందుకు స్థానిక కార్యవర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పటాన్‌చెరుకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రాంత ప్రాముఖ్యతను మరింత పెంచేలా నూతన కార్యవర్గం పనిచేయాలని సూచించారు సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. యూనియన్ కోసం నిస్వార్థంగా కష్టపడే ప్రతి కార్యకర్తను నాయ కత్వం గుర్తిస్తుందని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని విరాహత్ అలీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు అబ్దుల్ బాసిత్, జిల్లా ఉపాధ్యక్షుడు పర్వ శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శివకుమార్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు శేఖర్,పురుషోత్తం,శ్రీనివాస్,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తుకు యువత దూరంగా ఉండాలి

● విద్యార్థులకు అవగాహన కల్పించిన జమ్మికుంట పోలీసులు



**జమ్మికుంట ఆగస్టు 13 (ప్రజావాణి):** మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని విద్యార్థులు డ్రగ్స్ గంజాయిసిగరెట్లు తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట ఎస్సై జె. రవి సూచించారు. జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆవరణలో ఎస్సై జె. రవి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారుఈ సందర్భంగా ఎస్సై జె. రవి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం ఒక తీవ్రమైన సమస్యగా మారుతోందని అన్నారు. ముఖ్యంగా యువత చెడు స్నేహాలు, తాత్కాలిక సరదా, ఇతరుల ప్రేరణతో మత్తు పదార్థాలకు అలవాటు పడే ప్రమాదం ఉందన్నారు. ఒకసారి మత్తు పదార్థాలకు బానిసైతే చదువుఆరోగ్యం కుటుంబ సంబంధాలు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారుడ్రగ్స్, గంజాయి సిగరెట్లు తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి చదువులో రాణించాలని సూచించారు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారువిద్యార్థులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలుసుకున్నప్పుడు పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని తెలిపారు విద్యార్థులు కూడా పోలీసులకు సహకరించి మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఅనంతరం విద్యార్థుల సందేహాలను పోలీసు సిబ్బంది నివృత్తి చేసి మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజానేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘన నివాళి

- సూర్యాపేట తండాలో నేత్రపర్వంగా మహా అన్నదానం
- హాజరైన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, జక్కా ఆశోక్
- అభివృద్ధి ప్రదాత ఆశయ సాధనే లక్ష్యం





**చెన్నారావుపేట ఆగస్టు 13 ప్రజావాణి** నర్సంపేట అభివృద్ధి ప్రదాత, పేదల పెన్నిధి, దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్మరణార్థం మండల కేంద్రంలోని సూర్యాపేట తండాలో మహా అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ?కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి భావోద్వేగంతో అంజలి ఘటించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్ది సుదర్శన్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉండే సిసలైన ప్రజా నాయకుడు. నర్సంపేట నియోజకవర్గ రూపురేఖలు మార్చడానికి ఆయన అహర్నిశలు శ్రమించారు. ఆయన అందించిన సేవలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయి. సుదర్శన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న,బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ అన్నారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ ధరావతు శ్రీను,?యూత్ నాయకులు ధరావత్ మధు, రమేష్, బాలు, గోపి, మోహన్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ మొక్కలను సద్వినియోగం చేసుకోవాలి

● సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్



**చెన్నారావుపేట ఆగస్టు 13 ప్రజావాణి** నర్సరీ మొక్కలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలోని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ పిలుపునిచ్చారు.గురువారం గ్రామంలో ఇంటింటికీ నర్సరీ మొక్కలను పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు పెంచడం వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం ఇంటి వద్ద మొక్కలను నాటి, బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక రామక్క, మాలోత్ సాయి కుమార్, బాధవత్ రవి, గణేష్, కరెడ్ల అనూష, చిలుక రవళి, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, కొమ్మాలు, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సై కి సన్మానం



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి మాల మహానాడు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చి విధుల్లో చేరిన ఎస్సై పి.నరేష్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐకి పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాల మహానాడు ప్రతినిధులతో మాట్లాడుతూ శాంతిభద్రత పరిరక్షణలో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగెల్లి సుధీర్ బాబు, జిల్లా నాయకులు పప్పుల వెంకన్న (టీచర్) కార్యదర్శి పప్పుల అంజి కుల పెద్దలు ఎన్, బిక్షం,ఎం.యాకసాయిలు,పి ప్రభుదాస్ ఎ, విజయ్ కుమార్, యు సాంబయ్య, పి మల్సూర్. ఎన్ సాంబరాజు తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

- గాలి నీటితోనే ఆరోగ్యం
- వార్డు కౌన్సిలర్ పోలు దివ్యబిక్షపతి
- బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన

**జమ్మికుంట ఆగస్టు 13 (ప్రజావాణి)**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం లోశరీరానికి అవసరమైనంత స్వచ్ఛమైన గాలిని పీల్చడం తగినంత మంచినీరు తీసుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని ధర్మారం ఒకటో వార్డు కౌన్సిలర్ పోలు దివ్యబిక్షపతిఅన్నారుబాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జమ్మికుంట ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో గురువారం జమ్మికుంట మండలం ధర్మారం గ్రామంలోని ఒకటో వార్డు పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి ఎంతో కీలకమైన గాలి నీటి విషయంలో ప్రజలు నిర్లక్ష్యం వహించకూడదని సూచించారుప్రముఖ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ బాడీ మాస్ ఇండెక్స్ బి ఎం ఐ ప్రకారం వయసు, ఎత్తుకు అనుగుణంగా శరీర బరువు ఉండాలని తెలిపారు. అయితే, చాలామంది ఈ ప్రమాణాలకు అనుగుణంగా బరువు ఉండటం లేదని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవడంతో పాటు అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గేందుకు, తక్కువ బరువు ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. నడక, వ్యాయామాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు









పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి మాట్లాడుతూ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని అన్నారుజమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ రిఫైన్డ్ నూనెల వినియోగాన్ని తగ్గించాలని వేపుళ్లకు దూరంగా ఉండాలని సూచించారుఆకుకూరలు కూరగాయలను తక్కువగా ఉడికించి తీసుకోవడం ద్వారా పోషక విలువలను కాపాడుకోవచ్చనితెలిపారుమహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటిస్తే ప్రతి ఇల్లు ఒక ఆరోగ్యకేంద్రంగా మారుతుందనిఅన్నారుఆసుపత్రులకు వెళ్లి చికిత్స పొందలేని నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే సామాజిక బాధ్యతతో బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు తమ ఆసుపత్రి వైద్య బృందం సంపూర్ణ సహకారం అందిస్తోందని ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత ఎలుక దేవేందర్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రజలకు అందిస్తున్న ఈ వైద్య సేవలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ కే. సుమలత, రెండో వార్డు కౌన్సిలర్ పోల్నేని వేణుగోపాలరావు ఆదిత్యఅమృత ఆసుపత్రి పీఆర్ఓలు రఫీక్, దుర్గాప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది అనిల్ రావు, మహేష్, శ్రావణ్, రంజిత్, పూజ, సంతోషిని, సుచిత్రతో పాటు వార్డు సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరంగా యాత్రలో మార్మోగిన కమలాపూర్





**ప్రజావాణి ఆగస్టు 13** కమలాపూర్ మండల్ దేశభక్తిని శిఖరాలకు చేర్చేలా కమలాపూర్ మండల జాతీయ జెండాతో భారీ బైక్ ర్యాలీ మార్మోగింది మండల బిజెపి ఆధ్వర్యంలో ఉప్పల్ బ్రిడ్జి నుంచి కమలాపూర్ అంబేద్కర్ విగ్రహం వరకు హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై భారీ బైకు ర్యాలీ నిర్వహించారు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా మండల ఓబీసీ మూర్చ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు జాతీయ జెండాలు పట్టుకొని భారత్ మాతాకీ జై నినాదాలతో రహదారులు మార్మోగాయి అనంతరం మండల అధ్యక్షుడు రాకం శ్రీనివాస్ మాట్లాడుతూ 8 ఏళ్ల స్వతంత్రాన్ని ఘనంగా జరుపుకునేందుకు దేశ ప్రజలు ఐక్యతను చాటేందుకు బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు దేశ సమైక్యత ఐక్యతను కాపాడుకోవడానికి భారతీయులందరూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే నినాదంతో ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు దేశంపై అనేక కుట్రలు జరుగుతున్నప్పటికీ దేశ ప్రజలు కులమలతలకు అతీతంగా ఒకే తాటిపై నిలబడి ప్రధాని నరేంద్ర మోడీ అండగా నిలుస్తున్నారని కొనియారారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు జిల్లా నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జులు బూతు అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు

# కూకట్ పల్లి ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తున్నాం

- ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం లో
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు నేను పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తే కూకట్ పల్లి ప్రజలు నన్ను ఆశీర్వదించి గల్లీ నుంచి ఢిల్లీకి పంపారన్నారు ప్రతిపక్షంలో ఉండగా గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో మీరు ఆశించిన మేరకు అభివృద్ధి చేయలేకపోయానని గుర్తు చేసుకున్నారు కానీ ఇప్పుడు కూకట్ పల్లిని అభివృద్ధి చేసుకునేందుకు అన్ని రకాల అధికారం ఉంది మీకు ఎలాంటి అభివృద్ధి కావాలన్నా అడిగి చేయించుకోండి అని సలహా ఇచ్చారు కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలని శ్రీధర్ బాబును ఆదేశించారు పదేళ్ల వారి పరిపాలన రెండేళ్ల మా పాలనను బేరీజు వేసుకోవాలన్నారు తెలంగాణలో 3 కోట్ల 28 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని,ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వడమే కాకుండా,రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నామన్నారుఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని పెంచేలా ఇందిరమ్మ చీరలను సారెగా అందించి,ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నారు స్వయం సహాయక సంఘాలకు రూ. 65 వేల కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించాం అన్నారు ఆడ బిడ్డలను బస్సులకు యజమానులను చేశామని అంతే కాకుండాపెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించి ఆర్థిక చేయూత అందించామన్నారు.స్వయం సహాయక సంఘాల









ఉత్పత్తులను విక్రయించుకునేందుకు శిల్పారామంలో స్టాళ్లను ఏర్పాటు చేయించామన్నారు ఒకవైపు గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లించుకుంటూనే మరోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు పట్టణంలో పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు శ్రీకారం చుట్టిందన్నారు మొదటి విడతలో లక్ష ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది మీ సొంతింటి కలను నిజం చేసేందుకు మీ సోదరుడిగా మీకు అండగా ఉంటానన్నారు 22 ఏ విషయంలో మీ సొంత భూములు కోల్పోకుండా చూసే బాధ్యత మాది
ఈ విషయంలో మీకు ఆందోళన అవసరం లేదు. పదేళ్ల వారి పాలను రెండేళ్ల మీ తమ్ముడి పాలనను బేరీజు వేసుకోండి నాకు వయసు ఉంది ఓపిక ఉంది మీకు మంచి చేయాలన్న సంకల్పం ఉంది తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళు తున్నాం కొంతమంది దుర్మార్గులు రాష్ట్రంలో కరువు రావాలని క్షుద్ర పూజలు చేశారు అయినా దేవుడు మన వైపు ఉన్నాడు వర్షాలు కురిపించాడు మంచి మనసుతో అభివృద్ధి చేయాలన్న మా సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం ఉంది కుటిల బుద్ధితో క్షుద్ర పూజలు చేసే వారికి అది తిరిగి వారినే అష్ట దిగ్బంధనం చేస్తుంది మీరు అండగా ఉండండి. అభివృద్ధి చేసి చూపిస్తా.

# మైత్రి ఎంక్లేవ్ ఎక్సటెన్షన్ లో పర్యటించిన మాజీ కార్పొరేటర్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 13 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మైత్రి ఎంక్లేవ్ ఎక్స్‌టెన్షన్‌లో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పర్యటన వంపుగూడ డివిజన్ మైత్రి ఎంక్లేవ్ ఎక్స్‌టెన్షన్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల ఆహ్వానం మేరకు ఉమ్మడి కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గురువారం నాడు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని అంతర్గత రోడ్ల నిర్మాణం, బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను కాలనీ వాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన స్వర్ణరాజ్ శివమణి సంబంధిత అధికారులకు వివరాలను తెలియజేసి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో వంపుగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు అనూప్ రాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ దండ్ల మురళీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి. పవన్ కుమార్, ప్రదీప్, వినయ్, అలీ, సద్దాం తదితరులతో పాటు మైత్రి ఎంక్లేవ్ ఎక్స్‌టెన్షన్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చింది 50,000 ఇయ్యాలే

- ఇల్లు లేకున్నా పర్వాలే ఒక్క రూపాయి ఇయలేను అంటున్న లబ్ధిదారులు



**ప్రజావాణి ఆగస్టు 13** కమలాపూర్ మండలం గత మూడు రోజుల క్రితం డబుల్ బెడ్ రూమ్ పట్టాలు పంపిణీ చేయడం జరిగింది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల నుండి 50 వేల రూపాయల డిమాండ్ చేస్తున్న లీడర్లు మాకు ఇల్లు లేకున్నా పర్వాలేదు కానీ మేము ఒక్క రూపాయి కూడా ఇవ్వలేము తేల్చి చెప్పిన లబ్ధిదారులు

# కూకట్‌పల్లి అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి భరోసా

- ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌కు శంకుస్థాపన.. పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు

**మేడ్చల్ ఆగస్టు 13 (ప్రజా వాణి):–** పట్టణ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొని పేదల గృహ నిర్మాణంపై ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టం చేశారు.

గల్లీ నుంచి ఢిల్లీకి పంపిన ప్రజలే బలం

కూకట్‌పల్లి ప్రజలతో తనకున్న అనుబంధాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన సమయంలో కూకట్‌పల్లి ప్రజలు ఆశీర్వదించి గల్లీ నుంచి ఢిల్లీకి పంపారని అన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో తాను ప్రతిపక్షంలో ఉండటంతో నిధులు మంజూరు కాకపోవడం వల్ల ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయానని తెలిపారు. ప్రస్తుతం కూకట్‌పల్లి అభివృద్ధికి అవసరమైన అధికారాలు తమ ప్రభుత్వానికి ఉన్నాయని పేర్కొంటూ.. ప్రజలు తమకు కావాల్సిన అభివృద్ధి పనులను అడిగి చేయించుకోవాలని సూచించారు. నియోజకవర్గాన్ని ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేయాలని మంత్రి శ్రీధర్‌బాబును ఆదేశించారు.

లక్ష ఇళ్లతో తొలి అడుగు

పట్టణ ప్రాంతాల్లో పేదలకు గృహ వసతి కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సీఎం తెలిపారు. తొలి విడతలో లక్ష ఇళ్లను అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

"మీ సొంతింటి కలను నిజం చేసేందుకు మీ సోదరుడిగా అండగా ఉంటా" అంటూ పేద కుటుంబాలకు సీఎం భరోసా కల్పించారు. ప్రజలు తమ సొంత భూములను కోల్పోకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

సంక్షేమమే కాదు.. ఆర్థిక సాధికారత

తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు మహిళలు, పేదల ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో 3.28 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని వివరించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేలా ఇందిరమ్మ చీరలను సారెగా అందించడంతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.





మహిళా సంఘాలకు భారీ ప్రోత్సాహం

స్వయం సహాయక సంఘాలకు రూ. 65 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని సీఎం తెలిపారు. మహిళలను కేవలం పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. మహిళా సంఘాలు బస్సులకు యజమానులుగా మారేలా చర్యలు తీసుకున్నామని, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని చెప్పారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు శిల్పారామంలో స్టాళు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

అప్పుల భారం మధ్య సంక్షేమానికి ప్రాధాన్యం

గత ప్రభుత్వం చేసిన అప్పులను చెల్లించుకుంటూనే మరోవైపు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు.

పదేళ్ల పాలన.. రెండేళ్ల పాలనను బేరీజు వేసుకోండి

గత పదేళ్ల పాలనను, తమ రెండేళ్ల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

"నాకు వయసు ఉంది.. ఓపిక ఉంది.. మీకు మంచి చేయాలన్న సంకల్పం ఉంది" అంటూ తన పాలనా దిశను వివరించారు.

అభివృద్ధికి ప్రజల సహకారం కోరిన సీఎం

రాష్ట్రంలో కరువు రావాలని కొంతమంది క్షుద్ర పూజలు చేశారంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు కార్యక్రమంలో చర్చనీయాంశంగా మారాయి. అయితే దేవుడి ఆశీర్వాదంతో వర్షాలు కురిశాయని అన్నారు. మంచి మనసుతో అభివృద్ధి చేయాలన్న తమ ప్రభుత్వ సంకల్పానికి ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. చివరగా కూకట్‌పల్లి ప్రజలను ఉద్దేశించి "మీరు అండగా ఉండండి.. అభివృద్ధి చేసి చూపిస్తా" అంటూ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు టవర్స్‌కు శంకుస్థాపనతో కూకట్‌పల్లి పేదల సొంతింటి కలకు కొత్త ఆశలు చిగురించాయి. అభివృద్ధి, సంక్షేమం, మహిళా సాధికారతను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో.. కూకట్‌పల్లిలో ఈ కార్యక్రమం రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# ముందస్తుకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలకు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి
- బొంగోని వీరన్న మర్రి రామ్ రెడ్డి పంజాల అజయ్ ఆధ్వర్యంలో

**జమ్మికుంట ఆగస్టు 13 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఇంటి వద్ద హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా బొంగోని వీరన్న మర్రి రామ్ రెడ్డి పంజాల అజయ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి ఎర్రం సతీష్ రెడ్డి పెద్ది కుమార్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి రామారావు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చందా రాజు .కుదాడి తిరుపతి. మాచర్ల రాజు. ఒగ్గు రమేష్ . ఎగితసుజాత అశోక్ . పాతకాల మౌనికఅనిల్ .యాట్లసునీత .అశోక్.ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా ముందుకు వెళ్తున్న నాయకుడు ప్రణవ్ బాబురాజకీయంలో ఈ తరానికి క్లీన్ చిట్ నేతగా గుర్తింపురాజకీయంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో ప్రజాధారణ పొంది ఈ ప్రాంత ఆశాకిరణంగా భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తున్న మంచి నాయకుడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అని అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోఠి.. ఈ నెల ఆగస్టు 15 ప్రణవ్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం పదవి లేకున్నా సేవ చేయడం కేవలం ప్రణవ్ బాబుకే సాధ్యమని,తాత వారసత్వాన్ని అందిపుచ్చుకొని తాతకి తగ్గ మనవడిగా రాజకీయంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడని,భవిష్యత్ లో ఈ ప్రాంతం నుండి ప్రజలకు సేవ చేసే భాగ్యం,భగవంతుడు ఇవ్వాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు ఆయన జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్ యూఐ,యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాట్లు చేస్తున్నట్టు యూత్ కాంగ్రెస్ నాయకులు బొడిగె శ్రీకాంత్ ఎండి సజ్జు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి మాజీ కౌన్సిలర్ శ్రీహరి వార్డ్ అధ్యక్షులు టెంకురాల కిషోర్ ఆడెపు దేవరాజ్ రాజేష్ రాజకుమార్ ఏం సి డైరెక్టర్ సూర్య రాజేశ్వరరావు తిరుపతి రెడ్డి దేవస్థాన డైరెక్టర్ చిరంజీవి నాగరాజు తదితరులు పాల్గొన్నారు





# సిద్ధి రామేశ్వర్‌నగర్‌లో మెగా ఆరోగ్య శిబిరం

- 30 ఏళ్లు పైబడిన వారికి వైద్య పరీక్షలు.. వ్యాధులపై అవగాహన



**భిక్నూర్, ఆగస్టు 13 ( ప్రజావాణి):** గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో పిహెచ్‌సి భిక్నూర్ పరిధిలోని సిద్ధి రామేశ్వర్‌నగర్ గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 30 ఏళ్లు పైబడిన వయోజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అక్కడికక్కడే చికిత్స అందించారు.అలాగే ఆర్‌డిటి పరీక్షలు నిర్వహించడంతో పాటు మలేరియా, డెంగ్యూ, డయేరియా,చర్మ వ్యాధులు, టిబి వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సిడి)పై స్క్రీనింగ్ నిర్వహించి, ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.గ్రామంలో నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమంలో సర్పంచ్ జనగాం రాణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజంపేట రాజు, వార్డు సభ్యుడు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అఖిల, ఆరోగ్య పర్యవేక్షకురాలు రాజమణి, ఆరోగ్య కార్యకర్తలు యాదమ్మ, స్వరూప, ఆశా కార్యకర్తలు నీలిమ, పద్మ, రాధ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజా సేవే బాధ్యతవిద్యుత్ అధికారులకు వినతిపత్రం

- బండారి ప్రశాంత్



**జమ్మికుంట ఆగస్టు 13 (ప్రజావాణి)**జమ్మికుంట విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసిన బండారి ప్రశాంత్ వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గోవిందపూర్‌లో వాగును ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రస్తుతం ఓవర్‌లోడ్ సమస్యను ఎదుర్కొంటోంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా పరిసర ప్రాంతాల్లోని రైతుల వ్యవసాయ బావులకు సంబంధించిన మోటార్లు నడుస్తుండటంతో రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.ఈ సమస్యను గుర్తించిన వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్ బండారి ప్రశాంత్, జమ్మికుంట విద్యుత్ అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారువ్యవసాయ అవసరాలకు సరిపడే సామర్థ్యం కలిగిన కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారుదీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజా సేవే బాధ్యత బండారి ప్రశాంత్ వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు మెంబర్

# ఛన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ ను సస్పెండ్ చేయాలి..



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, ఆగస్టు 13:**దళిత రైతు భూమి విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఛన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డిని సస్పెండ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సత్యయ్య, మండల ప్రధాన కార్యదర్శి హెచ్. సత్యయ్య డిమాండ్ చేశారు.పూడూరు మండలం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జె. నర్సిములు భూమిలోని 0.30 గుంటల భూమిని ఎ సి ఇ టైర్స్ కంపెనీ ఆక్రమించిందని ఆరోపిస్తూ, బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.ఈ మేరకు గురువారం దోమలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగస్టు 17న వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. భూమి వివాదంలో పోలీసుల జోక్యంపై స్వతంత్ర విచారణ జరిపించాలని, ఆరోపణలు నిజమని తేలితే ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో హెచ్. సత్తయ్య, సిహెచ్. సత్తయ్య, మొగులయ్య, శేఖర్, బాధితుడు జె. నర్సిములు, హనుమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ సీలింగ్ పోటీలో సత్తా చాటిన కృష్ణవేణి స్కూల్ పూర్వ విద్యార్థికి కౌశిక్ ను అభినందించిన కృష్ణవేణి ప్రిన్సిపాల్






**ప్రజావాణి ఆగస్టు 13** కమలాపూర్ మండల్ అంతర్జాతీయ సెల్లింగ్ పోటీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి సత్తా చాటాడు ఇటలీలో జరిగిన అంతర్జాతీయ సేలింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొనడం కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థిగా కృష్ణవేణి స్కూల్లో చదివి అంతర్జాతీయ పోటీలో 13వ స్థానంలో గెలుపొంది భారతదేశ తరపున జాతీయ పతాకాన్ని ధరించి అంతర్జాతీయ పోటీలో పాల్గొనడం ద్వారా మన దేశానికి ఎంతో గర్వకారణం అంతర్జాతీయ పోటీలో 13వ స్థానంలో నిలిచి గెలిచి వచ్చిన కౌశిక్ వర్ధన్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ చల్లూరి ప్రభాకర్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు శుభాకాంక్షలు తెలియజేశారు

# అంగన్వాడి వర్కర్స్ కు శిక్షణ



**అనంత పురం ఆగస్టు 13 మన ప్రజా వాణి** అనంతపురం నగరంలోని నాల్గవ రోడ్డులో ఉన్న నేతాజీ మున్సిపల్ స్కూల్ నందు జ్ఞాన జ్యోతి ట్రైనింగ్ అంగన్వాడి వర్కర్స్ అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ లో భాగంగా గవర్నమెంట్ టీచర్స్ పవన్ కుమార్ ,సోమశేఖర్ జయప్రకాష్ , సూపర్వైజర్లు, విజయలక్ష్మి, హేమలత,ఎస్ హేమలత ప్రీ స్కూల్ కి పిల్లవాణ్ణి ఎలా సంసిద్ధత చేయాలి పాఠ్య ప్రణాళికను ఏ విధంగా రూపొందించుకోవాలి ఆట పాటలతో విద్యను ఏ విధంగా బోధించాలి స్కూల్ వాతావరణం ఏ విధంగా ఉంచుకోవాలి విద్య బోధనలో మెలకువలను స్క్రీనింగ్ ద్వారా ఆఫ్ లైన్ ద్వారా బోధించారు. ఇలాంటి మంచి ట్రైనింగ్స్ ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగ పడుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జయ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త వొడితల ప్రణవ్

- మా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు తగవు
- నువ్వు ఖమ్మం రెడ్డి వి అయితే మేం కరీంనగర్ కౌశిక్ రెడ్డి మనుషులం
- కమలాపూర్ సభను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదు
- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్ కుమార్ వైస్ చైర్మన్ జావేద్ మాట్లాడుతూ



**జమ్మికుంటఆగస్టు 13 (ప్రజావా ణి)** జమ్మికుంట మున్సిపల్. కార్యాలయంలోకమలాపూర్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ దిలీప్. కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ సంయుక్తంగా ఖండించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపూర్ సభలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనే వాస్తవాన్ని మాత్రమే ప్రస్తావించారని తెలిపారు. అదేవిధంగా కమలాపూర్‌లో ఉప్పల్ మండలంగా ప్రకటించాలని ప్రజల తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఈ అంశాలను వక్రీకరించి వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయసంస్కృతికాదన్నారుఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని, రైతులు, యువత, మహిళలు, దళితులు, బీసీలు, అభివృద్ధి, సాగునీరు, నిధులు, విద్య, వైద్యం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా వ్యవహరిస్తున్నారని కొనియాడారురాజకీయంగా ఎదుర్కోలేక కొందరు కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు, వ్యక్తిగత ఆరోపణలు, సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రజా ప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారుప్రజల మద్దతుతో పనిచేస్తున్న నాయకులను వ్యక్తిగతంగా కించపరచే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని పేర్కొన్నారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, హుందాతనం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారుప్రజా నాయకులపై అవమానకర వ్యాఖ్యలు, నిరాధార ఆరోపణలు కొనసాగితే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్యబద్ధంగా గట్టిగా స్పందిస్తాయని హెచ్చరించారు రాజకీయ విభేదాలు ప్రజా సమస్యల పరిష్కారానికే పరిమితం కావాలని, వ్యక్తిగత దూషణలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారురాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మదిలో ఉన్నాయని, రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు

# మానవసేవే మాధవసేవగా భావిస్తున్న ఏం.ఏ హకీమ్.

- ఆడపిల్ల వివాహానికి ఆర్థిక చేయూత.
- వర్షానికి ఇల్లు కూలిన అనాథకు సహాయం.
- ఆడబిడ్డకు ఏం.ఏ హకీమ్ తాత కానుకగా విస్తృత సేవలు.



**కోటగిరి/ప్రజావాణి:-**ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ మానవత్వమే తన ధర్మంగా ముందుకు సాగు తున్న సామాజిక సేవాకర్త ఏం.ఏ హకీమ్ తన సేవా కార్యక్ర మాలతో నిత్యం నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబా నికి చెందిన మౌలానా కుమార్తె వివాహానికి ఆర్థిక స్థోమత లేక దాతల సహకారం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న హకీమ్ వెంటనే స్పందించారు.తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న అనాధ అఫ్రోజ్ దయనీయ పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఆయన వెంటనే అతనికి ఆర్థిక సహాయం అందించి తక్షణ అవసరాలు తీర్చారు.ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అతనికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా హకీమ్ మాట్లాడుతూ.పోతంగల్ మండలంలో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ తొలి కాన్పులో ఆడపిల్లకు జన్మనిస్తే ఆ చిన్నారికి హకీమ్ తాత కానుకగా రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందజేస్తానని అన్నారు.మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతోనే ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నాననీ .నిరాశ్రయులైన నిరు పేదలకు ప్రభుత్వాలు,ప్రజాప్రతినిధులు తప్పకుండా అండగా ఉండాలన్నారు.

# నిరంతరం ఉద్యోగుల సమస్యలపై పోరాటం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ డిమాండ్ ప్రభుత్వం స్పందించకుంటే త్వరలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు తుప్పి జోగారావు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి అందజేత

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 13.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కోతులగుట్ట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా వచ్చిన రంపచోడవరం యమ్ ఎల్ ఎ గారికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది

సమస్యలు

1) కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అప్పటి వరకు వంద శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలని అన్నారు
2) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సెక్యూరిటీ సిబ్బంది నియమించాలి
3) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాలుగవ స్టాఫ్ నర్సు నీ నియమించాలి
4) కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని నియమించాలి
5) చింతూరు ఐటిడిఎ పరిధిలో ఉన్న 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో ఖాళీగా ఉన్న యు డి సి లను ఏర్పాటు చేయాలని





ఇంకా అనేక రకాల సమస్యలను వినతి పత్రం రూపంలో అందజేశామని తెలియజేశారు అదే కాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి ఇప్పటికే పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చి ధర్నాలు, మీడియా సమావేశాలు పెట్టి ప్రభుత్వానికి తెలియజేసిన పట్టించుకోవడం లేదు త్వరలో కాంట్రాక్ట్ ఉద్యోగులతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేస్తున్నామని ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు తాటి రామకృష్ణ, పి దేవి ప్రసన్న, సి హెచ్.భారతి, కె.భువన,కె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ (పరిచయ కార్యక్రమం

**అనంతపురం బ్యూరో ఆగస్టు 13 మన ప్రజా వాణి** పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురంలో 2026--27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ (పరిచయ కార్యక్రమం) గురువారం ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ అవకాశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఎన్‌టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, సాంకేతిక విద్యలో క్రమశిక్షణతో కూడిన ప్రామాణిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, అవసరమైన సౌకర్యాలు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కళాశాలలో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులందరూ ఉజ్వల భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు.కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ, 2026--27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు కళాశాల ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.కళాశాల కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బీటెక్ విద్యను కేవలం డిగ్రీగా కాకుండా తమ భవిష్యత్‌కు బలమైన పునాదిగా భావించాలని సూచించారు. మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల యాజమాన్యం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, ఏవో డా. మనోహర్ రెడ్డి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి డా. లక్ష్మీనరసప్ప, అధ్యాపకులు, సిబ్బంది, 2026--27 విద్యా సంవత్సరంలో బీటెక్‌లో చేరిన నూతన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో దబ్బాకుపల్లిలో ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ

**వత్సవాయి ఆగస్టు 13 మన ప్రజావాణి** జయప్రద ఫౌండేషన్ చైర్మన్, జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ నేతృత్వంలో దబ్బాకుపల్లి గ్రామంలో గత నెల 30న నిర్వహించిన నేత్ర పరీక్షా శిబిరం ఫలితంగా, నేడు దృష్టి లోపం గుర్తించిన 302 మంది గ్రామస్తులకు కళ్ళజోళ్ళ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. లబ్ధిదారులకు స్వయంగా దశరథ జనార్ధన్ కళ్ళజోళ్ళను అందించి, వారి ఆరోగ్య శ్రేయస్సును ఆకాంక్షించారు శిబిరంలో పాల్గొన్న మొత్తం 435 మందిలో, 302 మందికి కళ్ళజోళ్ళ అవసరమని నిర్ధారించగా,మరో 42 మందికి కంటిశుక్లం ఆప రేషన్లు విజయవంతంగా నిర్వహించారుఈ సందర్భంగా దశరథ జనార్ధన్ మాట్లాడుతూ, దబ్బాకుపల్లి తనకు కేవలం ఒక గ్రామం మాత్రమే కాదని, బాల్యం నుంచి ప్రతి ఇంటితో పెనవేసుకున్న అనుబంధమని భావోద్వేగంగా పంచుకున్నారు. “ ఆరోగ్యమే మహాభాగ్యం , మానవ సేవే మాధవ సేవ “ అనే నానుడిని స్మరిస్తూ, పేద ప్రజలకు నగరాల్లో లభించే కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని వారి గడప వద్దకే తీసుకురావాలన్నదే తమ కుటుంబ లక్ష్యమని, ఆ దిశగానే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రూపొందించినట్లు వివరించారు. పరీక్షలతో పాటు మందులు కూడా పూర్తి ఉచితంగా అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కట్టా వెంకట నరసింహారావు, వడ్లమూడి రాంబాబు, పెంటాల శ్రీనివాసరావు, శ్యామ్, మన్నేపల్లి నరసింహారావు, కట్ట నవీన్, దారిలి చిరంజీవి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఊట్ల నాగేశ్వరరావు, ఊట్ల వెంకటేశ్వర్లు, చిత్తూరు సుభాష్, జె. రాధాకృష్ణమూర్తి, పెద్ది రామారావు, కొమ్మినేని శ్రీనివాసరావు, ఫ్రాన్సిస్, వంశీకృష్ణ తదితర స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు





# కూనవరంలో ఘనంగా 'తిరంగా' బైక్ ర్యాలీ -- టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 13** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం: మండలం కూనవరం లోస్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కూనవరం మండలంలో 'తిరంగా' బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కూనవరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ చైర్మన్ మిరియాల శిరీషాదేవి మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాలతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక భాస్కర్ టాకీస్‌లో కూనవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల టీడీపీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్లారు. కార్యకర్తల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యకర్తల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తానని, కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే శిరీషాదేవి తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు.అనంతరం కోతులగుట్ట, తాళ్లగూడెం గ్రామాల్లో 'ఇంటింటా తెలుగుదేశం' కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, ఎంపీటీసీ బండారు సాంబ హేమంత్,



మాజీ సర్పంచ్, జనసైనికులు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతం రమేష్, కార్యదర్శులు మడకం చిన్న, బట్టు భాస్కర్, నాచుపల్లి వెంకటేశ్వర్లు, పైదా రాజు, ట్రెజరర్ సోమక సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వరరావు, ఎస్సీఎల్ అధ్యక్షులు బర్ల నాగరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సఫీ, తెలుగు రైతు మండల అధ్యక్షులు లంబు వాసు, బీసీ సెల్ అధ్యక్షులు ముక్కలపై నాగరాజు, మండల మహిళా అధ్యక్షురాలు సోడే ధనలక్ష్మి, క్లస్టర్ ఇన్‌చార్జి మోసం రాము, 40 ఇన్‌చార్జి ఎస్కే రసూల్, యూనిట్ ఇన్‌చార్జిలు చెలికాని వెంకటలక్ష్మి, కుంజా వెంకట్, దాసరి నాగేశ్వరరావు, వీరమల్లు సునీల్, సీనియర్ మాజీ మండల అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు గడేసుల ప్రేమచందు నాయకులు నోముల సత్యనారాయణ, గడ్డిపాటి ప్రసాద్, శ్రీమంతుల సతీష్, బండారు శివయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంటి భాస్కరరావు, అరకు పార్లమెంట్ అధ్యక్షులు జిల్లా చిన్నారెడ్డి,





అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గాడేసుల రంజిత్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మధు మండల కార్యదర్శి చింతం రమేష్, చింతం సాయి కొక్కిరేణి బట్టు భాస్కరరావు బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ హెల్త్ క్లినిక్ లు నాణ్యవంతంగా ఉండాలి

- డిఎంహెచ్వో డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 13 మన ప్రజా వాణి** గ్రామీణ ప్రాంతాల్లోని విలేజ్ హెల్త్ క్లినిక్ , ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నాణ్యత పరంగా ప్రజలు మెచ్చే విధంగా, జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెల్త్ క్లినిక్ లో పనిచేస్తున్న 75 మంది ఎంఎల్ హెచ్ పి , ఏఎన్ఎం లకు ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ సర్టిఫికెట్ లో 95% పైగా మార్కులు సాధించే విధంగా ఆరోగ్య కేంద్రాలు తీర్చిదిద్దాలని జిల్లా వైద్యాధికారి కోరారు. 'జాతీయ నాణ్యత హామీ . నాణ్యతా ప్రమాణాలు, అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అమలు పరచాలని శిక్షకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం అధికారులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ జిల్లా మేనేజర్లు స్టీఫెన్ పాల్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించండి

- జిల్లా కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ డా. వి.జయ ప్రకాష్ నాయుడు సూచన.



**పెనుమూరు ఆగస్టు 13 ప్రజావాణి:** పెనుమూరు మండలంలోని మండల మహిళా సమైక్య గ్రూప్ సభ్యులకు ఏపీ ఓపెన్ స్కూల్ విద్యా విధానంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ కమీ షనర్ డా.వి.జయ ప్రకాష్ నాయుడు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లాలో పది మరియు ఇంటర్మీడియట్ కోర్సులు ప్రారంభమైందని, చదువు మానివేసిన వారు, పై ఉద్యోగాలకు వెళ్లేవారు, ఓపెన్ స్కూల్లో చేరి చక్కగా పూర్తి చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన కోరారు. అడ్మిషన్ పొందువారు సార్వత్రిక అధ్యయన కేంద్రాల్లో చేరి పూర్తి చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మరియు డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంపెడు సమస్యల్లో గంగ పుత్రులు..

- సముద్రాన్ని నమ్ముకుని వేట సాగిస్తున్న మత్స్య కారులకు నిత్య ప్రమాదాలే ?
- గురువారము వేటకు వెళ్లి బోటు బోల్తా పడడంతో సూరాడ విశాఖ మృతి చెందాడు.
- గంగ పుత్రులు కుటుంబాలు రోడ్డున పడుతున్నారు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్య కారులు కు దిన ,దిన గండం మాదిరిగా మారింది. కుటుంబము కోసము నిత్యము సముద్ర తీరంలో ఆనందంగా వేటకు వెళ్ళిన గంగ పుత్రులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. సముద్రము లోకి వేటకు వెళ్ళే ముందు కుటుంబము అంతా ఆనందంగా వేటకు పంపిన కుటుంబాలకు అదే ఆనందగా సముద్ర తీరంలో కి మృత దేహం రావడము తో కుటుంబాలు విషాద ఛాయలు అలుముకున్నాయి.ముఖ్యంగా పలాస నియోజకవర్గం లోనీ వజ్రపు కొత్తూరు మండలం అలాగే తో పాటు ఇక్కడ సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న గంగ పుత్రులు సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారికి నిత్య కష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం వాతావరణ లో నెలకొన్న పరిస్థితులు వల్ల సముద్రంలో రాకాసి అలలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ బోటు బోల్తా పడడంతో సూరాడ విశాఖ మృతి చేయడం వారి కుటుంబాలు తీవ్ర అవస్తలు పడుతున్నారు.పాలకులు మత్స్య కారులు రక్షణ కోసం ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సూచికలు ముందు ప్రచారము చేయాలని గంగ పుత్రులు కోరుతున్నారు.సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి





వేట సాగిస్తారు. అలలతో పోరాడుతూ కుటుంబాలను పోషించే



వీరు సాహసానికి ప్రతిరూపాలు. తుఫాన్లు, వాయుగుండాల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ, ప్రభుత్వ సహాయం లేక ఆర్థికంగా అనేక అటుపోట్లను ఎదుర్కొంటున్నారు.మత్స్యకారుల జీవన విధానం ,ప్రతిసారీ సముద్రంలోకి వెళ్లినప్పుడు వాతావరణ మార్పులతో ముప్పు ఉంటుంది. అందుకు తప్పని పరిస్థితి ఉండి ఆర్థిక ఇబ్బందులు: వల్ల వేట సాగకపోతే పూటగడవని దుస్థితి ఏర్పడుతుంది.సంప్రదాయ వేట: మోటార్లు లేని చిన్న తెప్పలతో వేటాడే పేదలకు తగిన గుర్తింపు, ఆదరణ కరువవుతున్నాయి. ప్రభుత్వ సహాయం మత్స్య కారులు కు న్యాయం చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

# జగ్గయ్యపేటలో ప్రైవేట్ ల్యాబ్‌లపై డి.ఎం. హెచ్. ఓ కొరడా..

- యశోద ఆసుపత్రి శ్రీనివాస హాస్పిటల్ లో ఆకస్మిక తనిఖీలు





**జగ్గయ్యపేట ఆగష్టు 13 మన ప్రజావాణి** జగ్గయ్యపేటలోని యశోద ఆసుపత్రిలో శ్రీనివాస హాస్పిటల్. డి. ఎం.హెచ్. ఓ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రోగుల నుంచి అధిక మొత్తంలో వైద్య పరీక్షల ఛార్జీలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు ఆసుపత్రిలో పరీక్షల ధరలు, బిల్లులు, రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రిలో పరీక్షలకు సంబంధించిన ప్రైస్ లిస్ట్ ప్రదర్శించకపోవడాన్ని అధికారులు పరిశీలించారు.రోగుల నుంచి వసూలు చేస్తున్న పరీక్షల ఛార్జీలకు, బిల్లుల్లో నమోదైన మొత్తాలకు మధ్య వ్యత్యాసాలపై అధికారులు దృష్టి సారించారు. అనంతరం జగ్గయ్యపేటలోని పలు ప్రైవేట్ డయాగ్నస్టిక్ ల్యాబ్‌లపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ల్యాబ్‌ల లైసెన్సులు, రెన్యువల్ వివరాలు, అనుమతులు, నిర్వహణ రికార్డులను అధికారులు పరిశీలించారు.లైసెన్స్ గడువు ముగిసిన ల్యాబ్‌లు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్‌ల నిర్వహణ, రోగుల నుంచి అధిక ఛార్జీల వసూళ్లు ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ప్రైవేట్ ల్యాబ్‌లు, ఆసుపత్రుల్లో ధరల పట్టికను రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించడం తప్పనిసరి అని అధికారులు పేర్కొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం లోని గోబంధు కార్యక్రమం

**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 13 ( ప్రజావాణి )**గో సంరక్షణకు సమాజంలోని అన్ని వర్గాలు సమష్టిగా ముందుకు రావాలని, బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న పశువుల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య పిలుపునిచ్చారు. గోవు భారతీయ సంస్కృతి, వ్యవసాయ జీవన విధానంతో ముడిపడి ఉందని, పశువుల సంరక్షణను సామాజిక బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.శ్రీశైలం దేవస్థానం పరిపాలన భవనంలో గురువారం బహిరంగ ప్రదేశాల్లో పశువుల పరిరక్షణ, గోశాలల నిర్వహణ, పశుగ్రాస లభ్యత తదితర అంశాలపై 'గో బంధు' కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గోశాలల నిర్వాహకులు, గో సంరక్షకులు పాల్గొన్నారు. తిరుపతి, సింహాచలం దేవస్థానాల కార్యనిర్వహణాధికారులు, పలువురు మున్సిపల్ కమిషనర్లు, వెటర్నరీ కౌన్సిల్ సభ్యులు, గో సంరక్షకులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించారు.శ్రీశైలదేవస్థానం తరుపున ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కమిషనరు శ్రీ ఎస్. చంద్రశేఖర్, గో సంరక్షణ విభాగపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పశువుల సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ**

రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాలు, ప్రధాన రహదారులపై బహిరంగంగా సంచరిస్తున్న పశువుల సంరక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని డాక్టర్ లక్ష్మయ్య సూచించారు. జిల్లా ఉన్నతాధికారులతో కమిటీలను ఏర్పాటు చేసి పశువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వారు కోరారు. రహదారులపై సంచరిస్తున్న పశువుల వల్ల ప్రమాదాలు జరగకుండా వాటిని గుర్తించి సంరక్షణ కేంద్రాలకు తరలించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు.

**పశుగ్రాస లభ్యతపై దృష్టి**

ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న



రోజుల్లో పశుగ్రాస లభ్యత తగ్గే అవకాశం ఉందని డాక్టర్ లక్ష్మయ్య పేర్కొన్నారు. దీనిని ముందుగానే గుర్తించి పశుగ్రాస నిల్వలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గోశాలల్లో ఉన్న పశువులకు ఏడాది పొడవునా తగిన మేత అందేలా జిల్లా స్థాయిలో ప్రణాళిక రూపొందించాలని కోరారు.

**గో ఆధారిత వ్యవసాయంతో ఆరోగ్య ప్రయోజనాలు**

మానవ ఆరోగ్య పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. గో ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని కాపాడటంతోపాటు రైతులకు ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గో ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా పశుపోషణకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొన్నారు.

**సంస్కృతిలో గోవుకు ప్రత్యేక స్థానం**

గో సంరక్షణ భారతీయ సంస్కృతి, సంప్రదాయంలో భాగమని ఆర్ఎస్ఎస్ దక్షిణ భారత ప్రచారక్ ఏ. శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. సమాజంలోని అందరిలో పశువుల పట్ల బాధ్యత, కరుణ, సంరక్షణ భావన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గో సంరక్షణను వ్యవసాయం, పర్యావరణం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో ముడిపడిన అంశంగా చూడాలని సూచించారు.

**ఆర్థిక వ్యవస్థకూ ప్రయోజనం**

గో సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చని సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. పాలు, పశువుల ఆధారిత ఉత్పత్తులు, సేంద్రియ ఎరువులు, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తే పశుపోషకులు, రైతులకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పశుసంపద కీలకమని పేర్కొన్నారు.

**శ్రీశైలదేవస్థానంలో గో సంరక్షణ :**

గోవు సకలదేవతా స్వరూపమని, మన పురాణాలు పేర్కొంటున్నాయని దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు పేర్కొన్నారు. అందుకే శ్రీశైలదేవస్థానం గో సంరక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. దేవస్థానం గో సంరక్షణశాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. గో సంరక్షణశాలలోని ప్రతి గోవు పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. ముదుజాగ్రత్త చర్యలలో భాగంగా గోవులకు, అంటువాయాధులు, సీజనల్ వ్యాధులు రాకుండా వాటికి కాలానుగుణంగా ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా టీకా మందులు వేయడం జరుగుతుందన్నారు. గోవులకు తగిన మేత, త్రాగునీరు అందించేవిధంగా సంబంధిత సిబ్బంది పర్యవేక్షిస్తుంటారన్నారు. గోవులన్నింటికి పౌష్టికాహారం అందించడం జరుగుతోందన్నారు. భక్తులలో తగు అవగాహన కల్పించేందుకు దేవస్థానం గో ఉత్పత్తులను కూడా విక్రయానికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి జె.వి. రమణ, ఏపీవీసీ రిజిస్ట్రార్ డాక్టర్ పి.వి. రమణ, సంస్కృతి సేవా సమితి నిర్వాహకులు ఒంటిరు శ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు భాగవతుల రవికుమార్, హైకోర్టు న్యాయవాది , కె. ప్రసాదరావు, డా. మధు లత తదితరులు పాల్గొన్నారు.

# విచారణ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..





**అనంతపురం బ్యూరో ఆగస్టు 13 మన ప్రజా వాణి** హేఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని నాయక్ నగర్‌లో ఉన్న 49వ సచివాలయం కిందనున్న 179, 180, 181 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా జరుగుతున్న విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో ప్రక్రియలో భాగంగా ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాలో పేర్ల సవరణలు, వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు బి ఎల్ ఓల ద్వారా ముందుగానే నోటీసులు అందజేయడం జరగగా, నోటీసులు అందుకున్న ఓటర్లకు సదరు వ్యత్యాసాలపై స్పష్టత కోసం ఏఈఆర్ఓ సమక్షంలో విచారణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం నగరం పరిధిలో ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, రద్దీ కాకుండా రోజువారీ షెడ్యూల్ ప్రకారం కేటాయించిన సమయాల్లోనే ఓటర్లు విచారణకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విచారణ ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం చేయకుండా, పూర్తి పారదర్శకతతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, టిపిఓ ఓంకార్ రెడ్డి, సంబంధిత బిఎల్ఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం ,
ఆగస్టు 14, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యులకు ఓపెన్ స్కూల్ పైన అవగాహన

**ఐరాల ఆగస్టు 13 ప్రజావాణి:** ఐరాల మండలంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయము నందు డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ కమీ షనర్ డా.వి. జయ ప్రకాష్ నాయుడు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఓపెన్ స్కూల్ విద్యా విధానం నందు 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ అడ్మిషన్ల విధానంపై మహిళా గ్రూప్ సభ్యులకు డి సి ఓ వివరించడం జరిగింది. అనంతరం చదువు మధ్యలో ఆపివేసిన వారు తిరిగి కొనసాగించి పూర్తి చేసుకోవచ్చని అనంతరం ఉన్నత విద్య, పై ఉద్యోగాలకు వెళ్ళుటకు అవకాశం కలదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీని జయప్రదం చేయాలి

- ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంత పురం బ్యూరో ఆగస్టు 13 మన ప్రజా వాణి** 80,వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14 ,వ తేదీ ఉదయం 8:00 గంటలకు అనంతపురం పట్టణంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించే 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, పుర ప్రముఖులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, క్రీడాకారులు,విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఓ .ఆనంద్ కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో ప్రజలు పాఠశాల, కళాశాలల విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సేవా సంస్థలు, పాల్గొని పొడవైన జాతీయ జెండాను ప్రదర్శిస్తూ, దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని మండల , గ్రామ వార్డు స్థాయిలలో తప్పనిసరిగా



నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని మండల స్థాయి అధికారులకు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను చేత బూని దేశభక్తిని చాటాలని అలాగే అన్ని వర్గాల ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని తెలిపారు. అపార్ట్మెంట్లు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమలు, షాపులు తదితర ప్రాంతాల్లోని ప్రజలు వారి వారి ఆవాసాలపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. దీనికి సంబంధించి చేపట్టిన కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు జిల్లా కంట్రోల్ రూమ్ తో పాటు నోడల్ ఆఫీసర్ ఈ-మెయిల్ (anantapur. apta@ gmail.com కు పంపాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు జాతీయ జెండాతో సెల్ఫీలు తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్సైట్ నందు ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారులు కూడా ఆయా కార్యక్రమాలను పై తెలిపిన విధంగా పంపాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు వారి కింది స్థాయి సిబ్బందికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు తెలియజేసి పలు సూచనలు సలహాలు ఇచ్చి హర్ హర్ తిరంగా కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.,

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలో

# ప్రజావాణి ప్రకంపనలు...!

- సూర్యాపేట డిఎంహెచ్వో తీరుపై ఓ ఎమ్మెల్యే గరం గరం...?
- ప్రభుత్వ నిబంధనల ప్రకారం విచారణ జరగాలి అంటున్నా ఉద్యోగులు...?
- విచారణ వేగవంతంగా నిష్పక్షపాతంగా జరిపి చర్యలకు రంగం సిద్ధం..?
- అవాస్తమంటూ ఇచ్చిన ఫిర్యాదు పట్టించుకోని జిల్లా అధికారులు...?
- కొన్ని పార్టీల మద్దతు కోసం కొందరు తహతహా...?
- మండల కేంద్రాల నుండి పురుష నాయకుల హడావుడి...?
- డిఎంహెచ్వో తీరుపై ఒక్కటైనా మహిళ లోకం...!
- చేసిన నిర్వాకం చాలదున్నట్లు దిద్దుబాటు చర్యలకు కొందరి రంగ ప్రవేశం...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం....2







**మన ప్రజావాణి నెట్వర్కింగ్ విభాగం (హైదరాబాద్)**

సూర్యాపేట జిల్లా వైద్యాధికారి పై మన ప్రజావాణి సమగ్ర తెలుగు దినపత్రిక వార్తా కథనానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన వ్యక్తం అయింది. కాకా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు సదరు జిల్లా వైద్యాధికారి అధికార పార్టీకి చెందిన కొందరి వద్ద దగ్గరగా ఉండే కొంతమంది ఉద్యోగ సంఘాల కు సంబంధించిన ప్రతినిధులను దిద్దుబాటు చర్యల నిమిత్తం పంపించినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే డిఎంహెచ్వో తీరుపై ఆరా తీసినట్లు అనంతరం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. పైగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఉద్యోగులు సిబ్బందిపై గత రెండు నెలలుగా వేధింపుల పర్వం తీవ్రంగా ఉండటంతో ఇటీవల కొంతమంది రెండు నెలలు మూడు నెలలు సెలవుల్లో వెళ్ళినట్లు సమాచారం. మన ప్రజావాణి కథనానికి ఉలిక్కిపడ్డ కొందరు కథనాలపై ఆరా తీసినట్లు సమాచారం ఎవరిస్తున్నారు ఎక్కడ నుంచి వస్తుంది అంటూ తెగని సంప్రదింపులు ఆరాలు తీసినట్లు సమాచారం. మండల కేంద్రాలలోని కొందరిని చరవాణి లేదా ఇతర మార్గాలలో సదరు అధికారి సంప్రదించి అనుకూలంగా ఉన్న కొంతమందితో ఇటీవల ఉద్యోగులు షీల్డ్ కవర్లో చేసిన ఫిర్యాదు అవాస్తమంటూ మద్దతుగా దరఖాస్తులు అందించేందుకు ప్రయత్నించగా విఫలమైనట్లు తెలిసింది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన నేతలతో సంప్రదింపులు జరిపి విచారణ గండం నుండి బయటపడేందుకు ప్రయత్నాలు జోరుగా కొనసాగుతున్నాయని పలువురు ఉద్యోగులు జిల్లా ప్రజలు హక్కుల సంఘాల కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఉద్యోగులవేధింపుల పర్వం పై సాక్షాత్తు జిల్లా కలెక్టర్కు జులై 31న షీల్డ్ కవర్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ ఫిర్యాదులో మహిళా ఉద్యోగుల తో పాటు ఐదుగురు పురుషులు కూడా ఉండటం సంచలనం కలిగిస్తోంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన వైద్య ఆరోగ్య శాఖలో నకిలీ సర్టిఫికెట్ల మకిలి గత ప్రభుత్వ హయాం నుండి నేటి వరకు దర్జాగా కొనసాగడం పట్ల పలువురు జిల్లా ప్రజలు హక్కుల సంఘాల కార్యకర్తలు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో శాఖపరమైన చర్యలు ఫిర్యాదులు విస్తృతంగా వచ్చినప్పటికీ ఆనాడు జరిపిన విచారణ నివేదికలు సైతం బుట్ట దాఖలైనట్లు సమాచారం. తొలుత 25% వైకల్యంతో డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి పొందిన అనంతరం రాష్ట్రస్థాయి అధికారులకు సమాచారం వెళ్లడంతో ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇక ఆ సర్టిఫికెట్ను వాడుకోకుండా యధావిధిగా పదోన్నతులు పొందుతున్నట్లు పలువురు ఉద్యోగులు జిల్లా ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో వేధింపుల పర్వం తారస్థాయికి చేరుకోవడంతో కొంతమంది తీవ్ర ఇబ్బందులు పడుతూ తప్పనిసరి పరిస్థితుల్లో ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. కాగా సదరు అధికారి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో కొందరు రైతులు పొగ దుమ్ము ధూళి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నట్లు నీటి కాలుష్యం వలన చర్మ రోగాలు వాంతులు లాంటివి సంభవిస్తున్నాయంటూ ఓ గ్రామంలో రైతులు ఫిర్యాదులు చేసినప్పటికీ నాడు వైద్య ఆరోగ్య శాఖ నుంచి విచారణ అధికారిగా హాజరై కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రిపోర్ట్ సైతం అందించినట్లు పలువురు రైతులు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అందిన ఫిర్యాదులపై శాఖపరమైన విచారణ ను వేగవంతం చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు జిల్లా ప్రజలు ఉద్యోగులు హక్కుల కార్యకర్తలు కోరుతున్నారు.



వేధింపులు... అక్రమాలకు అడ్డాగా మారిన సూర్యాపేట

వైద్య ఆరోగ్య-శాఖ...?

- ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన నోరు మెదపని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు...!
- నాటి ప్రభుత్వంలో కొనసాగిన అక్రమం నేటి ప్రభుత్వంలోను కొనసాగుతుందా...?
- ప్రభుత్వాలు ఏవైనా డోంట్ కేర్ అంటూ నకిలీ సర్టిఫికెట్ తో అందలం..
- సూర్యాపేట జిల్లా డి ఎం హెచ్ ఓ అక్రమాలపై వెల్లువెత్తుతున్న విమర్శలు...?
- జిల్లా కార్యాలయంలోని మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత ప్రవర్తన సూటిపోటి మాటలు...?
- జిల్లా కలెక్టర్ స్వయంగా విచారణ చేస్తే వెలుగులోకి మరిన్ని చీకటి కోణాలు...?
- డిప్యూటీ సివిల్ సర్జన్ పదోన్నతి కోసం నకిలీ సర్టిఫికెట్...?
- సూర్యాపేట మహబూబాబాద్ ఖమ్మం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగిన అక్రమ లీలలు...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం..1

అంతా నా ఇష్టం

**మరికొన్ని సమగ్ర వివరాలతో.. రేపటి కథనం..3లో వేచి చూడండి...!**

# మెట్రో రోజు, నెలవారీ పాసులకు భారీ డిమాండ్

**హైదరాబాద్ :** మెట్రో రైళ్లో ప్రయాణికుల సౌకర్యార్థం రోజువారీ, నెలవారీ పాస్‌లను ప్రవేశపెట్టేందుకు ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ సుముఖత వ్యక్తం చేయలేదు. ఇప్పుడున్న నెట్‌వర్క్‌లో పాస్‌లు ఎట్టి పరిస్థితుల్లో సాధ్యం కాదని స్పష్టంగా తేల్చి చెప్పింది. మెట్రో రైలు ప్రారంభమైనప్పటి నుంచి మెట్రో పాస్‌ల కోసం ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. మెట్రో అధికారులు పలుమార్లు ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ దృష్టికి తీసుకెళ్లినా, ఏ మాత్రం సానుకూలత వ్యక్తం చేయలేదు. మెట్రోలో పాసులు ఉండవనే సంకేతాలను ఇస్తూనే వచ్చింది.బోర్డు సమావేశంలో సీఎస్ ఆదేశాలు : ఇప్పుడు కూడా మరోమారు పాసులు ఇవ్వలేమనే అభిప్రాయాన్ని హైదరబాద్ మెట్రో వ్యక్తం చేసింది. గత నెలాఖరున జరిగిన హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) బోర్డు సమావేశం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ హెచ్ ఎంఆర్‌ఎల్ ఛైర్మన్



సంజయ్ జాజు మెట్రోలో పాసులు ప్రవేశపెట్టేందుకు మార్గాలను అన్వేషిం చాలని అధికారులను ఆదేశించిన సంగతి తెలిసి ందే. వారు ఎల్ అండ్ టీ మెట్రోతో పాస్‌ల అంశం చర్చించినప్పుడు పూర్తిగా విముఖత వ్యక్తమైంది.నేటి బోర్డు సమావేశంలో చర్చ : పాస్‌ల అంశంలో తదుపరి ఎలా ముందుకు వెళ్లాలి? అనేది ఈరోజు జరిగే మెట్రో రైలు బోర్డు సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. బోర్డులో తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు నిర్ణ యాలను అమలు చేయనున్నా రు. మెట్రో, ఆర్టీసీలో ఉమ్మడి టికెట్, పాస్‌లపై గత వారం తెలంగాణ రోడ్డు రవాణా సంస్థతో జరిగిన సమావేశం వివరాలను, పురోగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించే అవకాశం ఉంది. మెట్రో రైలు మొదటి దశ స్వాధీనంలో కీలకమైన రుణ సమీకరణ, 45 రోజుల్లోనే ఎన్‌బీఐ క్యాప్స్ ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చూడటం, రెండో దశ అనుమతుల వరకు చర్చించే అవకాశాలు ఉన్నాయి.కేంద్ర మంత్రివర్గం ముందుకు : మరోవైపు మెట్రో రైలు రెండోదశ అనుమతుల అంశం రెండు నెలల్లో కేంద్ర మంత్రివర్గం ముందుకు రానుంది. ఈలోగా మొదటిదశ స్వాధీన ప్రక్రియ పూర్తికావాలని రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇతరులు పాల్గొన్నారు. మొదటి దశ స్వాధీనానికి మార్గం సుగమం చేయడంలో ఆలస్యం, రెండోదశకు అనుమతుల జాప్యంతో పడుతున్న భారం, విస్తరణ లేకపోవడంతో ఎదురవుతున్న ట్రాఫిక్? సమస్యలను రాష్ట్ర అధికారులు స్పష్టంగా వివరించారు. ఈ రెండింటికి ముడిపెట్టొదని విజ్ఞప్తి చేశారు. రెండోదశ పూర్తయ్యే నాటికి మొదటిదశతో అనుసంధానంపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని ఈ సందర్భంగా అందించిన లేఖలో పేర్కొన్నారు.

# అభివృద్ధి కోసమే సీఎంకు మద్దతిచ్చా

**కామారెడ్డి, ఆగస్టు 13:** కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యా యం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా(గురువారం) కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తనకు స్వార్థం ఉందం టూ బుద్ధిహీనులు ప్రచారం చేస్తున్నారని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 'నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం' అని స్పష్టం చేశారు.అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రికి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే



అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని.. రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతానని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని చెప్పుకొచ్చారు. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయనని స్పష్టం చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలని.. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేమని పోచారం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

# వరంగల్ జిల్లా శాయంపేట మెగా టెక్స్టైల్ పార్కులో విషాదం.

**వరంగల్ జిల్లా:** గీసుగొండ మండలం శాయంపేట శివారులోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో (గురువారం) విషాద ఘటన చోటుచేసుకుంది. గణేశా ఎకోపెట్ క్లాత్ ఫ్యాక్టరీలో లిఫ్ట్‌లో ఇరుక్కుని ఇద్దరు సిబ్బంది మృతిచెందారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సాంకేతిక నిపుణులు అభిలాష్ (30), సూర్యప్రకాశ్ (31)గా మృతులను గుర్తించారు. అయితే, వారిద్దరూ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ లిఫ్ట్ లో ఇరుక్కుపోయారు.ఈ ఘటనలో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా




తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి ప్రమాదానికి గల పూర్తి కారణాలపై ఆరా తీస్తున్నారు. లిఫ్ట్‌లో ప్రమాదం ఎలా జరిగింది? నిజంగానే షార్ట్‌సర్క్యూట్ జరిగిందా? వంటి అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. , మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు

# బీసీ మహిళలకు ఫ్రీగా ఆటోమేటెడ్ కుట్టుమిషన్ల పంపిణీ

తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద, నిరుద్యోగ బీసీ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధి కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గానికి 1000 మంది చొప్పున, వంద శాతం సబ్సిడీతో ఆటోమేటెడ్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు సచివాలయం వేదికగా పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు : మహిళా ఆర్థిక స్వావలంభనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బలహీనవర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్న పొన్నం ప్రభాకర్, సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్ అని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. స్వయం ఉపాధి, టైలరింగ్, వ్యాపార అవకాశాలతో మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు.నియో




జకవర్గానికి 1000 మిషన్లు : రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి 1,000 చొప్పున మిషన్లు కేటాయించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో మొత్తం 1,19,000 కుట్టు మిషన్లను బీసీ మహిళలకు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.బీసీ మహిళలకు నియోజకవర్గానికి 1000 ఆటోమేటిక్ కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నాం. బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్నం. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది. – మంత్రి పొన్నం ప్రభాకర్?ఆధునిక ఆటోమేటిక్ మిషన్లు : పాతకాలపు చేతి మిషన్ల కంటే వేగంగా, తక్కువ శ్రమతో ఎక్కువ దుస్తులు కుట్టడానికి వీలుగా ఉండే ఆటోమేటిక్ కుట్టు మిషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తోంది. లబ్ధిదారులపై ఎలాంటి ఆఉండే ఆటోమేటిక్ కుట్టు మిషన్లను తెలంగాణ ర్థిక భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లు అందించడం ఈ పథకం ప్రత్యేకత. ఆధునిక కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దనే స్వయం ఉపాధి పొందుతూ తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి తెలిపారు. మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆదాయం ఆర్జించే స్వయం ఉపాధి మహిళలుగా, భవిష్యత్

# హైడ్రాపై మరోసారి హైకోర్టు తీవ్ర ఆగ్రహం

## అది కోర్టు ధిక్కారమే, సుమోటోగా నోటీసులు జారీ

**మల్కాజిగిరి:** మల్కాజిగిరి పరిధిలో కూల్చివేతల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు హైడ్రాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. కోర్టు ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పరిధిలోని కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారాన్ని సుమోటో కోర్టు ధిక్కరణగా స్వీకరించి, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రీకి కీలక ఆదేశాలు జారీ చేసింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని సర్వే నంబర్లు 194/1, 211లో వాణి కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెందిన ప్లాట్ల కాంపౌండ్‌లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జులై 18వ తేదీన హైడ్రా కూల్చివేసిందంటూ పీచర లింగారావుతో పాటు మరో ఆరుగురు హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ ఎన్‌వి శ్రవణ్‌కుమార్ తాజాగా విచారణ చేపట్టారు.విచారణ సందర్భంగా మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి, తిరుమలగిరి తహసీల్దార్లు కోర్టుకు హాజరయ్యారు. కూల్చివేతలకు తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని కలెక్టర్ కోర్టుకు విన్నవించారు. రెవెన్యూ అధికారులు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని చెప్పిన నేపథ్యంలో ఏ ప్రాతిపదికన కూల్చివేతలు చేపట్టారని హైడ్రాను న్యాయస్థానం ప్రశ్నించింది. కూల్చివేతల సమయంలో రెవెన్యూ అధికారులు అక్కడ లేరని.. రికార్డుల్లో ఉన్న కొన్ని సంతకాలు సంబంధిత సర్వే నంబర్లకు చెందినవి కావని కలెక్టర్ వివరించారు.హైడ్రా తరఫు లాయర్ మాత్రం జనరల్ ల్యాండ్ రిజిస్టర్ (జీఎల్ఆర్) నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం చర్యలు తీసుకున్నట్లు హైకోర్టుకు వివరించారు.




అయితే సరైన రికార్డులు, అధికారిక ఆదేశాలను పరిశీలించకు ండా కూల్చివేతలు చేపట్టడంపై కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. స్పష్టత లేకపోవడంపై న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్‌కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారులు కోర్టుకు వచ్చి కూల్చివేతలకు తాము ఆదేశాలు ఇవ్వలేదని వివరణ ఇవ్వాల్సి వస్తోందని.. దీంతో విలువైన కోర్టు సమయం వృథా అవుతోందని పేర్కొన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇష్టానుసారం వ్యవహరించరాదని స్పష్టం చేశారు.హైడ్రా పరిధిలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో సుమారు 30 నుంచి 40 వరకు కూల్చివేతలు జరిగినట్లు విచారణ సందర్భంగా వెల్లడైంది. కోర్టు ఉత్తర్వుల అమలుకు విరుద్ధంగా కూల్చివేతలు జరిగాయన్న అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న హైకోర్టు.. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై సుమోటో కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభిస్తూ నోటీసులు జారీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.హైడ్రా ఏర్పాటుకు ముందు వివిధ కోర్టులు ఇచ్చిన స్టే ఉత్తర్వుల వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు హైడ్రాకు తెలియజేయాలని కోర్టు సూచించింది. ఈ అంశంపై రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆదేశించింది. అలాగే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలపై సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. భవిష్యత్‌లో చేపట్టే కూల్చివేతలు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించకుండా చూడాలని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా వేసింది.

# జగన్ హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించలేదు

**హైదరాబాద్, ఆగస్టు 13 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. స్వలాభం కోసం, ఎంపీ సీట్ల కోసం తెలంగాణ నీటిని, ప్రజలను ఏపీకి కేసీఆర్ తాకట్టు పెటారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వతంగా తెలంగాణకు కేసీఆర్ నష్టం చేశారని ఆగ్రహించారు. (గురువారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఢిల్లీలో గద్దె ఎక్కడానికి చేసిన ప్రయత్నాలు అన్ని ఇన్ని కావని ప్రస్తావించారు. కేసీఆర్ రాయలసీమను రతనాల సీమ చేస్తాననే విషయాన్ని బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి మర్చిపో యినట్లుగా ఉన్నారని విమర్శించారు. వారు రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారు.. జగదీశ్వర్ రెడ్డి రాజకీయాల కోసం రైతులను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్ రెడ్డి రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఏపీకి అదనంగా తరలించుకొనిపోయిన నీటి గురించి వైసీపీ నేతలే ప్రెస్ మీట్లు పెట్టి మరి చెబుతున్నారని అన్నారు. గతంలో



జగన్ రెడ్డి సీఎం హోదాలో అసెంబ్లీ వేదికగా శ్రీశైలం నుంచి తీసుకెళ్తున్న నీటిని ప్రస్తవించలేదా..? అని నిలదీశారు. కేసీఆర్ సహకారంతో ప్రాజె క్టులను పెంచుతున్నట్లు జగన్ అసెంబ్లీలో చెప్పారని అన్నారు.కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..జగన్ అసెంబ్లీలో మాట్లాడినప్పుడు జగదీశ్ రెడ్డి ఎక్కడ ఉన్నారు? అని శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. ఎల్‌నినో ఎఫెక్ట్ ఉన్నా దేవుడి దయ వల్ల వర్షాలు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. మళ్లీ బీఆర్ఎస్ నేతలు కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. కృష్ణాలో 500 టీఎంసీల నీటి కోసం కాంగ్రెస్ కొట్లాడుతోందని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బేసిన్‌లు లేవు, బేషజాలు లేవని చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు చేసే విమర్శలకు తాము అసెంబ్లీలో చర్చిస్తామని.. కేసీఆర్ సభకు రావాలని యెన్నెం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

# ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు




**హైదరాబాద్, ఆగస్టు 13 :** ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలను సైబర్ మోసగాళ్లు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ ఫేక్ మెసేజ్‌లు వస్తున్నాయని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దర ఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్‌ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు.బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్, లను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు , తెలంగాణ కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

# యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ జరగాలి

**ఢిల్లీ:** తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు.కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల



భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో విచారణ జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు.యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా–ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని పేర్కొన్నారు.

# శ్రీలంక పర్యటనలో పడిక్కల్ చెలరేగుతాడు

## • మాజీ బ్యాటర్ అజింక్యా రహానే జోస్యం



శ్రీలంక పర్యటనలో టీమిండియా యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ చెలరేగుతాడని మాజీ బ్యాటర్ అజింక్యా రహానే జోస్యం చెప్పాడు. శ్రీలంక కండిషన్స్ అతని బ్యాటింగ్ శైలికి సరిగ్గా సరిపోతాయని తెలిపాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా రెండు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. శనివారం గాలే వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌లో దేవదత్ పడిక్కల్ మూడో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. సాయి సుదర్శన్ గాయంతో ఈ పర్యటనకు దూరమవడంతో పడిక్కల్‌కు మార్గం సుగుమమైంది. అంతేకాకుండా వామప్ మ్యాచ్‌లో అతను అద్భుతమైన శతకంతో చెలరేగాడు. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన రహానే.. పడిక్కల్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాడు. టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ గురించి ఆలోచించకుండా.. టెస్ట్ సిరీస్‌పై ఫోకస్ పెట్టాలని సూచించాడు. శ్రీలంక జట్టును ఏ మాత్రం తక్కువ అంచనా వేయకూడదని హెచ్చరించాడు. 'శ్రీలంక కండిషన్స్ దేవదత్ పడిక్కల్‌కు సరిగ్గా సరిపోతాయి. అతను మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు కాబట్టి.. ఆరంభంలో కాస్త జాగ్రత్తగా ఆడాల్సి ఉంటుంది. ఒకసారి క్రీజులో కుదురుకున్న తర్వాత స్పిన్ బౌలింగ్‌ను అతను సమర్థవంతంగా ఎదుర్కోగలడు. ఫ్రంట్ ఫుట్, బ్యాక్ ఫుట్ షాట్స్‌తో అతని వద్ద పూర్తి స్థాయి బ్యాటింగ్ నైపుణ్యాలు ఉన్నాయి. అయితే మూడో స్థానంలో ఆడే బ్యాటర్ ముందు చూపుతో ఆడాల్సి ఉంటుంది. ఒకవేళ మూడో స్థానం బ్యాటర్ రాణిస్తే.. జట్టు మొత్తం ఆధిపత్యం చెలాయించగలదు. దేవదత్ పడిక్కల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలోనూ అతను మంచి రిథమ్‌లో కనిపిస్తున్నాడు. అతను తన ఫామ్, రిథమ్ నమ్ముకొని ఆడాలి. తనపై తాను అనవసర ఒత్తిడి పెంచుకోకుండా ఉండటం ముఖ్యం. అతనికి పరుగులు ఎలా చేయాలో తెలుసు. స్పిన్నర్లపై కట్, స్వీప్, స్టెప్ ఔట్ షాట్స్‌తో ఎదురుదాడి చేయగలడు.'అని రహానే చెప్పుకొచ్చాడు. భారత్ డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్ గురించి ఆలోచించి శ్రీలంకను తేలికగా తీసుకోకూడదని రహానే హెచ్చరించాడు. 'డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌ను దృష్టిలో పెట్టుకొని శ్రీలంకను తేలికగా తీసుకోకూడదు. భారత్ ముందుగా తొలి టెస్ట్ గెలవడంపై ఫోకస్ పెట్టాలి. ఆ తర్వాతే రెండో టెస్టు గెలిచి 2-0తో సిరీస్ క్లీన్ స్వీప్ చేయడం గురించి ఆలోచించాలి. కీలకమైన క్షణాలను గుర్తించి ఆధిపత్యం చెలాయిస్తేనే సిరీస్ కైవసం అవుతుంది. ఈ సిరీస్ హోరాహోరీగా సాగే అవకాశం ఉంది. ఎందుకంటే టెస్ట్‌ల్లో బాగా రాణించాలనే కసితో శ్రీలంక కూడా ఉంది. ఈ సిరీస్ ఏ మాత్రం ఏకపక్షంగా ఉండదని నేను భావిస్తున్నా.'అని అజింక్యా రహానే అన్నాడు.

# గంభీర్‌కు అండగా నిలిచిన హర్భజన్ సింగ్



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అండగా నిలిచాడు. టీమిండియా వైఫల్యానికి గంభీర్‌ను బాధ్యుడిని చేస్తూ అతనిపై విమర్శలు గుప్పించడం సరికాదని అభిప్రాయపడ్డాడు. గంభీర్ ముక్కుసూటిగా ఉండే మనిషని, అందుకే అతన్ని నిర్ణయాలు నచ్చడం లేదని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. గంభీర్ కోచింగ్‌లో భారత జట్టు ఐసీసీ టోర్నీలు గెలిచిందని గుర్తు చేశాడు. శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. శనివారం నుంచి గాలే వేదికగా తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడం టీమిండియాకు కీలకం. అయితే గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ క్రమంలోనే అతని కోచింగ్ తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. శ్రీలంకతో సిరీస్‌కు ముందు మాట్లాడిన హర్భజన్ సింగ్.. గంభీర్‌ను వెనకేసుకొచ్చాడు. 'గౌతమ్ గంభీర్ ఎందుకు ఇంతలా ఎందుకు విమర్శలు ఎదుర్కొంటున్నాడు? జట్టు బాగా ఆడకపోతే అతన్ని నిదించడం ఏంటో ఇప్పటికీ అర్థం కావడం లేదు. గంభీర్ క్రికెట్ ఆడుతున్నప్పటి నుంచి నాకు తెలుసు. ఆట పట్ల చాలా నిబద్ధత కలిగిన వ్యక్తి. కెరీర్ ఆరంభంలో గంభీర్ చాలా తక్కువగా మాట్లాడేవాడు. సెహ్వాగ్, అమిత్ మిశ్రా, మునాఫ్ పటేల్ అతనికి మంచి ఫ్రెండ్స్. ఇప్పటికీ వారే స్నేహితులనుకుంటా. అతను ముక్కుసూటి మనిషి. వాస్తవాలను నిక్కచ్చిగా మాట్లాడుతాడు. అందుకే అతని నిర్ణయాలు కొందరికి నచ్చవు. కవర్ చూసి పుస్తకం ఎలాంటిదో చెప్పకూడదని పెద్దలు అంటారు. గంభీర్‌ను విమర్శించడం కూడా తప్పే. గెలుపు కోసమే ఆడాలని నమ్మే కోచ్ అతను. ఓటమిని ఏ మాత్రం జీర్ణించుకోడు. డ్రా కోసం ఆడేందుకు అస్సలు ఇష్టపడడు. శుభ్‌మన్ గిల్ క్రికెట్ బ్రెయిన్ గొప్పది. అతను గొప్ప ఆటగాడు. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా బ్యాటర్‌గా సత్తా చాటాడు. ఫుట్‌బాల్‌లో లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో ఇప్పటికీ ఆడుతున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డేల్లో ఆడితే తప్పేంటి? ఏ ఆటగాడికైనా సరే ప్రదర్శనే కొలమానం. వయసు ముఖ్యం కాదు. విరాట్ కోహ్లీ 37 ఏళ్ల వయసులోనూ 20 ఏళ్ల కుర్రాడిలా మైదానంలో చురుకుగా ఉంటాడు. భారత జట్టులో కోహ్లీ.. మెస్సీ లాంటి ప్లేయర్. భారత జట్టులో ఫిట్‌నెస్ విప్లవం తెచ్చింది అతనే. చివరి రోజు 400 పరుగుల లక్ష్యం ఉన్నా సరే విజయం కోసం పోరాడాలని సహచరుల్లో స్ఫూర్తి నింపుతాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ మెరుగ్గా రాణిస్తున్నారు. కాబట్టి వారిని వన్డేల్లో కొనసాగించాలి.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

# కేఎల్ రాహుల్ మా ఎక్స్‌ఫ్యాక్టర్..

## • టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్




శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు టీమిండియా సన్నదమైంది. ఆగస్ట్ 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027 ఫైనల్ బెర్త్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలో ఈ సిరీస్‌ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. అయితే ఈ సిరీస్‌లో వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ తమ ఎక్స్‌ఫ్యాక్టర్ అని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అన్నాడు. తొలి టెస్ట్ నేపథ్యంలో మోర్కెల్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ప్రస్తుత భారత జట్టు బ్యాటింగ్ లైనప్‌లో కేఎల్ రాహుల్‌కు మాత్రమే శ్రీలంకలో ఆడిన అనుభవం ఉందని, అది జట్టుకు ఉపయోగపడుతుందని తెలిపాడు.'టెస్ట్‌ల్లో కేఎల్ రాహుల్ గత కొన్నేళ్లుగా భారత బ్యాటింగ్ విభాగాన్ని నడిపిస్తున్న తీరు అద్భుతం. శ్రీలంక కండీషన్స్, పిచ్‌లపై అతనికి అపారమైన అనుభవం ఉంది. అతనికి ఉన్న ఈ అనుభవం యువ ఆటగాళ్లకు ప్రాక్టీస్ సెషన్స్‌లో ఎంతగానో ఉపయోగపడింది. అదేవిధంగా గత కొన్ని నెలలుగా మా ప్లేయర్స్ వ్యక్తిగతంగా తమ ఆటను ఎంతో మెరుగుపరుచుకున్నారు. ఈ సిరీస్‌ను గెలవడమే మా ముందున్న ప్రధాన లక్ష్యం. అందుకోసం ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేశాం. ఇక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు 10 రోజుల ముందే ఇక్కడికి వచ్చాం.'అని మోర్నీ మోర్కెల్ చెప్పుకొచ్చాడు. తొలి టెస్ట్‌లో టీమిండియా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉందని మోర్నీ మోర్కెల్ తెలిపాడు. గాలె పిచ్ కండిషన్స్ పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఓవైపు నుంచి భారత స్పిన్ దళం అటాక్ చేస్తే.. మరో వైపు నుంచి పేసర్లు ఒత్తిడి తీసుకు రాగలరని తెలిపాడు. 'గాలే పిచ్ చూడటానికి మంచి వికెట్‌లా కనిపిస్తోంది. కానీ మ్యాచ్ సాగేకొద్దీ పిచ్‌లో మార్పు ఉంటుందని నేను అనుకుంటున్నా. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించే విధంగా మేం సిద్ధమయ్యాం. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి మాకు కావాల్సింది మానసిక బలం, బ్యాటింగ్‌లో సమయం, బౌలింగ్ స్పెల్స్ వేయడం, బంతిని సరైన ప్రదేశంలో వేయడం వంటివి.'అని ఇయాన్ మోర్గాన్ చెప్పుకొచ్చాడు. బ్యాటింగ్ పరంగా టీమిండియా బలంగానే ఉన్నా.. బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా దూరమవ్వడం పెద్ద లోటు కాగా.. జట్టులో ఉన్న ఆటగాళ్లంతా శ్రీలంక పర్యటనకు కొత్త కావడం మరో విశేషం. కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజాకు మినహా శ్రీలంక పర్యటనలో టెస్ట్ సిరీస్ ఆడిన అనుభవం మరే ఆటగాడికి లేకపోవడం గమనార్హం.

# భారత్‌తో టెస్ట్‌కు శ్రీలంక జట్టు ప్రకటన

రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరగనున్న తొలి మ్యాచ్‌లో బరిలోకి దిగే టెస్ట్ టీమ్‌ను శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. ధనంజయ డిసిల్వా సారథ్యంలోని 16 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను బుధవారం వెల్లడించింది. కమిందు మెండిస్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. సీనియర్లతో పాటు ఇటీవల టీమిండియా వామప్ మ్యాచ్‌లో ఆకట్టుకున్న పలువురు ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు దక్కింది. వెటరన్ వికెట్ కీపర్ నిరోషన్ డిక్‌వెల్లా సుదీర్ఘ విరామం తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ముగ్గురు అనామక ఆటగాళ్లకు ఈ జట్టులో చోటు దక్కింది. సీనియర్ బ్యాటర్ కుశాల్ మెండీస్ తొడ కండరాల గాయంతో ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. మణికట్టు సర్జరీతో పాతుమ్ నిస్సంక సేవలను శ్రీలంక కోల్పోయింది. దాంతోనే 33 ఏళ్ల నిరోషన్ డిక్‌వెల్లాకు పిలుపు దక్కింది. 2023లో శ్రీలంక తరపున అతను చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. స్పిన్‌కు అనుకూలంగా ఉండే గాలే మైదానంలో బలమైన భారత బౌలింగ్ యూనిట్‌ను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్న శ్రీలంక బ్యాటింగ్ ఆర్డర్‌కు అతని చేరిక బలాన్ని చేకూర్చనుంది. ఆఫ్ స్పిన్ ఆల్‌రౌండర్ కేశర నువంత, బ్యాటర్ పాసిందు సూర్య బండారా, సోనా దినుషా తొలిసారి శ్రీలంక టెస్ట్ టీమ్ పిలుపును అందుకున్నారు. ఇటీవల భారత్‌తో జరిగిన వామప్ మ్యాచ్‌లో నువాంత మూడు వికెట్లు తీసాడు. భారత్-ఏ జరిగిన అనధికారిక టెస్ట్‌లో ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. దాంతో అతనికి శ్రీలంక జట్టులో చోటు దక్కింది. ఆగస్ట్ 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్ట్ జరగనుంది. భారత్‌తో తొలి టెస్ట్‌కు శ్రీలంక టీమ్:ధనంజయ డి సిల్వా (కెప్టెన్), కమిందు మెండిస్ (వైస్ కెప్టెన్), లహిరు ఉదార, నిషాన్ మదుష్క, దినేష్ చండిమల్, పసిందు సూర్యబండార, సోనాల్ దినుషా, నిరోషన్ డిక్వెల్లా (వికెట్), రమేష్ మెండిస్, ప్రబాత్ జయసూర్య, కేశర నువంత, మిలన్ ద్రువాల్నాండో, ఎఫ్‌సి ధృవాల్నాండో, ఎఫ్. మధుశంక.




# తొలి టెస్ట్‌లో స్నీకో వివాదంపై దుమారం

ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో స్నీకో వివాదం తీవ్ర దుమారం రేపింది. టెక్నాలజీ సాయంతో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ప్రస్తుతం ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది.రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా గురువారం డార్విన్ వేదికగా ప్రారంభమైన తొలి టెస్ట్ తొలి రోజు ఆటలో బంగ్లాదేశ్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహ్మూద్(6/55) ఆరు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించగా.. స్టీవ్ స్మిత్ (109 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 71) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు.అయితే ఇన్నింగ్స్ ఆరంభంలోనే అతను ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. టెక్నాలజీ సాయంతో బచాయించాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 21వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎబాడోట్ హొస్సేన్ వేసిన ఈ ఓవర్ నాలుగో బంతి స్టీవ్ స్మిత్ బ్యాట్‌కు దగ్గరగా వెళ్తూ కీపర్ చేతిలో పడింది. దాంతో బంగ్లాదేశ్ ఆటగాళ్లు వికెట్ కోసం అప్పీల్ చేశారు. స్మిత్ కూడా ఔటేనని భావించి పెవిలియన్ వైపు నడిచాడు. కానీ అంపైర్ కుమార్ ధర్మసేన ఔటివ్వకపోవడంతో బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో రివ్యూ తీసుకున్నాడు. అల్ట్రా ఎడ్జ్‌లో బంతి బ్యాట్‌కు తాకినట్లు స్పైక్ కనిపించలేదు. దాంతో స్మిత్ తిరిగి బ్యాటింగ్ చేపట్టాడు. అయితే ఈ నిర్ణయం తీవ్ర వివాదాస్పదమైంది. టెక్నాలజీలో లోపం ఉందని నెటిజన్లు ఆరోపించారు. ఆస్ట్రేలియా ఛీటింగ్ చేసిందని మండిపడ్డారు.తొలి రోజు ఆట అనంతరం మీడియా సమావేశంలో ఈ ఘటనపై స్మిత్ స్పందించాడు. తాను ఔటనే భావించానని, కానీ బంతి బ్యాట్‌కు తాకిందా? లేదా? అనే విషయంపై స్పష్టత లేదన్నాడు. 'నేను ఔటయ్యాననే భావించాను. నేను చాలా అదృష్టవంతుడిని. టెక్నాలజీనే నన్ను కాపాడింది. ఒకవేళ అంపైర్ ఔటిచ్చి ఉంటే నేను వెళ్లిపోయేవాడిని. కొన్నిసార్లు ఇలా జరుగుతుంటుంది. అయితే బంతి బ్యాట్‌కు తాకిందా? లేదా? అనే విషయాన్ని నేను కచ్చితంగా చెప్పలేను. కానీ బ్యాట్‌కు తాకినట్లు నాకు అనిపించింది.'అని స్మిత్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకే కుప్పకూలింది. బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహ్మూద్(6/55) ఆరు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించగా.. టస్కిన్ అహ్మద్(2/55), ఎబాడన్ హోస్సేన్ (2/39) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బ్యాటర్లలో స్టీవ్ స్మిత్(109 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 71) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 24 ఓవర్లలో వికెట్ నష్టానికి 96 పరుగులు చేసింది. క్రీజులో తంజిద్ హసన్(32 బ్యాటింగ్), మోమినుల్ హక్(35 బ్యాటింగ్) ఉన్నారు.




# ఇషా సింగ్ వరల్డ్ నం.1

## - ప్రపంచ షూటింగ్ ర్యాంకింగ్స్

హైదరాబాద్ :భారత స్టార్ షూటర్, తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ లేపింది. ఇటీవల వరుసగా మ్యూనిచ్, హాంగ్జౌ ప్రపంచకప్‌లలో పసిడి పతకాలు సాధించిన ఇషా సింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానికి ఎగబాకింది. మహిళల 25మీటర్ల పిస్టల్ విభాగంలో 6384 పాయింట్లతో ఇషా సింగ్ వరల్డ్ నం.1గా నిలిచింది. యాంగ్ జిన్ (దక్షిణ కొరియా-5834), షియావో (చైనా-4498), మను భాకర్ (భారత్-2002), యావో (చైనా-2005) టాప్-5లో నిలిచారు. మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో యావో (చైనా-7630) అగ్రస్థానం నిలుపుకోగా.. ఇషా సింగ్ 4961 పాయింట్లతో రెండో ర్యాంక్‌కు ఎగబాకింది. సురుచి సింగ్ (భారత్-4042) మూడో స్థానంలో కొనసాగుతుంది.




# ధనంజయ సారథ్యంలో...

## • భారత్‌తో టెస్టు సిరీస్‌కు శ్రీలంక జట్టు ఎంపిక

కొలంబో : భారత్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ఆతిథ్య శ్రీలంక బుధవారం జట్టును ప్రకటించింది. ధనంజయ డిసిల్వ సారథ్య పగ్గాలు నిలుపుకోగా... నిరోశన్ డిక్‌వెల్లా, దిల్షాన్ మధుశంకలు మూడేండ్ల తర్వాత తిరిగి జట్టులో చోటు సాధించారు. కేశర నువాంత, పసిందు సూరియబండారలు సైతం టెస్టు జట్టులోకి వచ్చారు. దినేశ్ చండిమాల్, కామిందు మెండిస్, ధనంజయ డిసిల్వలు బ్యాటింగ్ లైనప్‌లో ఉండగా.. దినుశ, రమేశ్ మెండిస్, రత్నానాయకెలు ఆల్‌రౌండర్లు. ముగ్గురు స్పిన్నర్లు, నలుగురు పేసర్లను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. భారత్, శ్రీలంక తొలి టెస్టు గాలెలో శనివారం నుంచి ఆరంభం కానుంది. **శ్రీలంక టెస్టు జట్టు** ధనంజయ డిసిల్వ (కెప్టెన్), లహిరు ఉదర, నిశాన్ మధుష్క, కామిందు మెండిస్, దినేశ్ చండిమాల్, పసిందు సూరియబండార, సోనల్ దినుశ, నిరోశన్ డిక్‌వెల్లా, రమేశ్ మెండిస్, ప్రభాత్ జయసూరియ, కేశర నువాంత, మిలాన్ రత్నానాయక, అషిత ఫెర్నాండో, లహిరు కుమార, విశ్వ ఫెర్నాండో, దిల్షాన్ మధుశంక.

# రాకాలో మరో ముగ్గురు ముద్దుగుమ్మలు

## జాన్వీ, రష్మిక, మృణాల్ ఉన్నట్లుగా ప్రచారం





అల్లు అర్జున్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'రాకా' సినిమాకి సంబంధించి చిత్రబృందం ఇప్పటివరకూ అధికారికంగా బయట పెట్టింది కొన్ని విషయాలే! ఇందులో నటిస్తున్న తారాగణంపై కూడా ఇంకా పూర్తిగా స్పష్టత లేదు. కథానాయికగా దీపికా పదుకొణె పేరు మాత్రమే ఇప్పటివరకూ ఖరారైంది. ఆమెతోపాటు... మరో ముగ్గురు ప్రముఖ కథానాయికలు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నట్టుగా ప్రచారం సాగుతోంది. అతిథి పాత్రల గురించి కూడా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఆ పరంపరలోనే షారుక్ ఖాన్, షాహిద్ కపూర్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ సినిమాలోని కథానాయికల పాత్రలపై కూడా కొన్ని కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్టుగా బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. మొదట్నుంచీ ముంబయిలోనే ఈ సినిమా చిత్రీకరణ సాగుతుండడం, అక్కడ్నుంచి పలు విషయాలు ప్రచారంలోకి వస్తుండడంతో సినీ ప్రేమికులు వాటి గురించి ప్రత్యేకమైన ఆసక్తిని కనబరుస్తూ చర్చించుకుంటున్నారు. దీపిక ఇందులో గర్భవతిగా కనిపించనున్నారని, ఆమె ప్రస్తుతం గర్భంతోనే ఉండటం సినిమాకి కలిసొచ్చిందని బాలీవుడ్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఆమె ఈ నెలలోనే ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. అలాగే ఇందులో మరో కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ ఓ గిరిజన యువతిగా శక్తిమంతమైన పాత్రలో కనిపిస్తారని, రష్మిక పాత్ర దీపికా పాత్ర చేసే పోరాటానికి మార్గ నిర్దేశనం చేసే పాత్రలో కనిపించనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇందులో మృణాల్ ఠాకూర్ కూడా ఓ కీలకపాత్రని పోషిస్తున్నట్టు సమాచారం. 'రాకా' ప్రపంచంపైనా, ఇందులోని పాత్రలపైనా స్పష్టత రావడానికి మరింత సమయం పడుతుంది. పురాణాలు, ఆధునిక కాలం మేళవింపుగా ఈ చిత్రం రూపొందుతున్నట్టు తెలుస్తోంది. అట్లీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తోంది.

## అలా ..రజనీకాంత్ గారితో జతకట్టా శ్రియా శరణ్ అనుభవాలు

టాలీవుడ్, కోలీవుడ్ తార నటి శ్రియ శరణ్ సూపర్ స్టార్ రజనీకాంత్ తో నటించిన 'శివాజీ: ది బాస్' సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. శ్రియ కెరీర్ లోనే అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అయితే ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఒక మధురమైన జ్ఞాపకాన్నిశ్రియ తాజాగా పంచుకున్నారు. దర్శకుడు శంకర్ తనకు ఆ అవకాశం ఇచ్చిన వైనం గురించి ఆమె మాట్లాడుతూ..ఒకరోజు శంకర్ సర్ నాకు ఫోన్ చేసి, 'ఒక సినిమా ఉంది, అందులో పనిచేస్తావా?' అని అడిగారు. నేను సరేనని చెప్పాను, ఆయన 'సరే' అన్నారు. నేను అక్కడికి వెళ్లేసరికి చాలా మంది ప్రముఖులు వచ్చారు. ఎ.ఆర్. రెహమాన్ సర్, రజనీకాంత్ సర్ వచ్చారు. అప్పుడు నేను శంకర్ గారిని చూసి, 'ఇది కచ్చితంగా చాలా పెద్ద సినిమా అయి ఉంటుంది' అనుకున్నాను, ఎందుకంటే అక్కడ అంత పెద్ద వాళ్ళంతా గుమిగూడారు.

అప్పుడు ఆయన నన్ను చూసి, 'మీ కో-స్టార్ రజనీకాంత్ సర్‌ని కలవండి' అని చెప్పారు. దానికి నేను షాక్ అయ్యి 'అవునా? సరే!' అన్నాను. ఆ తర్వాత అక్కడ ఎ.ఆర్. రెహమాన్ సర్ ఉన్నారు, అలాగే సినిమాటోగ్రాఫర్ కే.వి. ఆనంద్ సర్ కూడా ఉన్నారు' అంటూ రజనీకాంత్‌తో తన మొదటి పరిచయ క్షణాలను శ్రియ ఎంతో సరదాగా గుర్తుచేసుకున్నారు.



## రజనీకాంత్ ధర్మన్ మూవీ సెకండ్ షెడ్యూల్ ప్రారంభం



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'ధర్మన్' చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం సెకండ్ షెడ్యూల్ షూటింగ్ ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఒక వీడియోను విడుదల చేసింది. 'ఓ మై కడవులే', 'డ్రాగన్' వంటి వైవిధ్యమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. లోకనాయకుడు కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' బ్యానర్‌పై ఈ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రజనీకాంత్ సరసన సిమ్రాన్, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా, కమెడియన్ యోగి బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఇదివరకే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రజనీకాంత్ రక్తంతో తడిసిన సర్జికల్ టూల్ పట్టుకుని 'ది డెడ్లీ డాక్టర్' ట్యాగ్‌లైన్‌తో కనిపించి ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేశారు. ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న ఈ రెండో షెడ్యూల్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ అవుతోంది.

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన జూనియర్ ఎన్టీఆర్




ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆయన భుజానికి బుధవారం వైద్యులు విజయవంతంగా ఆర్థ్రోస్కోపిక్ శస్త్రచికిత్స నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన, గురువారం ఉదయం ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే వైద్యుల పర్యవేక్షణలో ఫిజియోథెరపీ (రిహాబిలిటేషన్) ప్రారంభించనున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.“డ్రాగన్“ సినిమా చిత్రీకరణలో భాగంగా జూలై 27న ఎన్టీఆర్ భుజానికి గాయమైంది. ఆయన వేగంగా, సంపూర్ణంగా కోలుకోవాలంటే శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఈ నేపథ్యంలో, ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ ఆర్.ఏ. పూర్ణచంద్ర తేజస్వి, డాక్టర్ నితిన్ బెజ్జంకి నేతృత్వంలోని వైద్య బృందం ఈ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసింది. ఎన్టీఆర్ పూర్తిస్థాయిలో కోలుకోవడానికి సుమారు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టవచ్చని వైద్యులు అంచనా వేస్తున్నారు.శస్త్రచికిత్స అనంతరం ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, “సర్జరీ విజయవంతంగా పూర్తయింది. నేను ప్రస్తుతం క్షేమంగా ఉన్నాను. కిమ్స్ వైద్య బృందానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాకు అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులకు ధన్యవాదాలు. మీ మద్దతే నా బలం. త్వరలోనే మళ్ళీ కలుద్దాం“ అని పేర్కొన్నారు.ఎన్టీఆర్‌కు గాయం కావడంతో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'డ్రాగన్' చిత్ర శ్రీలంక షెడ్యూల్ వాయిదా పడింది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుండగా, అనిల్ కపూర్, బిజూ మీనన్, అశుతోష్ రాణా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

# సినీ లవర్స్‌కు పండగే పండగ

## నేడు ఒక్కరోజే ఆరు సినిమాలు విడుదల

పంద్రాగాస్ట్ సినీ లవర్స్‌కు పండగ చేయబోతోంది. పలు సినిమాలు 14న శుక్రవారం విడుదల కాబోతున్నాయి. ఇందులో సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. మమితా బైజు కథానాయిక. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రం సినిమాపై అంచనాలను పెంచింది. పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్ (సూర్య) కొడుక్కి ఉన్న ఆరోగ్య సమస్య ఓ సవాల్‌గా మారుతుంది. ఆ బాబు ఆపరేషన్‌కి అవసరమైన అవయవదాతను వెతుకుతుండగా మ్యాడీ అనే యువతి పరిచయమవడం.. ఆమె రాకతో ఆ తండ్రీకొడుకుల జీవితాలు ఎలా మారాయన్నది చిత్ర కథ. విచిత్రమైన పాత్రలు... సరదా సంఘటనలు... ఊహించని మలుపులతో రూపొందుతున్న సినిమానే మా 'పళ్ళ బురుసు' అంటున్నారు ఉదయ్ చౌహాన్. ఆయన దర్శకత్వంలో.. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్త నిర్మాణంలో రూపొందింది. 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. కామెడీ, భావోద్వేగాల మేళవింపుగా ఓ పల్లెటూరి కథతో మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.'ఆధ్యాత్మిక అంశాలతో మిళితమై ఉన్న మిస్టిక్ థ్రిల్లర్ 'అగధ' అంటున్నారు హీరో శ్రవణ్ రెడ్డి. ఆయన కీలక పాత్రలో కామాక్షి భాస్కర్ల, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. ఎంఎస్ రాజు తెరకెక్కించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఇందులో భయపెట్టే అంశాలు మాత్రమే కాదు... అంతకుమించిన కథ ఉందని చిత్ర బృందం చెబుతోంది. 'నేటి యువతరానికి కనెక్ట్ అయ్యే సినిమా 'హుషార్ పిట్టలు'. తప్పకుండా అందరికీ
నచ్చేలా ఉంటుంది' అంటున్నారు నిర్మాత డి.సురేశ్‌బాబు. అన్షు, వాసవి గణెళిశన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని బిక్షు తెరకెక్కించారు. వెంకట్ యాదవ్ నిర్మించారు. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ సంస్థ విడుదల చేస్తోంది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఈ




మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ఈ సమాజంలో కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా దీన్ని రూపొందించినట్లు దర్శకుడు చెబుతున్నారు.

ఇకపోతే విశాల్ కథానాయకుడిగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన చిత్రం 'మకుటం'. ఆర్బీ చౌదరి నిర్మాత. దుషార విజయన్, అంజలి కథానాయికలు. ఈ మూవీ తమిళ, తెలుగు భాషల్లో 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. లింగ, కృపాకర్ అనే రెండు వైవిధ్యమైన పాత్రల్లో మూడు విభిన్న గెటప్పులలో విశాల్ కనిపించిన విధానం.. యాక్షన్ అలరిస్తున్నాయి. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రలో 2007లో దర్శకుడు మోహిత్ సూరి తెరకెక్కించిన సినిమా 'ఆవారాపన్'. ఇప్పుడీ సినిమాకి సీక్వెల్‌గా రూపొందిన చిత్రం 'ఆవారాపన్ 2'. ఇమ్రాన్ హష్మీ, దిశా పటానీ జంటగా నటిస్తున్నారు. నితిన్ కక్కర్ దర్శకుడు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచాయి. ఇమ్రాన్ డైలాగ్స్‌తో పాటు దిశా నటన అలరిస్తోంది.




ఇమ్రాన్ ఇందులో శివమ్ పండిట్ పాత్రలో కనిపించనున్నారు. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బట్వారా 1947' ప్రీతి జింటా, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థ రూపొందించిన చిత్రమిది. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 14న విడుదల కానుంది. దేశ విభజన కాలం నాటి హింసాత్మక పరిస్థితుల మధ్య చిక్కుకున్న ఓ కుటుంబ నేపథ్యంలో భావోద్వేగభరితంగా ఈ సినిమాను తీర్చిదిద్దారు.

----

## అతిగా ఫోన్ వాడకంతో 3 లక్షలు బొక్క నటి షకీలాకు చేదు అనుభవం

ప్రముఖ నటి షకీల ఇటీవల తనకు ఎదురైన ఒక భయంకరమైన ఆరోగ్య సమస్య గురించి అభిమానులతో పంచుకున్నారు. రీల్స్ మోజులో అతిగా మొబైల్ ఉపయోగించడం వల్ల తాను తీవ్రమైన మెడ నొప్పితో బాధపడ్డానని, దీనివల్ల రూ.3 లక్షల ఖర్చుతో శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు. ఈ విషయాన్ని తెలుపుతూ అభిమానులకు జాగ్రత్తలు చెప్పారు. ఫోన్‌లో చాలాసేపు గేమ్స్ ఆడటం, యూట్యూబ్, ఇన్‌స్టాలో రీల్స్ చూడటం వల్ల తనకు ఈ పరిస్థితి వచ్చిందని షకీల తెలిపారు. నిద్రపోయే సమయంలో కూడా ఒక పక్కకు వాలి గంటలు గంటలు ఫోన్ చూడటంతో మెడలోని నరాలపై తీవ్ర ప్రభావం పడిందని, అందుకే శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు 'ఫోన్ చాలా ముఖ్యం. కానీ, అవసరానికి మించి దాన్ని వాడకండి. ఉపయోగం లేని వీడియోలను చూస్తూ సమయం వృథా చేయకండి. సరిగ్గా వాడకపోతే డబ్బులు పోవడమే కాకుండా, భరించలేని నరకయాతన అనుభవించాల్సి వస్తుంది. చిన్న పిల్లలకు ఫోన్ ఇవ్వడంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. మొబైల్ వాడకాన్ని తగ్గించాలి' అని షకీల కోరారు. 18 ఏళ్ల వయసులో 'ప్లే గర్ల్స్' అనే తమిళ చిత్రంతో షకీల ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 2000 సంవత్సరంలో వచ్చిన మలయాళ చిత్రం 'కిన్నార తుంబికల్' ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. డైరెక్టర్ తేజ రూపొందించిన 'జయం' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత నిజం, బంగారం, తొట్టిగ్యాంగ్ వంటి పలు చిత్రాల్లో ఆమె నటించారు.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com